

# పీపుల్స్ మేనిఫెస్టో

## సమూల మార్పుకోసం సమగ్ర ప్రణాళిక

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందుమాట | 1 |
| | ముఖ్యాంశాలు | 7 |
| 1. | సుపరిపాలన | 18 |
| 2. | అమరులు, ఉద్యమకారుల సంక్షేమం | 21 |
| 3. | రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు | 23 |
| 4. | యువత, నిరుద్యోగం | 28 |
| 5. | విద్యారంగం | 31 |
| 6. | వైద్యరంగం | 36 |
| 7. | గృహనిర్మాణం | 40 |
| 8. | దళితుల సంక్షేమం | 42 |
| 9. | ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం | 45 |
| 10. | మైనారిటీల సంక్షేమం | 48 |
| 11. | కార్మిక సంక్షేమం | 52 |
| 12. | వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు) | 55 |
| 13. | ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం | 61 |
| 14. | మహిళలు / మహిళా సంఘాలు | 63 |
| 15. | ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం | 66 |
| 16. | న్యాయవాదుల సంక్షేమం | 70 |
| 17. | జర్నలిస్టుల సంక్షేమం | 72 |
| 18. | గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం | 74 |
| 19. | బాలల హక్కులు - సంక్షేమం | 77 |
| 20. | దివ్యాంగుల సంక్షేమం | 79 |
| 21. | ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం | 81 |
| 22. | సీనియర్ సిటిజన్స్ సంక్షేమం | 83 |
| 23. | నీటి పారుదల రంగం | 85 |
| 24. | పారిశ్రామిక రంగం | 89 |
| 25. | సింగరేణి | 92 |
| 26. | పంచాయితీరాజ్ వ్యవస్థ - గ్రామీణాభివృద్ధి | 94 |
| 27. | జీహెచ్ఎంసీ, పట్టణీకరణ | 96 |
| 28. | రోడ్లు, రైలు, రవాణారంగం | 98 |
| 29. | రక్షణ, పోలీస్ వ్యవస్థ | 100 |
| 30. | మద్యపాన విధానం | 102 |
| 31. | క్రీడాభివృద్ధి | 104 |
| 32. | ధార్మిక రంగం | 106 |
| 33. | జానపద కళలు - సినిమా - సాంస్కృతిక రంగం | 108 |
| 34. | పర్యాటక రంగం | 110 |
| 35. | పర్యావరణం | 111 |

# ముందుమాట

## తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు...
## తెలంగాణా జాతిపిత ఆచార్య జయశంకర్ జీ అమర్ హై...

అసమాన పోరాటాల ద్వారా బ్రిటీష్ సామ్రాజ్యవాద దాస్యశృంఖలాలను తెంచి, ఆసేతు హిమాచల అఖండ భారతావనికి విముక్తి ప్రసాదించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినా మేమే....తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చినా మేమే అన్నట్లు 135 సంవత్సరాల అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంతో నిబద్ధతతో, త్యాగనిరతితో తెలంగాణా బిడ్డల ఆకాంక్షలను, ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేసేలా ఫిబ్రవరి 20, 2014 లో పార్లమెంట్ విభజన చట్టం ద్వారా తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. **"నిజం ఎప్పుడు అబద్ధం కాదు నిప్పుకు ఎప్పుడు చెదలు పట్టదు"** అన్నట్లు నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, మన ప్రియతమ నాయకురాలు, **"తెలంగాణా తల్లి శ్రీమతి సోనియాగాంధీ",** ప్రఖ్యాత ఆర్థిక నిపుణుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ సారధ్యంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణా ప్రజల చిరకాల కోరికను సుసాధ్యం చేశారు.

తెలంగాణా కు ఏపార్టీ సానుకూలంగా లేని సమయంలో కాంగ్రెస్ పార్టీయే తెలంగాణా ఏర్పాటుకు పూనుకున్నది, ఇక్కడి ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు నిరసిస్తూ, ప్రత్యేక తెలంగాణా ఆకాంక్షను బలంగా వినిపించింది.

కాని తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చి, నెపం ప్రతిపక్షాలపై నెట్టేసి **"బట్టకాల్చి మీదేయడం"** కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య. ఏ ఒక్కరికి తమ హక్కులను అడిగే అవకాశం లేకుండా చేసి, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నయి కాబట్టే ఎన్నికలకు వెళుతున్నానంటూ యావత్ తెలంగాణా ప్రజల పై రూ. వేల కోట్ల ఆర్థిక భారం మోపిండు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, డబుల్ బెడ్రూం ఇళ్లిస్తానని, దళితులకు మూడెకరాల భూమి పంచుతానని, మహిళాసాధికారత కల్పిస్తానని, యువతకు లక్ష ఉద్యోగాలిస్తానని, ఆడబిడ్డలకు మంచినీళ్లిస్తానని, ప్రతి నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లిస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని, మైనార్టీలు, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పిస్తానని, ఇచ్చిన హామీ లేవీ నెరవేర్చకుండా....ఏనాడూ సచివాలయానికి రాకుండా, ధర్నాచౌక్ రద్దు చేసి, ప్రజాస్వామిక గొంతులను నులిమేసిండు. అణిచివేత, సాచివేత ధోరణులు ప్రదర్శిస్తూ, తనకు గులాంగిరి చేసిన వారికే ప్రాధాన్యతనిస్తూ ప్రజాశ్రేయస్సును మరిచిండు. దుబారా ఖర్చులతో రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిండు.

పార్టీ ఫిరాయింపులు అప్రజాస్వామికమని, శాస్త్రాలు వల్లించి తానే అడ్డగోలు ఫిరాయింపులకు పాల్పడి ప్రజాస్వామిక విలువలను పాతరేసిండు. ఉద్యమ కాలంలో ఆంధ్రాప్రాంత ప్రజలను బెదిరించేందుకు **"జాగో భాగో"** నినాదమిచ్చిండు. కాని ఇవాళ ఓట్ల రాజకీయం కోసం మళ్లీ తండ్రీకొడుకులు వాళ్ల కాళ్లు పట్టుకుంటూ బుజ్జగించే ప్రయత్నం చేస్తున్న వైనాన్ని తెలుగు ప్రజలంతా గమనించాలని కోరుతున్నం.



### ▶▶ భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర

స్వాతంత్ర్యం వచ్చిన నాడు అస్పృశ్యత, వెట్టిచాకిరి, కులవివక్ష లాంటి ఎన్నో సాంఘీక దురాచారాలు, సామాజిక రుగ్మతలతో దేశం అట్టుడికి పోతూ, ఆకలి, పేదరికం, తీవ్ర దుర్భిక్షంతో కునారిల్లుతున్న సమయంలో తన దూరదృష్టితో ప్రణాళికలు రచించి , భిన్న మతాలు, భిన్న ప్రాంతాల మధ్య సామరస్యత నెలకొల్పి **"భిన్నత్వంలో ఏకత్వం"**

సాధించి, **"జాతీయ సమగ్రత"** ను కాపాడి అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్ట గలిగిన ఘనత నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారిదే.

జైజవాన్ – జైకిసాన్ నినాదాన్నిచ్చిన లాల్ బహదూర్ శాస్త్రిజీ, గరీబీ హటావో నినాదంతో పేదల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన ఇందిరాగాంధీ, టెక్నాలజీ రంగంలో ముందడుగు వేసిన రాజీవ్ గాంధీ, ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేసిన పీ.వీ.నరసింహారావు, సుపరిపాలన, త్యాగనిరతికి మారుపేరైన సోనియాగాంధీ, ఇవాళ యువ నాయకత్వానికి పెద్దపీట వేస్తున్న రాహుల్ గాంధీల ద్వారానే ఈ దేశానికి, రాష్ట్రానికి లబ్ధి చేకూరిందనేది చరిత్ర చెప్పిన సాక్ష్యం.

స్వతంత్ర్య భారత దేశంలో 36 కోట్ల మంది ప్రజలకు తిండి గింజలు లేక, ఎర్ర జొన్నలను ఓడల్లో దిగుమతి చేసుకొనే పరిస్థితిని అధిగమించి, నేడు 130 కోట్ల జనాభాకు పుష్కలమైన ఆహార ధాన్యాలను అందిస్తూ, ప్రపంచ దేశాలకు సైతం ఎగుమతి చేస్తూ ఆహార పంటల ఉత్పత్తి లో అగ్రగామిగా నిలిచేందుకు నెహ్రూ గారి దూరదృష్టే కారణం. 1951 లో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసి పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ పెట్టుబడులను తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన్రు. నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు భారీ అనకట్టలు నిర్మించి వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు కృషి చేసిన్రు. దేశంలో భూములన్నీ పచ్చని పైరులతో విలసిల్లాలంటే సాగు నీటి ప్రాజెక్ట్ ల ఆవసరాన్ని గుర్తించి, అధునిక దేవాలయాలుగా పిలుచుకునే భాక్రానంగల్, హీరాకుడ్, శ్రీశైలం, శ్రీరాంసాగర్, జూరాల నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్ట్ లను నిర్మించి నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేసిన్రు. జలవిద్యుత్ తో పాటు, దేశానికి అణువిద్యుత్ ను సైతం అందుబాటులోకి తెచ్చిన్రు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించి రాకెట్ ప్రయోగాలను చేపటి ప్రపంచ దేశాల సరసన నిలిపినఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే. దేశంలోఉన్న 5,87,000 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేని దిశ నుంచి దేశ వ్యాప్తంగా విద్యుత్ వెలుగులు విరజిమ్మే దశకు చేర్చిన్రు. గ్రామీణ ప్రజానీకానికి తాగునీరు, ఆరోగ్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించడంలో విజయవంతమయ్యారు. దేశంలో ఉన్న 2 లక్షల 17 వేల పాఠశాలల్లో 1 కోటి 17 లక్షల మంది విద్యార్థులందరికి ఉచిత నిర్భంధ విద్య అందించాలని పంచవర్ష ప్రణాళికల్లో ప్రతిపాదించిన్రు. ఇందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పాఠశాలలను నిర్మించిన్రు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు, అత్యుత్తమ విద్య అందించాలనే సంకల్పంతో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మానేజ్ మెంట్ వంటి అనేక ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పిన ఘనత నెహ్రూగారిదే. కులాలు, మతాల మధ్య వివక్షను రూపుమాపేందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించిన్రు. హరిజన, గిరిజనుల అభ్యున్నతికోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన్రు. మైనార్టీల సంక్షేమానికి ప్రణాళికలు రచించిన్రు. విదేశాంగ విధానంలో అలీనోద్యమ విధానాన్ని ప్రవేశ పెట్టిన్రు. 1959 లో తన కుమార్తె ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికయితే బంధుప్రీతికి పాల్పడ్డారనే చెడ్డ పేరు వస్తుందని నెహ్రూ సున్నితంగా తిరస్కరించిన్రు. పంచశీల ఒప్పందంతో ఇరుగుపొరుగు దేశాలతో మైత్రిని పెంపొందించిన్రు. నెహ్రూ అండదండలతో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలోని 548 సంస్థానాలతో పాటుగా నైజాం నిరంకుశ పాలనలో మగ్గుతూ నిత్యం నరకం అనుభవిస్తున్న ప్రజలకు విముక్తి కల్పించి తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడిందు.



## ● ఇందిరాగాంధీ హయాంలో...

మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించిన ఉక్కుమహిళ దేశంలో అనేక సంస్కరణలను ప్రవేశ పెట్టి తండ్రికి మించిన తనయగా చరిత్ర కెక్కారు. 1959 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష భాధ్యతలు చేపట్టి, ప్రజల ఆకాంక్షలను తెలుసుకునేందుకు దేశ వ్యాప్తంగా 43 రోజుల పాటు 36 వేల మైళ్లు పర్యటించిన్రు. తండ్రి తర్వాత దేశ ప్రధానిగా భాద్యతలు చేపట్టే అవకాశం ఉన్నా లాల్ బహదూర్ శాస్త్రి గారిని ప్రధానిగా ఉండాలని కోరారు. శాస్త్రిగారి ఒత్తిడిపై ఆయన మంత్రివర్గంలో సమాచార శాఖ మంత్రిగా కొనసాగి

అనేక సంస్కరణలకు నాంది పలికిన్రు.హరిత విప్లవాన్ని చేపట్టిన నెహ్రూ కృషి వల్ల భారతావని పచ్చని పంటలతో సస్యశ్యామలంగా మారింది. పాలపొడిని దిగుమతి చేసుకున్న స్థాయినుంచి క్షీరవిప్లవంతో పాలధారలతో గణనీయంగా పాల ఉత్పత్తిని సాధించి ప్రపంచంలో మొదటి స్థానంలో నిలిపిన్రు. 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలగించిన్రు. 1967 లో తన తండ్రి హయాంలో ప్రారంభమయిన బహుళార్ధసాధక నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ను పూర్తిచేసి ప్రజలకు అంకితమిన్రు. కొద్ది మంది భూస్వాముల వద్ద ఉన్న 80 శాతం భూములను లాండ్ సీలింగ్ చట్టం తెచ్చి పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు పంచి దున్నేవాడికే భూమిలిచ్చి పేదలందరిని భూయజమానులుగా మార్చిన్రు. ఒకనాడు ధనవంతులకే రుణాలు ఇచ్చి ప్రోత్సహించే బ్యాంకులను, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా పేదలందరికి రుణాలందేలా జేసిన్రు. వారంతా స్వయం ఉపాధి రంగాల్లో రాణించి తమకాళ్లపై తాము నిలబడి ఆత్మగౌరవంతో జీవించేలా కృషిచేసిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ. రాజభరణాల రద్దు తో పేద, ధనిక తేడాలను రూపుమాపి, **'గరీబీ హటావో'** నినాదాన్నిచ్చి పేదలంతా ఆత్మగౌరవంతో బతికేలా చేసిన్రు. 1980 లో మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొంది ప్రధాని పదవిని అధిష్టించిన ఇందిర గాంధీ గారు తెలంగాణా వెనుకబాటు తనాన్ని గుర్తించి హైదరాబాదు చుట్టూ బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఈసిఐఎల్, ఐడీపిఎల్, హెచ్ ఎంటీ, ఎన్ ఎఫ్ సీ, సిసిఎంబీ, ఇక్రిసాట్ లాంటి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నెలకొల్పిన్రు. గిరిజనులకు, లంబాడా జాతి ప్రజలకు రక్షణగా 5 వ పంచవర్ష ప్రణాళికలలో ట్రైబల్ సబ్ ప్లాన్ ను రూపొందించిన్రు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు భూయాజమాన్య హక్కులను కల్పించిన్రు. తొలిసారిగా ఫోఖ్రాన్ వద్ద అణుపాటవ పరీక్షలు నిర్వహించి ప్రపంచ దేశాల సరసన నిలుపిన్రు.



## ● రాజీవ్ గాంధీ హయాంలో...

73, 74 వ రాజ్యాంగ సవరణ స్థానిక సంస్థల బలోపేతం, మహిళలకు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, రాష్ట్రస్థాయి ఫైనాన్స్ కార్పొరేషన్, ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు, 18 సంవత్సరాలకే ఓటు హక్కులాంటి విప్లవాత్మక విధానాలను అమలు పరిచిండు. తల్లి తర్వాత దేశానికి పెద్దదిక్కుగా నిలిచిన రాజీవ్ గాంధీ, దేశంలో టెక్నాలజీ, డిఫెన్స్ రంగాలను, అభివృద్ధి చేశారు. టెలికమ్యూనికేషన్ రంగంలో పెద్దయెత్తున సంస్కరణలకు ప్రవేశపెట్టి డిజిటల్ ఇండియా రూపకర్తగా పేరొందిన్రు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమల రంగంలో పెద్దయెత్తున విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన్రు. దీని వల్ల పెద్దయెత్తున పెట్టుబడులు వచ్చి ఆర్థికరంగం బలోపేతం అయ్యింది. 1986 లో జాతీయ విద్యావిధానాన్ని ప్రకటించి విద్యారంగంలో పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన్రు. దేశంలో తొలిసారిగా మహానగర్ టెలికం లిమిటెడ్ ను దేశానికి పరిచయం చేసిన ఘనత రాజీవ్ దే.



## ● సోనియాగాంధీ హయాంలో మన్మోహన్ నేతృత్వంలో...

ప్రధాని అయ్యే అవకాశం రెండు సార్లు వచ్చినా తృణప్రాయంగా త్యజించిన త్యాగశీలి శ్రీమతి సోనియాగాంధీ. అంతర్జాతీయ ఆర్థిక నిపుణుడు మన్మోహన్ సింగ్ ను ప్రధాని పీఠం పై కూర్చోబెట్టి దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన్రు. పేదవాడికి పట్టెడన్నం పెట్టేందుకు ఉపాధి హామీ చట్టం తెచ్చి పేదల కడుపు నింపిన్రు. పాలనలో పారదర్శకత, సుపరిపాలనే ధ్యేయంగా ఆర్టీఐ చట్టాన్ని, మహిళల సాధికారత, స్వావలంబన కోసం మహిళా బిల్లు, రైతుల భూములకు పటిష్టమైన భూసేకరణ చట్టం, పేదలందరికి గూడు కల్పించాలని గృహనిర్మాణ పథకం లాంటి ఎన్నో ప్రజోపయోగ కార్యక్రమాలను

చేపట్టిన్రు. సామాజిక భద్రతకు పెన్షన్లు, దేశంలో తొలిసారి ఏక కాలంలో రూ.75 వేల కోట్ల రైతుల రుణమాఫీ, సర్వశిక్ష అభియాన్, జాతీయ గ్రామీణ మిషన్ ద్వారా ఆరోగ్యం, ఐసిడిఎస్ ద్వారా శిశు సంక్షేమం, ఇలా ఎన్నో ప్రజోపయోగ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజాసేవయే పరమావధిగా పనిచేసిన్రు. దేశంలో ఉన్న విద్యుత్ లోటును అధిగమించేందుకు మన్మోహన్ సర్కార్ దూరదృష్టితో అనేక కొత్త విద్యుత్ కేంద్రాల స్థాపన చేసిన్రు. స్వాతంత్ర్యం వచ్చిన నాడు అసలు విద్యుత్ అంటే ఏంటో తెలియని పరిస్థితి నుంచి ఇవాళ దేశవ్యాప్తంగా పుష్కలంగా విద్యుత్ లభించేందుకు కారణమయ్యిన్రు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్ గాంధీ భార్యగా మొక్కవోని ధైర్యంతో వారి బాటలో నడిచి పేదల గుండెల్లో కొలువైన్రు. ప్రపంచంలో శక్తి వంతమైన మహిళగా కీర్తింపబడిన సోనియమ్మ ఇవ్వకుంటే తెలంగాణా రాష్ట్రం ఏనాటికి సాధ్యం కాదన్నది చెరిపేస్తే చెరిగిపోని సత్యం. అంతెందుకు అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కూడా సోనియా గాంధీ వల్లనే తెలంగాణా రాష్ట్రం వచ్చిందని చెప్పిన విషయం, కుటుంబ సమేతంగా సోనియా ఆశీర్వాదాల కోసం సాష్టాంగ ప్రణామాలు చేసిన వైనం యావత్ తెలంగాణా సమాజానికి మరో మారు జ్ఞప్తికి తెస్తున్నం.

## తెలంగాణా సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావానికి ముందు అసలేం జరిగిందని ఓ మారు సింహావలోకనం చేసుకుంటే, 1969 ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చరిత్రను సృష్టించింది. తెలంగాణా ప్రజా సమితి పేరుతో ఎన్నికలలో గెలిచి రాష్ట్రం ఏర్పాటుకు బలమైన బీజం వేసింది. కే.శే. మల్లికార్జున్ గారి నాయకత్వంలో తెలంగాణ ఫోరం ఏర్పాటు చేసి మహబూబ్ నగర్ సమావేశంలో పాలమూరు డిక్లరేషన్ తో తెలంగాణ ఏర్పాటు అవశ్యకతను సోనియా గాంధీ గారి కి విజ్ఞాపన చేసింది. తర్వాత డిసెంబర్ 9, 1999 న డాక్టర్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ముప్పై తొమ్మిది మంది ఎమ్మెల్యేలు సోనియాగాంధీగారికి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకోసం విజ్ఞాపన అందజేసిన్రు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఏర్పాటైన సబ్ కమిటీ తమ నివేదికను ఆనాటి బీజేపీ నేతృత్వంలోని ఎన్ డీ ఏ ప్రభుత్వానికి లేఖ సమర్పిస్తే బీజేపీ ప్రభుత్వం తిరస్కరించింది. తిరిగి పది సంవత్సరాల తర్వాత డిసెంబర్ 09, 2009న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ తెలంగాణాకు కట్టుబడి ఉందని రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు పూనుకున్నరు. కాని కొన్ని



అభ్యంతరాల నడుమ కాస్త ఆలస్యం అయినా అన్ని పార్టీలను ఒప్పించి, వారి అనుమానాలను నివృత్తి చేసి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఫిబ్రవరి 13, 2014 న లోక్ సభలో తెలంగాణా బిల్లును పెట్టింది. అనేక బాలారిష్టాలు దాటి రాజ్యసభలో ఫిబ్రవరి 20, 2014 న విభజన చట్టం ద్వారా తెలంగాణా ఏర్పాటు సాకారం అయ్యింది. తెలంగాణా తల్లి శ్రీమతి సోనియాగాంధీ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, ఎంతో సహనంతో ఎనలేని సాహసంతో త్యాగనిరతితో తెలంగాణా బిడ్డల ఆత్మత్యాగాలకు విలువిచ్చి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేస్తే **"ఈనగాచి నక్కల పాలయినట్లు"** నేడది ఒక కుటుంబం చేతిలో బందీ అయ్యింది.

## తెలంగాణా లక్ష్యాలు, ప్రజలెందుకు కోరుకున్నారు

**"నాన్ ముల్కీ గో బ్యాక్"** అనే నినాదంతో యువకులు ప్రత్యేక తెలంగాణకు బీజం వేసిన్రు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన ఎజెండాగా తెలంగాణా ప్రజలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం కొట్లాడిన్రు. స్వాభిమానానికి, స్వావలంబనకు, రాజ్యాధికారం కోసం పోరాడిన్రు. తెలంగాణా పల్లెలన్నీ పచ్చని పైర్లతో విలసిల్లాలని కోరుకున్నరు. తమ నిధులను తామే వినియోగించుకోవాలని, తమ పిల్లల ఉద్యోగాలు తమకే చెందాలని భావించిన్రు. అందుకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడమే ఏకైక మార్గమని బలంగా విశ్వసించిన్రు.

## కేసీఆర్ నియంత పాలన

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయ్యాక కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీల కు ఆకర్షితులైన ప్రజలు పట్టం కట్టిన్రు. కాని గడిచిన

నాలుగేళ్లలో వారి ఆశలు అడియాసలు చేస్తూ రూ. 17 వేల కోట్ల మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను అడ్డగోలు ఖర్చులతో, భాద్యత లేని పరిపాలనతో రూ. 2.20 లక్షల కోట్ల అప్పులు చేసి దివాళా రాష్ట్రంగా మార్చిండు. తన అస్తవ్యస్త పాలనలో ప్రజలకు కనీస హక్కులు లేకుండా చేసిండు. ధర్నాచౌక్ ఎత్తివేసి భావప్రకటనా స్వేచ్ఛను కాలరాసిండు. తాడే కదా అని మెడలో వేసుకుంటే పామై కరిచినట్లు, మనవాడే కదా అని అధికారమిస్తే అహంకారంతో మనపైనే ఆధిపత్యం చెలాయించిండు. అమరుల త్యాగాల పునాదుల మీద అబద్దాల సామ్రాజ్యాన్ని నిర్మించుకుని విచ్చల విడిగా అవినీతి, బంధుప్రీతికి పాల్పడ్డడు. నీళ్లు నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, స్వయంపాలన, సాధికారత కోసం చేసిన పోరాటాన్ని సాచివేత, అణిచివేత, కుట్రలు కుతంత్రాలతో భ్రష్టు పట్టించిండు. ఒక్క యూనిట్ విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేయకున్నా 24 గంటల విద్యుత్ కు తానే కారణమని బడాయి మాటలతో మభ్యపెడుతున్నడు. స్వరాష్ట్రమొస్తే సాగునీటి రంగం అభివృద్ధి చెంది పంటలకు పుష్కలంగా నీరందుతుందని మంచి గిట్టుబాటు ధరలొస్తాయని ఆశ పడ్డ రైతన్నలకు అడియాసలే మిగిల్చిండు. కాంగ్రెస్ హయాంలో దాదాపు పూర్తయిన ప్రాజెక్ట్ లను రీడిజైనింగు చేస్తున్నామంటూ వేలకోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు దోచిపెట్టి అడ్డగోలు కమీషన్లు దండుకున్నడు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ లలో విచ్చలవిడికి పాల్పడి వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిండు. ఇంటింటికి మంచినీళ్లిస్తానని, ఇవ్వకుంటే ఓట్లే అడగనంటూ ఏ ఒక్క గ్రామానికి నీళ్లివ్వకుండానే ముందస్తు ఎన్నికలకు వచ్చిండు. రుణమాఫీ సక్రమంగా అమలు చేయక రైతన్నలను అప్పుల పాలు చేసిండు. అప్పుల బాధకు తాళలేక 4500 మంది రైతన్నలు ఉరికొయ్యలకు వేలాడినా ఏ ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించకుండా వారికేదో మేలు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుతున్రు. మద్దతు ధర ప్రకటించమంటే పేద రైతుల పొట్టగొట్టి, పెద్దలకు మేలు చేసే పథకాలను తెచ్చిండు. లక్ష ఉద్యోగాలిస్తానని, ఇంటికో ఉద్యోగమని ఊదరగొట్టి, 2 లక్షల కు పైగా ఉద్యోగాల ఖాళీలను భర్తీచేయకుండా నిరుద్యోగులను మోసం చేసిండు, పోలీసు వాహనాల కొనుగోలులో అడ్డగోలు అవినీతికి పాల్పడ్డడు. నోట్ల రద్దు, జీఎస్టీకి, మోడీకి మద్దతిచ్చి పేద బడుగు బలహీన వర్గాల ఉపాధిపై దెబ్బకొట్టిండు. ఆఖరుకు పేదల వైద్యం కోసం విడుదలయ్యే సీయం రిలీఫ్ ఫండ్ లో భారీ స్కాం కు తెరలేపిండు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికయిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అపాయింట్ మెంట్ ఇవ్వకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని ప్రత్యేక (కల్వకుంట్ల) రాజ్యంగమేదో అమలు చేస్తుండు. సచివాలయానికి రాకుండా ప్రగతిభవన్ గడి కోటలో కాలక్షేపం చేస్తూ కేవలం ఆ నలుగురి కోసమే తెలంగాణా ఏర్పడినట్లు, నియంత పాలనకు నాందీ పలికిండు.

ప్రాంతేతరుడు మోసం చేస్తే ప్రాంతం ఆవలిదాకా తరిమేద్దాం....ప్రాంతం వాడే మోసం చేస్తే ఆ ప్రాంతంలోనే పాతేద్దాం అన్న కాళోజీ సూక్తిని నిజం చేయడానికి మరో మారు తెలంగాణా ప్రజలంతా సమాయత్తం కావాలి. ఉద్యమ లక్ష్యాలు ఏ ఒక్కటిని సాకారం చెయ్యకుండా ఉద్యమ ద్రోహులకు పెద్ద పీట వేసిన టీఆర్ఎస్ పార్టీని కూలదోసి సామాజిక తెలంగాణా ను నిర్మించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.



## ముందస్తు ఎన్నికలు.. కేసీఆర్ కుయుక్తులు

ఐదేళ్ల పాలనా కాలాన్ని మూఢ విశ్వాసాల కోసం 9 నెలల ముందే ముందస్తు ఎన్నికలకు వెళుతూ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష లను గాలికొదిలేసిండు. పాలన ప్రారంభంలో తొమ్మిది నెలలు అధికారులు లేరని, మరో కొద్దినెలలు ఉపఎన్నికలు, కార్పోరేషన్ ఎన్నికల పేరిట వృధా చేసిండు. ప్రధాని మోడీ ప్రతిపాదించిన జమిలి ఎన్నికలకు సిద్దమని అందరికన్నా ముందే జూలై 6, 2018 న కేంద్ర న్యాయశాఖ కమీషన్ కు లేఖ ఇచ్చి, రెండు నెలలు తిరగక ముందే, సెప్టెంబర్ 6, 2018న అసెంబ్లీని రద్దు చేసిండు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయని బూటకపు మాటలతో నిండా ఐదేళ్ల పాలన కూడా చేయకుండానే ముందస్తు ఎన్నికలకు వెళ్ళిండు. ఎన్నో ఆశలతో ఉన్న ప్రజలు తమకన్యాయం జరగిందని గగ్గోలు పెడుతారని వారంతా మేల్కొని ప్రశ్నించక ముందే, నెపం ప్రతిపక్షాల పై నెట్టి గద్దెనెక్కాలనే కుయుక్తి పన్నిండు. తన స్వార్థ ప్రయోజనాల కోసం ఢిల్లీలో మోడీ తో,



రాష్ట్రంలో ఎంఐఎం తో కుమ్ముక్కై, నోట్లరద్దు, జీఎస్టీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గుడ్డిగా మద్దతు పలికిందు. ఏనాడూ రాష్ట్ర సమస్యలపై నిలదీయకుండా మోడీ అవిశ్వాసతీర్మానం పెడితే పార్లమెంటు నడవకుండా మోడీకి మద్దతు పలికిందు.

## ▶▶ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆవశ్యకత

దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా ధారపోసిన నేతల వారసత్వం కలిగిన రాహుల్ గాంధీ ఆలోచనల విధానాలు ఇవాళ భారతదేశ ప్రజలకు అవసరం. అలాగే తెలంగాణాలో ప్రజాస్వామిక వాతావరణం నెలకొనాలంటే కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం రావడం చారిత్రిక అవసరం. స్వరాష్ట్రంలో తెలంగాణా బిడ్డల ఆకాంక్షలు సాకారం అవుతాయని భావిస్తే అసమర్ధుని జీవయాత్ర లో పాత్రధారిలా కేసీఆర్ చేతిలో తెలంగాణా ప్రజలు తీవ్ర అవమానాలకు, ఛీత్కారాలకు గురవుతున్రు. కేసీఆర్ కబంధ హస్తాల్లో యావత్ తెలంగాణా చిక్కి శల్యమవుతోంది. ఏ లక్ష్యాల కోసమైతే రాష్ట్రం ఏర్పడిందో ఆ లక్ష్యాలు నెరవేరక పోగా తెలంగాణాలో అడుగడుగునా ఆంక్షలు, నిర్భంధాలు, పెత్తందారి పోకడలకు నిలయమైంది.

**బలవంతమైన సర్పం చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ** అన్న శతక కారుని మాటల స్ఫూర్తితో జాతీయ ధృక్పథంతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెరాస నీతిబాహ్యామైన రాజకీయాలనుంచి తెలంగాణా సమాజానికి విముక్తి కల్పించేందుకు మీ ముందుకు వస్తున్నం. అమరుల ఆత్మబలిదానాల సాక్షిగా తెచ్చుకున్న తెలంగాణా ను సామాజిక తెలంగాణాగా మీకందించేందుకు ఉమ్మడిగా ఎన్నికలకు వెళుతున్నం. **ఓడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య.. ఓడ దిగిన తర్వాత అదేదో మల్లయ్య** చందంగా వ్యవహరించే టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నియంత రాజకీయాలను కూకటివేళ్లతో పెకిలించేందుకు మీరంతా సహకరించండి, స్వార్ధ రాజకీయాలకోసం కల్లబొల్లి కబుర్లు చెబుతూఆంధ్రా, తెలంగాణా విభజన వాదం తెరపైకి తెచ్చి మరో మారు మోస పూరిత వాగ్దానాలతో గద్దె నెక్కాలని చూస్తున్న కేసీఆర్ కు కర్రుగాల్చి వాతపెట్టాలని కోరుతున్నం.ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణా ఇచ్చినం.. ఇవాళ సకల జనుల సమగ్ర అభివృద్ధి కోసం సమగ్రమైన మేనిఫెస్టోతో సామాజిక తెలంగాణా సాధిస్తామని మాట ఇస్తూ మళ్లీ మీ ముందుకు వస్తున్నం. తెలంగాణా రాష్ట్రం సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తిచేస్తున్నం.

**రండి.. కదిలిరండి...**

**నియంత పాలన కూల్చేద్దాం.... సామాజిక తెలంగాణా నిర్మిద్దాం**

**కాంగ్రెస్ పార్టీ కే పట్టం కడదాం...**

**తెలంగాణా సాకారం చేసిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందాం...**

# ముఖ్యాంశాలు

## 1. సుపరిపాలన

- లోక కవి డా. అందెశ్రీ రాసిన **'జయ జయ హే తెలంగాణా'** గీతాన్ని రాష్ట్ర గీతంగా అమలు చేస్తం.
- ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయం ద్వారానే పాలన కొనసాగించి ప్రజలకు అందుబాటులో ఉంటరు.
- ఆర్టీఐ చట్టం ను అమలు చేస్తం. ప్రభుత్వ జీవోలను తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉంచుతం.
- లోకాయుక్త ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి, మంత్రులను, ఇతర అధికారులను దాని పరిధిలోకి తెస్తం.
- ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి 'పీపుల్స్ గ్రీవెన్స్ సెల్' ను ఏర్పాటు చేసి దానికి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ఇంచార్జ్ గా నియమిస్తం.
- ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా స్వేచ్ఛను కాపాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను మరియు స్వతంత్ర జర్నలిజాన్ని కాపాడుతం.
- మానవహక్కుల కమిషన్ ను బలోపేతం చేసి రాజ్యాంగ బద్ధమైన పాలనను అందిస్తం.

## 2. అమరులు, ఉద్యమకారుల సంక్షేమం

- అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు స్థూపం నిర్మిస్తం.
- 1969, 2009 తదనంతరం ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తం.
- 2009 తరువాత ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో మరణించిన వారికుటుంబాలకు రూ.10 లక్షల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని ఆయా జిల్లాల కాబినెట్ మంత్రులు అమరుల ఇళ్లకు వెళ్లి సముచితమైన గౌరవంతో వారికి అందజేస్తరు. అంతే కాక వారి కుటుంబాలలో అర్హులైన వారికి పెన్షన్, ఆరోగ్య కార్డు, ఉచిత బస్ పాస్, డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తం.
- తెలంగాణా ఉద్యమంలో పోరాడిన వారిపై ఉన్న కేసులు ఎత్తివేతకు కృషి చేస్తం.
- ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో ఉద్యమంలో పాల్గొన్న యువతకు ప్రాధాన్యత కల్పిస్తం.

## 3. రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

- **ఒకే దఫా రూ. 2 లక్షల వరకు రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తం.**
- సహకార రంగాలలో రైతులు తీసుకున్న దీర్ఘకాలిక LT రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది.
- రైతులు పండించిన పంటలకు మార్కెట్ ధరల ఒడిదుడుకులను తట్టుకునేందుకు రూ. 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తం.
- **'రైతు కౌలు మరియు రైతు కూలీ పథకం'** ద్వారా రైతుకు పంట పెట్టుబడి సహాయాన్ని పంట కాలానికి ఎకరానికి రూ. 4 వేల నుండి రూ. 5 వేలకు పెంచుతం.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక రైతు సంక్షేమ వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడతం.
- వ్యవసాయ శాఖను, **"రైతు సంక్షేమ వ్యవసాయ అభివృద్ధి శాఖ"** గా మారుస్తం.

- తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఒక ప్రత్యేక కమిటీ ద్వారా గుర్తించి వారికి తగిన ఆర్థిక సహాయం, సామాజిక భద్రత కల్పిస్తం.
- వ్యవసాయ పంపుసెట్ల పేరు మీద పేద రైతులపై భారం మోపి తెరాస ప్రభుత్వం వసూలు చేస్తున్న రూ.83 కోట్ల విద్యుత్ సర్వీస్ చార్జీలను పూర్తిగా ఎత్తి వేస్తం.
- రైతు శ్రమకు తగిన ఫలితం లభించే విధంగా 17 రకాల పంటలకు కనీస గిట్టుబాటు ధర

**2019 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోయే కనీస మద్దతు ధర (రూ./క్వి) Minimum Support Price**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | వరి ధాన్యం (గ్రేడ్-ఏ) | 2,000 | 10. | వేరుశనగ కాయ | 5,000 |
| 2. | వరి ధాన్యం - సాధారణ రకం | 2,000 | 11. | పొద్దు తిరుగుడు (సన్ ఫ్లవర్) | 5,000 |
| 3. | పత్తి (పొడవు పింజ రకం) | 6,000 | 12. | సజ్జలు | 2,000 |
| 4. | పత్తి (మధ్యరకం పింజ పొడవు) | 6,000 | 13. | జొన్నలు (హైబ్రిడ్) | 2,000 |
| 5. | మొక్క జొన్న | 2,000 | 14. | జొన్నలు (మలదండి) | 2,000 |
| 6. | సోయాబీన్ (పసుపు పచ్చ) | 3,500 | 15. | మిర్చి | 10,000 |
| 7. | కందులు | 7,000 | 16. | పసుపు | 10,000 |
| 8. | మినుములు | 7,000 | 17. | ఎర్ర జొన్నలు | 3,000 |
| 9. | పెసలు | 7,000 | | | |

## 4. యువత, నిరుద్యోగం

- నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతిని చెల్లిస్తం.
- 20 వేల పోస్టుల తో మెగా D.S.C ప్రకటిస్తం. పాత పద్దతిలోనే D.S.C కొనసాగిస్తం.
- U.P.S.C., S.S.C తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగ వార్షిక కేలండర్ ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, డిపార్ట్మెంటల్ తదితర పోస్టులను భర్తీ చేస్తం.
- ప్రభుత్వ శాఖలలో లక్ష ఉద్యోగాలను సంవత్సరం లోపే భర్తీచేస్తం.
- DSC లు రెగ్యులర్ గా నిర్వహిస్తం. డిగ్రీ పర్సెంటేజీ తో నిమిత్తం లేకుండా B.Ed, D.Ed. TET అర్హతలున్న వారికి DSC అవకాశం ఇస్తం.
- D.S.C, 1994,1996, 1998 మరియు 2008 నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన B.Ed అభ్యర్థులకు తగు న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకుంటం.

## 5. విద్యారంగం

- రాష్ట్ర ఖజానాలో 20 శాతం ఆదాయాన్ని విద్య కోసం వెచ్చిస్తం.
- మిషన్ 100% లిటరసీ (వంద శాతం అక్షరాస్యత) కోసం పాటుపడతం.
- ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అర్హులైన అన్ని స్థాయి విద్యార్థులందరికీ అమలు చేస్తం. ఫీజు రీఎంబర్స్ మెంట్ ను ప్రతి సంవత్సరం రెండు వాయిదాలలో చెల్లిస్తం.

- కార్పొరేట్ విద్యా సంస్థలపై తల్లిదండ్రులు, విద్యా శాఖ, రిటైర్డ్ న్యాయవాదులు మరియు పోలీసు అధికారులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు విద్యా నిబంధనల అమలు తీరు, విద్యా ప్రమాణాలు, తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేస్తం.
- అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు (ఉదా: కుర్చీలు, బల్లలు, లైబ్రరీ పుస్తకాలు, కంప్యూటర్ తదితర లేబొరేటరీలు, ఇంటర్నెట్ సదుపాయం, బాత్ రూమ్ లు, కాంపౌండ్ వాల్స్, సురక్షిత మంచి నీటి సదుపాయం, ఆట స్థలాలు) ఉండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటం.

## 6. వైద్య రంగం

- ఆరోగ్య శ్రీ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు రూ.5 లక్షల వరకు వర్తింపు.
- ప్రతి మండలానికి 20–30 పడకల ఆసుపత్రులను నిర్మిస్తం.
- ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తం.
- ప్రతి జిల్లాలో నిమ్స్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తం.
- ఎర్రగడ్డలో ఉన్న చెస్ట్ హాస్పిటల్ పరిధిలో అధునాతనమైన వెయ్యి పడకల మెడికల్ కాలేజీని నిర్మిస్తం.
- ఉస్మానియా ఆసుపత్రి పక్కనే ఉన్న 12 ఎకరాల స్థలంలో కొత్త బిల్డింగులు కడతం. నిజాం వారసత్వ సంపదైన ఉస్మానియా ఆసుపత్రి బిల్డింగ్ ను కాపాడుకుంటం.
- ఆరోగ్యశ్రీ ని పథకాన్ని పునఃసమీక్షించి, అర్హులైన పేదలకు మరింత మెరుగైన సేవలు అందిస్తం.

## 7. గృహనిర్మాణం

- అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తం.
- సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం SC, ST లకు రూ.6 లక్షలు ఇస్తం.
- ఇందిరమ్మ ఇళ్ల పాత బకాయిలు వెంటనే చెల్లిస్తం.
- పాత ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గది మరియు ఇతర సౌకర్యాల కోసం రూ.2 లక్షల నగదు అందిస్తం.
- ఇందిరమ్మ సిమెంట్ సప్లై స్కీం కింద పేద మరియు మధ్య తరగతి వర్గాలకు గృహనిర్మాణం కోసం సిమెంటును సబ్సిడీ ధరలో ఇస్తం.

## 8. దళితుల సంక్షేమం

- అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో వర్గీకరణను త్వరితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటం.
- ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు దామాషా పద్ధతి ప్రకారం సమన్యాయం జరగడం కోసం ఎస్సీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 3 ప్రత్యేక కార్పొరేషన్లు, ఒకటి మాదిగల కోసం, రెండోది మాలలు, మూడోది ఉపకులాల కోసం ఏర్పాటు చేస్తం.
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి కావాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమిస్తం. పథకాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వ అదనపు యంత్రాంగాన్ని తయారు చేస్తం.
- తెలంగాణాలో పెరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తం. పెండింగ్ లో ఉన్న కేసులను విచారించడానికి అన్ని జిల్లాలలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తం.
- అర్హులైన ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తం.

## 9. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం

- షెడ్యూల్డు తెగల వెల్ఫేర్ డిపార్టుమెంటు పరిధిలో 3 ప్రత్యేక కార్పొరేషన్లు, ఒకటి కోయ గోండుల కోసం, రెండవది లంబాడీల కోసం, మూడవది మిగతా ఎస్టీ ఉపకులాల కోసం ఏర్పాటు చేస్తం.
- ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి కావాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమిస్తం. పథకాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వ అదనపు యంత్రాంగాన్ని తయారు చేస్తం.
- గిరిజనుల జనాభాకు అనుగుణంగా వారికి రావలసిన రిజర్వేషన్లను కల్పిస్తం.
- ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరుల మధ్య భూ క్రయవిక్రయాలలో 1970 చట్టాన్ని అమలు పరుస్తం.
- సమ్మక్క, సారక్క జాతరను జాతీయ గిరిజన పండుగగా గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తం.

## 10. మైనార్టీ సంక్షేమం

- మైనారిటీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తం.
- సచార్ కమిటీ మరియు సుధీర్ కమిటీ నివేదికల ఆధారంగా మైనారిటీల అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తం.
- ఔత్సాహికులైన ముస్లిం మైనారిటీ యువతకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ప్రత్యేక అవకాశం కల్పిస్తం.
- వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తం. అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను వెనక్కి తీసుకునేందుకు చట్టపరమైన కఠిన చర్యలు చేపడతం.
- రెండో అధికార భాషగా ఉర్దూ కు ప్రాధాన్యత కల్పిస్తూ ఉర్దూ లో కూడా ప్రభుత్వ జీవోలు జారీ చేస్తం.
- మసీదులో పనిచేసే ఇమాంలకు ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ గౌరవ వేతనాన్ని రూ.6 వేలకు పెంచుతూ ట్రెజరీ ద్వారా అందజేస్తం.

## 11. కార్మిక సంక్షేమం

- సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం అన్ని రంగాలలో ఉన్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం వచ్చేలా చర్యలు తీసుకుని, శ్రమదోపిడికి గురికాకుండా చర్యలు చేపడతం.
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తం. ఆర్టీసీ ఉద్యోగస్థులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జీతభత్యాలు చెల్లిస్తం. ఆర్టీసీ ఉద్యోగస్థుల తలిదండ్రులకు పెన్షన్ మరియు ఆరోగ్య శ్రీ లో ఉచిత వైద్యాన్ని అందిస్తం. వారి కుటుంబాలను ఆరోగ్య భద్రతతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తం.
- ఆటోమొబైల్ మరియు మెకానికల్ కార్మికులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి, భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏవిదంగా సదుపాయాలు కలిపిస్తుందో, ఆ సదుపాయాలనువీరికి కూడా వర్తింపజేస్తం. కంపెనీ షోరూంలలో పనిచేసే ప్రతీ మెకానిక్ కు కనీస వేతనాల చట్టం ప్రకారం జీత బత్యాలు చెల్లిస్తం.
- వ్యాపార సంస్థలలో, వాణిజ్య సముదాయాలను దుకాణాలలో ఆన్లైన్ మార్కెటింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు చట్టబద్ధ హక్కులు అమలు చేస్తం.
- భవన నిర్మాణ కార్మికుల బోర్డును పటిష్టం చేసి సామాజిక భద్రత కల్పిస్తం.
- మ్యాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా నిరోదించుటకు తగిన చర్యలు చేపడతం. సఫాయి, కరంచారీలకు గృహ నిర్మాణ పథకంలో 10 శాతం రిజర్వేషన్ ఇస్తం.

## 12. వెనుకబడిన తరగతుల సంక్షేమం

- బీసీలందరికీ సమతుల్యమైన అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రత్యేకంగా, వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు, అత్యంత వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు, సంచార జాతుల వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు లు ఏర్పాటు చేస్తం.
- తగిన బడ్జెట్ తో చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ కోసం చర్యలు చేపడతం.
- ఓబీసీలలో క్రీమీలేయర్ నిబంధనను ఎత్తివేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి చేస్తం.
- తెరాస ప్రభుత్వం కక్షతో వెనుకబడిన తరగతుల జాబితా నుండి తీసివేసిన 26 కులాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అత్యంత ప్రాధాన్యతతో తిరిగి బీసీ జాబితాలో చేరుస్తం.
- స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల రిజర్వేషన్లలో A,B,C,D,E వర్గీకరణ అమలుచేస్తూ బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంపొందించే చర్యలు చేపడతం.

## 13. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం (ఈ బీ సి)

- ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా ఈబీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ను ఏర్పాటు చేస్తం. ఈ పరిధిలో రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ, వెలమ కులాల వారికి, ఒక్కో కులానికి ఒక కార్పొరేషన్ ను ఏర్పరుస్తం.
- అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్ లు మరియు ఫీజు రీఇంబర్స్ మెంటు ఇస్తం.
- అర్హులైన నిరుపేద EBC విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించేందుకు రూ. 25 లక్షల OVERSEAS స్కాలర్‌షిప్ అమలు చేస్తం.
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, వాస్తవిక పరిస్థితులను, స్థితిగతులను అధ్యయనం చేసి నిర్ణీత సమయంలో అభివృద్ధి ప్రణాళికలు రచించి వాటిని అమలు చేయడానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలు తయారు చేసేందుకుగాను ఒక అధికారిక, చట్టబద్ధమైన అధ్యయన కమిటీలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తం.
- పైన పేర్కొన్న కులాలకు చెందిన ప్రజల సామాజిక, ఆర్థిక, స్తితిగతుల ఆధారంగా ప్రత్యేక నిధులు కేటాయించి ఆయా కులాల అభివృద్ధికి తోడ్పడతం.

## 14. మహిళలు, మహిళాసంఘాలు

- మహిళల వివాహ ఆర్థిక సహాయ నిమిత్తం రూ.1,50,116 లు ఇస్తం.
- ప్రతి తెల్ల రేషన్ కార్డు కుటుంబానికి 6 LPG సిలిండర్లు ఉచితం.
- మహిళా సంఘాలపై ప్రస్తుతం ఉన్న రూ.50 వేల వరకు రుణాన్ని మాఫీ చేస్తూ మహిళా సంఘాల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతం.
- రివాల్వింగ్ ఫండ్ క్రింద ప్రతీ స్వయంసహాయక సంఘానికి రూ.లక్ష తగ్గకుండా నగదును గ్రాంట్ రూపంలో ఇస్తం.
- ఇవి తిరిగి చెల్లించాల్సిన అవసరంలేదు.
- అభయహస్తం పథకానికి పూర్వ వైభవం తెచ్చి పింఛన్‌ను రూ.500 నుంచి రూ.1,000 పెంచుతం. దీంతో పాటు ఆమ్ ఆద్మీ జనశ్రీ యోజన ను పునరుద్ధరిస్తం.

## 15. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమం

- సీపీఎస్ విధానం రద్దు (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) చేసిపాత పెన్షన్ విధానం అమలయ్యేలా కృషి చేస్తం.
- కొత్త PRC ద్వారా 1.7.2018 నుండి ఆర్థిక ప్రయోజనాలు అమలయ్యేడి విధంగా, గత PRC లో లాగా నోషనల్ ఫిక్సేషన్స్ లేకుండా, మంచి ఫిట్మెంట్ (Fitment) తో కూడిన PRC అమలు చేస్తం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచుతం.
- 'తెలంగాణా ఇంక్రిమెంట్' (Telangana Increment) ను ఉద్యోగ విరమణ సమయంలో 'పే' (Pay) లో కలిపివేస్తం.
- ఆంధ్రాలో పనిచేస్తున్న తెలంగాణా ఉద్యోగులను తెలంగాణాకు తిరిగి రప్పిస్తం.

## 16. న్యాయవాదుల సంక్షేమం

- రూ. 300 కోట్లతో న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తం.
- తెలంగాణా బార్ కౌన్సిల్ కు ఏటా రూ. 10 కోట్లు గ్రాంటుగా అందజేస్తం.
- కోర్టులు ఉన్న ప్రతి జిల్లా కేంద్రంలో అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల పట్టాలు ఇస్తం
- కొత్తగా నమోదైన రెగ్యులర్ ప్రాక్టీసులో ఉన్న న్యాయవాదులకు, జూనియర్ న్యాయవాదులకు ఒక సంవత్సరం పాటు నెలకు రూ. 5 వేల స్టైఫెండ్ ఇస్తం.
- న్యాయవాది మరణిస్తే ఇచ్చే డెత్ బెనిఫిట్స్ ను రూ. 8 లక్షలకు పెంచి వారి కుటుంబాలను ఆదుకుంటం.
- SC, ST సబ్ ప్లాన్ క్రింద అడ్వకేట్ సొంతంగా ఆఫీసు ఏర్పాటు కొరకై నిధులు మంజూరు చేస్తం.

## 17. జర్నలిస్టుల సంక్షేమం

- రూ. 200 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తం.
- 58 సంవత్సరాల వయస్సు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తం.
- మరణించిన జర్నలిస్టు కుటుంబాలకురూ. 2 లక్షల నగదుతో పాటు 5 సంవత్సరాలు నెలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం ఇస్తం.
- సెంట్రల్ వేజ్ బోర్డు తరహాలో స్టేట్ వేజ్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రింట్ మీడియాకు సమానంగా ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా జీతభత్యాలు ఇచ్చే ప్రయత్నం చేస్తం.
- **'జర్నలిస్టు హెల్త్ స్కీం'** ను పకడ్బందీగా అమలు చేసి ఇందులో అన్ని కార్పొరేట్ ఆసుపత్రులద్వారా మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటం.
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తం.

## 18. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటిస్తం.
- గల్ఫ్ కార్మికుల సంక్షేమ నిధికి ప్రతి ఏటా రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తం.

- గల్ఫ్ లో మృతి చెందిన వలసకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తం (గల్ఫ్ నుండి వాపస్ వచ్చిన 6 నెలల లోపు ఇక్కడ మరణించిన వారికి కూడా వర్తింపు).
- విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి, వారికి తగిన సహాయం అందించేందుకు 24 గంటల టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తం.
- ఇమ్మిగ్రేషన్ అధికారుల సహకారంతో నకిలీ ఏజెంట్ల మోసాలపై నిఘా ఏర్పాటు చేసి, దొంగ ఏజెంట్లను కఠినంగా శిక్షిస్తం.

## 19. బాలల హక్కులు - సంక్షేమం

- ప్రభుత్వ స్కూల్ లకు వెళ్ళే విద్యార్థులకు రూ.300 నుండి 500 వరకు స్కాలర్ షిప్ ఇస్తం.
- విద్యా హక్కు చట్టాన్ని సవరించి 3 నుంచి 18 సంవత్సరాల బాలలకు వర్తించేలా చర్యలు చేపడతం.
- బాలకార్మిక నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేస్తం. బాల కార్మిక నిర్మూలనకు స్థానిక స్వచ్ఛంద సంస్థలు వినియోగిస్తం.
- బాలల హక్కుల పరిరక్షణకై స్టేట్ కమిషన్ ఏర్పాటు చేస్తం, ప్రతి జిల్లాలో బాలల సంక్షేమ కమిటీ, అనాథ పిల్లలకు ప్రత్యేక వసతి గృహముతో పాటు ఆట పాటలకు ఏర్పాట్లు చేస్తం.
- పసిపిల్లల అమ్మకాలను కఠిన చట్టాలతో నియంత్రిస్తం. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటం.

## 20. దివ్యాంగుల సంక్షేమం

- అంధ ఉద్యోగులకు గృహ నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేస్తం.
- అంధ ఉద్యోగులకు బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని జనవరి 4న, డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, జూన్ 27న హెలన్ కెల్లర్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తం.
- అంధుల కోసం ప్రత్యేకంగా తెలంగాణాలో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తం.
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగానే దివ్యాంగుల వైకల్యం ఎత్తి చూపుతూ దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటం.
- దివ్యాంగులకు 200 యూనిట్ ల వరకు ఉచిత విద్యుత్తును ఇస్తం.

## 21. ట్రాన్స్ జెండర్ సంక్షేమం

- ట్రాన్స్ జెండర్లకు రాజ్యాంగ పరమైన హక్కులన్నీ కల్పిస్తం. స్వయం ఉపాధి పథకానికి ప్రోత్సాహకాలు ప్రభుత్వమే ఇస్తుంది.వ ృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి మరియు ఉద్యోగావకాశాలు కల్పిస్తం.
- ట్రాన్స్ జెండర్ లుగా గుర్తించిన వారికి నెలకు రూ.3 వేల ఫించన్ సౌకర్యం ఏర్పాటు చేస్తం.
- ట్రాన్స్ జెండర్ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తం.
- ఆత్మగౌరవంతో బతికేందుకు రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చర్యలు తీసుకుంటం.

## 22. సీనియర్ సిటిజెన్స్ సంక్షేమం

- RTC బస్సులో 50% రిజర్వేషన్ కల్పిస్తం.
- 58 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ వృధ్యాప్య పెన్షన్ను రూ. 1,000 నుంచి రూ. 2 వేలకు కు పెంచుతం. 70 సంవత్సరాలు పైబడిన వారికి రూ.3 వేలు ఇస్తం.
- ఒక ఇంటిలో అర్హత ఉన్న అందరికీ పెన్షన్ వర్తింప చేస్తం.
- అర్హులైన వయోవృద్ధులకు (వారి సంతానం ప్రభుత్వ / ప్రైవేటు ఉద్యోగులైనప్పటికినీ) వృద్ధాప్య పెన్షన్ వర్తింపజేస్తం.
- కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తం.

## 23. నీటి పారుదల రంగం

- కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన నిర్మాణ దశలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటికి తగు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేసి ఒక కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తం.
- డా. బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజి కట్టి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి బ్యారేజికి పూర్తిస్థాయిలో నీటిని తరలించుటకు మరియు పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రస్తుత కొమరంభీం మరియు మంచిర్యాల జిల్లాల రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తం.
- ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి నుండి కాళేశ్వరంవరకు షేక్ హ్యాండ్ బ్యారేజీలను కట్టి జలవిద్యుత్తు మరియు సాగునీరు పొందుటకు మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి శాశ్వత ప్రణాళికను రూపొందించి అమలు చేస్తం. తద్వారా విద్యుత్తు ఉత్పాదనతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉంచి తద్వారా మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కూడా తోడ్పడతం.
- గోదావరి నది నుండి మానేరు (LMD) వరకు షేక్ హ్యాండ్ భ్యారేజీలను నిర్మించి మానేరు నదిని సజీవంగా ఉంచుతూ మానేరు పరివాహక ప్రాంత రైతులను ఆదుకుంటం.
- డా.బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును, రంగారెడ్డి మరియు చేవెళ్ల ప్రాంత రైతులకు కూడా ఉపయోగపడే విధంగా ప్రణాళిక అమలు చేస్తం.

## 24. పారిశ్రామిక రంగం

- SEZ ల నిర్మాణం కోసం తెలంగాణా వ్యాప్తంగా 50 వేల ఎకరాలను కేటాయిస్తం. ఇందులో ఫుడ్ కోర్టులు, ఆసుపత్రులు, బిల్డింగ్ లు, డార్మెట్రీలు మరియు ఇతర నిర్మాణాల కోసం 10 శాతం కేటాయిస్తం.
- విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రస్తుతం ఉన్న SEZ లలో గానీ, భవిష్యత్తులో నెలకొల్పబోయే SEZ లలో గానీ వంద శాతం పన్ను రాయితీ కల్పిస్తం.
- రెసిడెన్షియల్ టౌన్ షిప్స్, డ్రై పోర్ట్స్, డార్మిటరీలు, నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలు, రూ.5 రూపాయల భోజన కేంద్రాలు మరియు సౌర ప్లాంట్లను SEZ లలో నిర్మిస్తం.

- ఎరోస్పేస్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్ అండ్ డిజైన్ ఇండస్ట్రీ కోసం ఆధునిక డిజైన్ ఇంజనీరింగ్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తం. ఆదిబాట్ల ఏరోస్పేస్ పార్కును DRDL, RCI ల్యాబ్ సహకారంతో మొదటి దశలో 5 లక్షల చదరపు అడుగుల స్థలంలో నిర్మిస్తం.

## 25. సింగరేణి

- సింగరేణిని కాపాడుకునేందుకు బొగ్గు ఉత్పత్తుల వివరాలను తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి దోషులను శిక్షిస్తం.
- కొత్త భూగర్భ మైన్స్ ఏర్పాటుకై సమగ్ర అన్వేషణ జరిపి అనువైన చోట కొత్తగా భూగర్భ మైన్స్ లను ఏర్పాటు చేస్తం.
- సింగరేణి నియామకాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి దోషులను శిక్షించి, అర్హులకు న్యాయం చేస్తం.
- అక్రమంగా తొలగించబడ్డ సింగరేణి కార్మికుల సమస్యపై ఒక విచారణ కమిటీ ఏర్పరచి పునర్నియామక అవకాశాన్ని కల్పిస్తం.
- కంపెనీ స్థలాలలో నివసించే అర్హులైన కార్మికులకు పట్టాలు ఇస్తం.

## 26. పంచాయతీరాజ్ వ్యవస్థ, గ్రామీణాభివృద్ధి

- గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలను గ్రామసభల ఆమోదం తీసుకుంటం. ఆయా అభివృద్ధి కార్యక్రమాల జమ ఖర్చుల వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రకటిస్తం.
- 73 మరియు 74 రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, స్థానిక ప్రభుత్వాలైన పంచాయితీ మరియు మునిసిపల్ సంస్థలకు అన్ని అధికారాలు బదాలయించి వాటిని బలోపేతం చేసేందుకు తగినన్ని నిధులు కేటాయిస్తం.
- గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న వారిని పర్మనెంట్ చేసే ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తం.
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) పరిధిలో పనిచేస్తున్న MGNREGS మరియు SERP కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తం.

## 27. జీహెచ్ ఎంసీ, పట్టణీకరణ

- GHMC ని స్థానిక ప్రభుత్వంలా గుర్తించి అన్ని అధికారాలు బదలాయించి తగినన్ని నిధులు కేటాయిస్తం.
- HMDA పరిధిలో ఉన్న మురికివాడల సమగ్ర అభివృద్ధికోసం **'స్లమ్ డెవలప్మెంట్ అథారిటీ'**ని ఏర్పాటు చేస్తం.
- మూసీ రివర్ బేసిన్ అథారిటీని ఏర్పాటు చేసి మూసీ నదిని పరిరక్షిస్తం. మూసీ నది సుందరీకరణ కోసం తగు చర్యలు తీసుకుంటం.
- హైదరాబాదు, వరంగల్, నిజామాబాదు, కరీంనగర్ మరియు అన్ని మునిసిపల్ కార్పొరేషన్లలో ప్లాస్మా గ్యాసిఫికేషన్ లాంటి అధునాతన వేస్ట్ మ్యానేజ్మెంట్ ను సిస్టం ను తీసుకొస్తం.
- ఇతర పౌరులతో సమానంగా అన్ని మురికివాడలలో ఉన్న పేదలకు నీరు, విద్యుత్, నీటి పారుదల, విద్య మరియు ఆరోగ్యం వంటి నాణ్యమైన ప్రాథమిక సేవలతో పాటు సబ్సిడీ కలిగిన సర్వీస్ కార్డులు, ఆరోగ్య కార్డులు జారీ చేస్తం.

## 28. రోడ్డు, రైలు, రవాణా రంగం

- ఆటో ఇన్సూరెన్స్ రుసుమును తగ్గించే ప్రతిపాదనలను పరిశీలిస్తం.
- రవాణా ఉద్యోగుల పదోన్నతుల విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకుంటం.
- రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలో ఒక రైలు మరియు రోడ్డు డెవలప్మెంట్ బోర్డులను ఏర్పాటు చేస్తం.
- ప్రతి జిల్లాలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకై ఒక కమిటీ ఏర్పాటు చేస్తం.
- ఇరు తెలుగు రాష్ట్రాలలో సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటం.

## 29. రక్షణ పోలీస్ వ్యవస్థ

- పోలీసులకు వారాంత సెలవు ఖచ్చితంగా అమలు చేస్తం.
- ప్రతి 3 నుండి 6 నెలలకొకసారి హెల్త్ చెక్ అప్ నిర్వహిస్తం.
- ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మరింతగా మెరుగుపెరిచే విధంగా కౌన్సెలింగ్ మరియు శిక్షణ ఇస్తం.
- ట్రాఫిక్ పోలీసుల సమస్యలను ప్రతి 6 నెలలకొకసారి సమీక్షించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తం.
- షీ టీమ్స్ ను మరింత పటిష్ట పరిచి గ్రామాలకు, ఇతర పట్టణాలకు కూడా విస్తరిస్తం.

## 30. మద్యపాన విధానం

- నిబంధనల ప్రకారం వైన్ షాపులను, పబ్బులను ఒనియంత్రిస్తం.
- పర్మిట్ రూమ్ లను, బెల్ట్ షాపులను నియంత్రిస్తం.
- **'నీరా'** ఆధారిత, ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల ఉపాధిని కాపాడుతం.
- గుడుంబా, కల్తీ కల్లు, సారాయి, డ్రగ్స్ అమ్మకందారుల, సరఫరా దారులపై కఠిన చర్యలు చేపడతం.
- మద్యం షాపులు, నివాసాలకు, పాఠశాలలకు మరియు ప్రార్థనామందిరాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకుంటం.

## 31. క్రీడాభివృద్ధి

- కేజీ నుండి పీజీ వరకు సమగ్రమైన వ్యక్తిత్వ వికాసం మరియు శారీరక దారుఢ్యం పెంచడం కోసం క్రీడలకు, ఆట పాటలకు ప్రాధాన్యత ఉండేలా పాఠ్యాంశాలను పొందుపరుస్తం. అంతేకాకుండా ప్రతి ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ మరియు కళాశాలలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (PET) మరియు ఫిజికల్ డైరెక్టర్ల (PD) నియామమించేందుకు చర్యలు చేపడతం. మండల మరియు జిల్లా స్థాయిలో క్రీడా శాఖ మరియు స్థానిక యువజన సంఘాల భాగస్వామ్యంతో నిరంతరంగా క్రీడల మరియు ఆటపాటల పోటీలు నిర్వహిస్తం.
- క్రీడాకారులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తం.
- ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ క్రీడా కళాశాలను ఏర్పాటు చేస్తం.
- ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో స్కౌట్, NCC మరియు NSS శిక్షణను తప్పనిసరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటం.

## 32. ధార్మిక సంక్షేమం

- ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాలకు ఉచిత విద్యుత్తును అందిస్తం.
- ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాల నిర్మాణాల మరమ్మతుల కోసం వ్యవస్థను ఏర్పాటు చేసి తగినన్ని నిధులను మంజూరు చేస్తం.
- అన్యాక్రాంతమైన దేవాలయాలు, మసీదులు మరియు చర్చ్ లకు సంబంధించిన భూముల సర్వే చేయించి అట్టి ఆస్తుల పరిరక్షణ కొరుకు చట్టం తెస్తం.
- దేవాలయాలలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన అర్చకులకు మరియు ఉద్యోగులకు భీమా సౌకర్యం కల్పిస్తం.
- ప్రార్థనాలయాల సిబ్బందికి జీవిత భీమా మరియు హెల్త్ కార్డులు ఇస్తం.

## 33. జానపద కళలు, సినిమా, సాంస్కృతిక రంగం

- తెలుగు, ఉర్దూ భాషలను పెంపొందించేందుకై తెలుగు మరియు ఉర్దూ అకాడమీలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేస్తం.
- తెలంగాణా మాండలికాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటం.
- రవీంద్రభారతి లాంటి కల్చరల్ కన్వెన్షన్ సెంటర్లను వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ లలో నిర్మిస్తం.
- తెలంగాణాలో ఒగ్గు, తోలుబొమ్మలాట, బుర్రకథ, బాగోతం లాంటి ప్రాచీన జానపద కళలను ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకుంటం.

## 34.పర్యాటక రంగం

- తెలంగాణా అటవీ ప్రాంతాలలో ఎకో-టూరిజం ప్రాజెక్టులను ప్రోత్సహిస్తం.
- బయో టాయిలెట్లు, డ్రెస్ చేంజింగ్ గదులు, డార్మిటరీలాంటి వసతులను ఏర్పాటు చేస్తం.
- జాతీయ మరియు అంతర్జాతీయ మాధ్యమాల ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా తెలంగాణా టూరిజానికి విస్తృతంగా ప్రచారం కల్పించి సామాన్యునికి పర్యాటక సమాచారాన్ని అందుబాటులోకి తెస్తం.
- ఎంటర్టైన్మెంట్ థీమ్ పార్కులను హైదరాబాదు మరియు ఇతర జిల్లాలలో ఏర్పాటు చేస్తం.

## 35. పర్యావరణం

- వరద, విపత్తు నిర్వహణ మరియు హీట్ వేవ్ యాక్షన్ మ్యానేజ్మెంట్ నిర్వహణ కోసం పటిష్టమైన విధానాన్ని ప్రకటిస్తం.
- జీహెచ్ఎంసి పరిధిలో కొత్త నిర్మాణాలకు Indian Green Building Council (IGBC) ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేస్తం.
- కొత్తగా నిర్మించే ప్రతి వాణిజ్య మరియు గృహ నిర్మాణాలలో ఇంకుడు గుంతలను తప్పనిసరి చేస్తం.
- అన్ని వాణిజ్య మరియు సంస్థాగత సముదాయాలకోసం సౌర పైకప్పు (Solar Rooftop) రాయితీ పథకం కొనసాగుతుంది.
- రద్దీగా ఉండే ప్రాంతాలలో,అన్ని బస్ స్టేషన్ లు మరియు ప్రధాన మెట్రో స్టేషన్ లలో ఎలక్ట్రిక్ బైకులు మరియు ఎలక్ట్రిక్ స్కూటర్ల ను ప్రయాణికుల రవాణా కోసం విస్తృతంగా వినియోగిస్తం.

# 1. సుపరిపాలన



# సుపరిపాలన

పారదర్శక పాలన సుపరిపాలనలో అతి ప్రధానమైనది. ప్రభుత్వాధినేతలు, అధికారులు తీసుకొనే నిర్ణయాలనూ, దాని వెనుక ఉన్న కారణాలనూ ప్రతి పౌరుడు తెలుసుకునే విధంగా పాలనా వ్యవహారాలు ఉండాలి. రహస్య పాలన ప్రజాస్వామ్య పద్ధతులకు పూర్తిగా విరుద్ధం. ప్రజాస్వామ్య దేశంలో దేశ రక్షణ, ఇంకా ఇతర ముఖ్య అంశాలు మినహా మిగతా పాలనా విషయాల్లో దాపరికం ఉండొద్దు. సమాచార హక్కు చట్టం సహాయం లేకుండానే ప్రభుత్వ సమాచారం ప్రజలకు తెలిసినప్పుడే సుపరిపాలన వచ్చినట్లుగా భావించాలి. కాని దురదృష్టకరమైన విషయం ఏంటంటే సమాచార హక్కు చట్టం వచ్చినా ప్రభుత్వం పారదర్శకత ను పాటించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఆర్టీఐ చట్టం, గుడ్ గవర్నెన్స్ ను గాలికొదిలేసి అటు మోడీ, ఇటు కేసీఆర్ లు స్వలాభం కోసం దేశంలో, మన రాష్ట్రంలో సుపరిపాలన ను తుంగలో తొక్కి నియంత పాలనను కొనసాగిస్తున్రు. పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతిరహితంగా, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన చేయడం, నిరంతరం అందుబాటులో ఉంచడంపూర్తిగా విస్మరించిన్రు. ప్రగతి భవన్ గడీలోంచి బయటకు రాకుండా. ప్రజలతో కలువకుండా మంత్రులను, ఎమ్మెల్యేలను అందరిని రబ్బరు స్టాంపులుగా చేసి పరిపాలన సాగిస్తున్రు. నాడు నిజాం రాజు గోల్కొండ కోటలో ప్రజాదర్బార్ పేరిట ప్రజలను కలిసేవాడు కాని నయా నియంత కేసీఆర్ అది కూడా విస్మరించిండు. తెలంగాణాను తమ జాగీరుగా మార్చుకుని తండ్రీకొడుకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్రు. విచ్చల విడి దోపిడికి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్రు. కాబట్టి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆర్టీఐ చట్టం, సుపరిపాలన ను పున:ప్రతిష్ఠించేందుకు ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన చేపడుతం. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఈ కింది కార్యక్రమాలను చేపడుతం.

- లోక కవి డా. అందెశ్రీ రాసిన **'జయ జయ హే తెలంగాణా'** గీతాన్నిరాష్ట్ర గీతంగా అమలు చేస్తం.
- ముఖ్యమంత్రి, మంత్రులు సచివాలయం ద్వారానే పాలన కొనసాగించి ప్రజలకు అందుబాటులో ఉంటరు.
- ఆర్టీఐ చట్టం ను అమలు చేస్తం. ప్రభుత్వ జీవోలను తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉంచుతం.
- లోకాయుక్త ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి, మంత్రులను, ఇతర అధికారులను దాని పరిధిలోకి తెస్తం.
- ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి **'పీపుల్స్ గ్రీవెన్స్ సెల్'** ను ఏర్పాటు చేసి దానికి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ఇంచార్జ్‌గా నియమిస్తం.
- ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా స్వేచ్ఛను కాపాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను మరియు స్వతంత్ర జర్నలిజాన్ని కాపాడుతం.
- మానవహక్కుల కమిషన్ ను బలోపేతం చేసి రాజ్యాంగ బద్ధమైన పాలనను అందిస్తం.
- అర్ధరహితంగా చేసిన జిల్లాల పునర్వ్యవస్థీకరణను పాలనా వ్యయాన్ని నియంత్రించడానికి గాను పునఃసమీక్షిస్తం. జిల్లాల సంఖ్యను అవసరాలకు అనుగుణంగా తగ్గిస్తం.
- తెలంగాణా రాష్ట్ర అధికారిక పేరును TS కు బదులుగా TG గా మారుస్తం.
- తెలంగాణా రాజ ముద్రను ప్రజాస్వామ్య స్ఫూర్తి, అమరుల త్యాగం ప్రతిబింబించే విధంగా తయారు చేసి, అమలు చేస్తం.
- తెలంగాణా తల్లిని అధికారిక విగ్రహంగా ఆమోదించి, తెలంగాణా సాధారణ మహిళను ప్రతిబింబించే ఆ విగ్రహాన్ని రూపొందిస్తం. ఈ విగ్రహాలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిష్టిస్తం.
- 2014 జూన్ నుండి నేటివరకు అయిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసి మిగులు రాష్ట్రం, అప్పుల రాష్ట్రం కావడానికి గల కారణాలు ప్రజలకు తెలుపుతం. ప్రభుత్వ కాలపరిమితి ముగిసిన వెంటనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన శ్వేతపత్రం విడుదల చేస్తం.
- ప్రజల ఆలోచనల మేరకే సంప్రదింపుల ద్వారా చట్టాల రూపకల్పన చేస్తం.
- కేసుల సత్వర పరిష్కారానికి, అవసరానికనుగుణంగా కోర్టుల సంఖ్యను పెంచుతం.
- భావప్రకటనా స్వేచ్ఛను కాపాడేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటం.

# సుపరిపాలన

- ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సాధారణ ప్రజలు పెట్టుకున్న అర్జీలకు పోలీస్ స్టేషన్ లో ఎలాగైతే ఎఫ్ఐఆర్ ను నమోదు చేసుకుని ప్రతీ అర్జీకి ఒక acknowledgement కాపీని ఇస్తారో అదే విధంగా వివిధ కార్యాలయాల్లో వచ్చినటువంటి అర్జీల స్టేటస్ పై ఎమ్మార్వో, ఆర్డీఓ మరియు కలెక్టర్ స్థాయిలో ఆ ప్రభుత్వ అధికారి తీసుకున్న చర్యలపై రివ్యూలు నిర్వహిస్తం.
- ప్రతి ఏడాదీ కనీసం 70 రోజులకు తగ్గకుండా అసెంబ్లీ పనిదినాలను కొనసాగిస్తం. అర్థవంతమైన చర్చలతో ప్రజావసరాల కోసం చట్టాలు చేస్తం.
- 73 మరియు 74 రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, స్థానిక ప్రభుత్వాలైన పంచాయితీ మరియు మునిసిపల్ సంస్థలకు అన్ని అధికారాలు బదాలయించి వాటిని బలోపేతం చేసేందుకు తగినన్ని నిధులు కేటాయిస్తం.
- అవినీతిని అరికట్టేందుకు గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దొంగ నెంబర్ కాకుండా పకడ్బందీగా టోల్ ఫ్రీ నెంబర్మరియు ఈమెయిల్ అడ్రస్ పెడుతం.ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు మానిటర్ చేసి సత్వర న్యాయం అందేలా చేస్తం.
- మహిళలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు మంత్రిమండలిలో సముచిత ప్రాధాన్యత కల్పించబడుతుంది.
- ఫోన్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పడికప్పుడు **"కరప్షన్ ఫ్రీ తెలంగాణ"** అనే ప్రత్యేక వెబ్ సైట్ ను ఏర్పాటు చేసి అందులో పొందుపరుస్తం.
- అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెడుతం.
- ధర్నా చౌక్ ను పునరుద్ధరించి, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుతం. ప్రతీ డిపార్టుమెంటులో కార్యకలాపాల పట్ల పారదర్శకత ఉండే విధంగా చర్యలు తీసుకుంటం.
- విద్యుత్ కొనుగోలు పారదర్శకంగా జరుపుతం. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు అన్నింటిని ప్రజల ముందు ఉంచుతం.
- రాష్ట్ర వ్యాప్తంగా భూములు కోల్పోయిన నిర్వాసితులందరికీ పునరుపాధి, పునరావాసం కల్పిస్తం. 2013 భూసేకరణ చట్టం అమలు చేసేలా చర్యలు తీసుకుంటం.
- నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ కోసం చట్టాలను కఠినంగా అమలు చేస్తం. నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టేందుకు, వినియోగదారుల సంఘాలను ప్రోత్సహిస్తం. నిత్యావసర వస్తువులలో కల్తీని నిరోధించడానికి కల్తీ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేస్తం.
- కలుషితమైన ఆహార పదార్థాలను అందించే హొటళ్ళపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఫుడ్ ఇన్స్పెక్టర్ ల సంఖ్యను పెంచుతం.
- తెరాస ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా పెంచిన పెట్రోల్, డీజిల్ లపై పన్నులను తగ్గించి వినియోగదారులకు ఉపశమనం కల్పిస్తం.
- గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రూ.5 భోజన పథకాన్ని 'సోనియమ్మ కాంటీన్'లుగా తీర్చిదిద్ది ప్రతి జిల్లా, మండల, పర్యాటక కేంద్రాలలో మరియు పారిశ్రామిక వాడలలో విస్తరిస్తం.
- ప్రతి డిపార్టుమెంటులో కార్యకలాపాల పట్ల పారదర్శకత, జవాబుదారీతనం ఉండేవిధంగా సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్స్ (SLA) మరియు పనితీరుపై మెట్రిక్సులా అమలు పరిచి ప్రజలకు అందుబాటులో ఉంచుతం.
- UNDP వారు ప్రతిపాదించిన సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్ ను సాధించేందుకు తగు చర్యలు చేపడతం.

# 2. అమరులు, ఉద్యమకారుల సంక్షేమం



- అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు స్థూపం నిర్మిస్తం.
- 1969, 2009 తదనంతరం ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తం.
- 2009 తరువాత ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో మరణించిన వారికుటుంబాలకు రూ.10 లక్షల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని, ఆయా జిల్లాల కాబినెట్ మంత్రులు అమరుల ఇళ్లకు వెళ్లి సముచితమైన గౌరవంతో వారికి అందజేస్తరు. అంతే కాక వారి కుటుంబాలలో అర్హులైన వారికి పెన్షన్, ఆరోగ్య కార్డు, ఉచిత బస్ పాస్, డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తం.

# అమరులు, ఉద్యమకారుల సంక్షేమం

నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి నిలిచి తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాటం చేసి యావత్ తెలంగాణా సమాజం స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు తమ జీవితాలను త్యాగం చేసిన వారి కుటుంబాలను ఆదుకోవడం తప్ప అమర వీరులు, ఉద్యమకారులకు ఏమిచ్చినా వారి ఋణం తీర్చుకోలేం. అమరుల ఆత్మత్యాగాల పునాదుల మీద ప్రగతి భవన్ గడీ కోటలను నిర్మించుకుని అమరుల కుటుంబాలను గాలి కొదిలేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం, 1500 మంది బిడ్డలు ఆత్మబలిదానం చేసుకుంటే, కేవలం 400 మందిని గుర్తించి వారికి కూడా అరకొరగా సాయం అందించి, మిగితా వారిని రోడ్డు పాలు చేసింది. తమ వారు కనుమరుగై తమకు అండలేదనుకునే వారి కుటుంబాలకు అండగా మేమున్నామని భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని సరిగా కృషిచేస్తుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమరులు, ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి వారికి కృతజ్ఞతా భావంతో అండగా ఉంటామని తెలియజేస్తున్నం.

- అన్ని జిల్లా కేంద్రాలలో అమరవీరులకు స్థూపం నిర్మిస్తం.
- 1969, 2009 తదనంతరం ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి సముచిత గౌరవం కల్పిస్తం.
- 2009 తరువాత ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని ఆయా జిల్లాల కాబినెట్ మంత్రులు అమరుల ఇళ్లకు వెళ్లి సముచితమైన గౌరవంతో వారికి అందజేస్తరు. అంతే కాక వారి కుటుంబాలలో అర్హులైన వారికి పెన్షన్, ఆరోగ్య కార్డు, ఉచిత బస్ పాస్, డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తం.
- తెలంగాణా ఉద్యమంలో పోరాడిన వారిపై ఉన్న కేసులు ఎత్తివేతకు కృషి చేస్తం.
- ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో ఉద్యమంలో పాల్గొన్న యువతకు ప్రాధాన్యత కల్పిస్తం.
- 1969 నాటి ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు పెన్షన్, హెల్త్ కార్డు, ఉచిత బస్ పాస్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తం.
- 1969 లో అమరులైన వారి స్మృత్యర్థం హైదరాబాదు నెక్లెస్ రోడ్డులో పోరాటయోధుల స్థూపం నిర్మిస్తం.

# 3. రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

- ఒకే దఫా రూ. 2 లక్షల వరకు రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తం.
- 'రైతు కౌలు మరియు రైతు కూలీ పథకం' ద్వారా రైతుకు పంట పెట్టుబడి సహాయాన్ని పంట కాలానికి ఎకరానికి రూ. 4 వేల నుండి రూ. 5 వేలకు పెంచుతం.



# రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కరువు కాటకాలు, అకాల వర్షాలు, అనావృష్టితో పంటనష్టం జరిగి వ్యవసాయమే పెనుభారమై అప్పులపాలైన దాదాపు 4,500 పైచిలుకు మంది రైతులు గుండెపగిలి ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించి కనీస భరోసా కల్పించలేదు. ఆఖరికి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఆర్థికసాయం చేసి ఆదుకోకుండా రాజకీయ రాబందులవలె రైతుల కళ్లలో కన్నీరుకు కారణమైంద్రు. ఎరలు వేసి చేపలు పట్టినట్టు రైతుల వోట్ల కోసం ఎన్నికల సందర్భంలో రైతుబందు పథకం ముందుకు తెచ్చి కేవలం భూస్వామ్య వర్గాలకే పెద్దపీట వేసి చిన్న, సన్నకారు రైతులకు, పోడు వ్యవసాయదారులకు అరకొర నిధులు ఇచ్చి, మొత్తానికే కౌలు రైతుల నోళ్లలో మన్ను కొట్టి రైతు సమన్వయ సమితుల పేరు మీద రాజకీయ వికృత క్రీడకు పాల్పడ్డరు.

రాష్ట్రంలో 62 శాతం ప్రజలకు వ్యవసాయమే ముఖ్య జీవనాధారం. వీరిలో 82 శాతం మంది చిన్న, సన్నకారు రైతులే. అంతే కాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందిన 16 లక్షల మంది కౌలు రైతులున్నరు. **"ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నట్లుగా"**, గత నాలుగున్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులు అరిగోస పడ్డరు. తెరాస ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశం లోని మొత్తం 29 రాష్ట్రాల్లోకెల్లా మన రాష్ట్రంలోనే వ్యవసాయ వృద్ధిరేటు తిరోగమనం పట్టింది. 2014 లో వచ్చిన వ్యవసాయ ఉత్పత్తులతో పోలిస్తే ఇప్పుడు 2018 లో నికరంగా 12 లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తి తగ్గింది. తద్వారా రైతుల నికర ఆదాయం కూడా తగ్గింది. 2009 నుండి 2014 వరకు కనీస మద్దతు ధర 13 శాతం పెరిగితే, 2015 నుండి 2018 వరకు కేవలం 6 శాతం పెరిగి పడ్డ కష్టానికి తగిన ఫలితం లభించక రుణభారం పెరిగి తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డరు. మద్దతు ధర అడిగిన పాపానికి రైతులను రౌడీలుగా చిత్రీకరించి వాళ్ల చేతులకు బేడీలు వేసి ఊరేగించి జైళ్ళలో పెట్టింద్రు. అందుచేత తెలంగాణా ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది.

**"రైతే రాజు"**, అన్న నినాదంతో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతమైన వ్యవసాయ విధానాన్ని తయారు చేసి తద్వారా అమలు చేయబోయే అభివృద్ధి ప్రణాళికను ఈ క్రింద పొందుపరిచినం.

- ఒకే దఫా రూ. 2 లక్షల వరకు రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తం.
- సహకార రంగాలలో రైతులు తీసుకున్న దీర్ఘకాలిక L T రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది.
- రైతులు పండించిన పంటలకు మార్కెట్ ధరల ఒడిదుడుకులను తట్టుకునేందుకు రూ. 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తం.
- రైతులు పండించిన పంటలకు మార్కెట్ ధరల ఒడిదుడుకులను తట్టుకునేందుకు రూ. 5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తం.
- రైతు శ్రమకు తగిన ఫలితం లభించే విధంగా 17 రకాల పంటలకు కనీస గిట్టుబాటు ధర

**2019 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోయే కనీస మద్దతు (రూ.)**
(Minimum Support Price)

| | | |
|---|---|---|
| 1. | వరి ధాన్యం (గ్రేడ్-ఏ) | 2,000 / క్వింటాలు |
| 2. | వరి ధాన్యం- సాధారణ రకం | 2,000 / క్వింటాలు |
| 3. | పత్తి (పొడవు పింజె రకం) | 6,000 / క్వింటాలు |
| 4. | పత్తి (మధ్యరకం పింజె పొడవు) | 6,000 / క్వింటాలు |
| 5. | మొక్క జొన్న | 2,000 / క్వింటాలు |
| 6. | సోయాబీన్ (పసుపు పచ్చ) | 3,500 / క్వింటాలు |
| 7. | కందులు | 7,000 / క్వింటాలు |
| 8. | మినుములు | 7,000 / క్వింటాలు |
| 9. | పెసలు | 7,000 / క్వింటాలు |
| 10. | వేరుశనగ కాయ | 5,000 / క్వింటాలు |
| 11. | పొద్దు తిరుగుడు (సన్ ఫ్లవర్) | 5,000 / క్వింటాలు |
| 12. | సజ్జలు | 2,000 / క్వింటాలు |
| 13. | జొన్నలు (హైబ్రిడ్) | 2,000 / క్వింటాలు |
| 14. | జొన్నలు (మలదండి) | 2,000 / క్వింటాలు |
| 15. | మిర్చి | 10,000 / క్వింటాలు |
| 16. | పసుపు | 10,000 / క్వింటాలు |
| 17. | ఎర్ర జొన్నలు | 3,000 / క్వింటాలు |

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక రైతు సంక్షేమ వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడతం.

# రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

- వ్యవసాయ శాఖను,**"రైతు సంక్షేమ వ్యవసాయ అభివృద్ధి శాఖ"** గా మారుస్తం.
- తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఒక ప్రత్యేక కమిటీ ద్వారా గుర్తించి వారికి తగిన ఆర్థిక సహాయం, సామాజిక భద్రత కల్పిస్తం.
- వ్యవసాయ పంపుసెట్ల పేరు మీద పేద రైతులపై భారం మోపి తెరాస ప్రభుత్వం వసూలు చేస్తున్న రూ.83 కోట్ల విద్యుత్ సర్వీస్ చార్జీలను పూర్తిగా ఎత్తి వేస్తం.
- రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా వ్యవసాయంలో రైతులకు నిరంతరం చేదోడు వాదోడుగా ఉంటం.
- వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తయారు చేసి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు కేటాయిస్తం.
- వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తం. సోలార్ పుంపు సెట్లను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతం.
- సెరికల్చర్ ను ప్రత్యేక పరిశ్రమగా గుర్తించి రాయితీలు ఇస్తం.
- వ్యవసాయంలో వాతావరణం భూసార లక్షణాలను బట్టి పంటను సేద్యం చేసే విధంగా వ్యవసాయ విధానం అమలు చేస్తం. ప్రతి మండల కేంద్రంలో భూసార పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేస్తం.
- వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు, పరికరాలు, ఎరువులు, బిందు మరియు తుంపర సేద్యం పరికరాల మీద జీ.ఎస్.టీ ని ఎత్తివేస్తం.
- పర్యావరణాన్ని రక్షించే విధంగా సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక శాఖను ఏర్పరిచి రైతులకు వివిధ రాయితీలు కల్పిస్తం.
- ప్రతి మండల కేంద్రంలో తేలికపాటి వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, గిడ్డంగులు అందుబాటులోకి తెస్తం.
- ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు ఆన్ లైన్లో ఉంచి ప్రతి మండల కార్యాలయంలో, గ్రామపంచాయితీ కార్యాలయంలో ధరల పట్టికలు ప్రదర్శించే విధంగా చర్యలు చేపడుతం.
- గ్రామీణ ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని వ్యవసాయ ఆధార పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది.
- అవసరమైన రాయితీలు ఇచ్చి ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రాధాన్యతను ఇవ్వటం జరుగుతుంది.
- వ్యవసాయ యూనివర్సిటీని, రాష్ట్ర వ్యవసాయ శాఖా ద్వారా అన్ని జిల్లాల్లో రైతులకు అండగా ఉండేందుకు వ్యవసాయ కృషి కేంద్రాలను ఏర్పాటు చేస్తం.
- ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించేందుకు కృషి చేస్తం.
- రాష్ట్ర స్థాయిలో సమగ్ర విత్తన చట్టం తీసుకొస్తం. జిల్లాస్థాయిలో విత్తన పరిశీలన కేంద్రాలను పటిష్ట పరిచి మూలవిత్తనాలు పండించే రైతులను ప్రోత్సహిస్తం.
- రైతుకు పంట భీమా సౌకర్యం కల్పిస్తం.
- మానవ హక్కుల కమిషన్ తరహాలో, తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ను ఏర్పాటు చేస్తం. ఈ కమిషన్ పరిధిలోకి రైతు ఆత్మహత్యలను కూడా తీసుకొస్తం.
- ప్రైవేట్ అప్పులపై నియంత్రణ చేస్తం. **'మనీ లెండింగ్ చట్టం'** అమలు చేస్తం.
- భూసార పరీక్షలు జరిపి, తదనుగుణంగా ఏ ప్రాంతాలలోఏ పంటలకు లాభదాయకంగా ఉంటుందనే అంశంపై విస్తృత ప్రచారం చేసి అగ్రికల్చర్ కౌన్సిలింగ్ నిర్వహిస్తం.
- వ్యవసాయ కూలీలకు సామాజిక భద్రత కొరకై జీవిత భీమా కల్పిస్తం.
- తెలంగాణకు వారసత్వ సంపదగా పేరొందిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరిస్తం. చెరుకు పంటను వ్యవసాయ శాఖ పరిధిలోకి తీసుకువస్తం. చెరుకు మరియు బెల్లం పండించే రైతులను ప్రోత్సహిస్తం.
- రైతులకు ఇచ్చే పంట రుణాల పరిమాణం పెంచుతం. ఏటా, సాగు ఖర్చుకు పంట రుణాలకు ముడిపెట్టి దాని మేరకు రైతులకు రుణాలు అందించే వ్యవస్థ ఏర్పాటు చేస్తం. జిల్లాల వారిగా ఇప్పుడున్న Scale of Finance కమిటీలలో రైతులు, రైతు ప్రతినిధులకు స్థానం కల్పిస్తం.
- తెలంగాణాలో ఆహార పంటలుగా విలసిల్లిన జొన్నలు, సజ్జలు, రాగులు, సామలు మొదలైన చిరు ధాన్య పంటల విస్తీర్ణం పెంచుతం. ఆయా పంటలకు ప్రోత్సాహక చర్యలు చేపడతం.

# రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

- పంటకు తీరని నష్టం చేస్తున్న అడవిపందులు, కోతులు తదితర అటవీ జంతువులను కట్టడి చేసి రైతులను ఆదుకుంటం. పంటలకు రూ. వేల కోట్ల నష్టం చేస్తున్న అడవిపందులను నియంత్రించేందుకు కఠిన విధానాన్ని అమలు చేస్తం.
- ఆహార పంటలు, వాణిజ్య పంటలను కొనుగోలు చేయడానికి రైతుకు అందుబాటులో ఉండే విధముగా కొనుగోలు కేంద్రాల వ్యవస్థ ఏర్పాటు చేస్తం.
- వ్యవసాయ మార్కెట్లో మధ్య దళారీ వ్యవస్థ నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తం.
- ప్రకృతి వైపరీత్యాలవల్ల నష్టపోయిన పంటలకు సర్వేలు చేయించి వెంటనే నష్టపరిహారం రైతులకు అందజేస్తం.
- వన్యప్రాణుల నుండి పంటలను రక్షించుకునే వ్యవస్థ ఏర్పాటు, ముఖ్యంగా పందులు, కోతుల నుండి ఆహార పంటలను కాపాడే వ్యవస్థ ఏర్పాటు చేస్తం.
- హై టెన్షన్ లైన్లలో భూమిని కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర నిర్ధారణ చేసి నష్టపరిహారం అందిస్తం.
- గ్రామస్థాయిలో పంటలను అరబోయడానికి సామూహిక కళ్ళాల ఏర్పాటు చేస్తం.
- రాష్ట్ర స్థాయిలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తం.
- చిన్న, సన్నకారు రైతులకు మినీ ట్రాక్టర్ల పై సబ్సిడీ ఇస్తం.
- రైతులు, రైతు కుటుంబ సభ్యులు తమ వ్యవసాయ విధులలో భాగంగా విద్యుత్, రవాణా, పిడుగులు, క్రిమి సంహారక రసాయనాలు వాడుతూ, విష కాటు మరియు ఇతరత్రా కారణాలతో చనిపోతే, లేదా అనారోగ్యం పాలైతే ప్రభుత్వం వారిని తగిన విధంగా ఆదుకుంటుంది.
- గ్రామస్థాయిలో గాని, క్లస్టర్ స్థాయిలో గాని అవసరమైన గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజిల ఏర్పాటు చేస్తం.
- రాష్ట్రంలో ఏర్పడుతున్న రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు స్వయంగా ఏర్పాటు చేసుకుంటున్న గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ రేట్లపై విద్యుత్ అందిస్తం.
- తెలంగాణాలో సాగునీటి లభ్యత, పరిమితులను బట్టి, మెట్ట పంటలను, మిల్లెట్స్ సాగుకు ప్రోత్సాహం. మిల్లెట్స్ మిషన్ పేరిట ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడతం.
- వ్యవసాయ రంగంలో ఒక ఎడ్యుకేషనల్ టివి చానల్ ఏర్పాటు చేస్తం. మొబైల్ యాప్ తయారు చేసి దాని ద్వారా రైతులకు వ్యవసాయ విజ్ఞానం అందిస్తం.
- తాటి, ఈత, ఖర్జూర, వెదురు చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తం.
- డ్రిప్ ఇరిగేషన్ వాడకం విస్తృతం చేసేలా చర్యలు తీసుకుంటాం.
- వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, ప్రతి ఏడాది సంప్రదింపుల అనంతరం తయారు చేస్తం. ఇందులో పంటలు, పండ్లు, కూరగాయలు, పశువులు, పాడి పంట, చేపలు, తదితర అంశాలు అన్ని జతపరిచే ప్రణాళిక అభివృద్ధి రచన చేస్తం.
- వ్యవసాయ ఆదాయానికి అనుబంధంగా, పాల ఉత్పత్తి పెంచటానికి మేలు రకం, దేశీయ ఆవులు, బర్రెలను రైతులకు సబ్సిడీ మరియు రుణ సదుపాయం ద్వారా అందజేస్తం. మహిళా రైతులకు ప్రాధాన్యత కల్పిస్తం.
- ప్రభుత్వం లాభసాటి ధరకు పాలను సేకరిస్తుంది.
- భూమి కలిగివున్న వృద్ధ రైతు దంపతులకు పింఛన్ సౌకర్యం కల్పిస్తం. ఒంటరి స్త్రీలు, వితంతువులు, స్త్రీల ఆదాయంతో నడుస్తున్న రైతు కుటుంబాలకు కూడా తగిన సంక్షేమ పథకాలు అమలు చేస్తం.
- డైరీ, పందుల పెంపకం, పౌల్ట్రీ, బర్రెల పెంపకం, భూసార పరిరక్షణకు వనములను పెంచుట, చేపల పెంపకాలను కూడా వ్యవసాయానికి సమానంగా ప్రోత్సహిస్తం.
- Crop diversity, crop colonies, food habits, న్యూట్రీషన్, పౌష్టికాహారం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు గ్రామస్థాయి **'వ్యవసాయ విజ్ఞాన విస్తరణ కేంద్రం'** ద్వారా ఏర్పాటుచేస్తం.
- వ్యవసాయ విశ్వవిద్యాలయాలు పటిష్టం చేసి, వాటి అనుబంధ కేంద్రాలు (సాటిలైట్ సెంటర్స్) ప్రతి జిల్లాలో ఏర్పాటుచేస్తం. వాటి ద్వారా పరిశోధనల విస్తరణ జరుపుతం. వ్యవసాయ విస్తరణ అధికారులను (AEO) జిల్లాలవారి సాటిలైట్ సెంటర్స్ కు అనుసంధానం చేస్తం. విస్తరణ అధికారులకు (AEO) ఖచ్చితంగా కేవలం రైతులకు వ్యవసాయ విజ్ఞాన

# రైతులు, వ్యవసాయం, అనుబంధరంగాలు

విస్తరణ కార్యక్రమాలు తప్ప వేరే పనులు అప్పచెప్పం.

- ఉత్తర తెలంగాణా జిల్లాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు, వరంగల్ లేదా జగిత్యాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తం.
- తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని మిర్చీ రైతులమీద మరియు ఇతర చోట్ల ఉద్యమించిన రైతులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేస్తం.
- స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జన్మదినం రోజు రైతు దినోత్సవం ప్రకటించి, ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తం.

## భూముల రికార్డులు, సర్వేలు, హక్కులు

- భూసర్వే చేస్తామని చెప్పి కేవలం భూరికార్డుల ప్రక్షాళన మాత్రమే చేపట్టడంతో కొత్త రకం సమస్యలెన్నో ముందుకు వచ్చాయి. ప్రతి భూయజమానికి తన పట్టాదారు పాసు పుస్తకంలో పొందుపరచిన వివరాల ప్రకారం భూములను గుర్తించి హెచ్చుతగ్గులు లేకుండా శాస్త్రీయంగా కొలతలు నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూముల సర్వే సెటిల్మెంట్ చేయడం జరుగుతుంది. ఇందుకై పారదర్శకతతో కూడిన శాస్త్రీయ విధానాన్ని సర్వే ఆఫ్ ఇండియా లాంటి ప్రభుత్వ సంస్థల నేతృత్వంలో జరుపుతం.
- ల్యాండ్ అకాడమి ఏర్పాటు చేస్తం.
- భూసంబంధిత అంశాలపై నిరంతర విద్య, పరిశోధన కోసం అటవీ హక్కుల చట్టాన్ని (Recognition of Forest Rights Act, 2006) ఖచ్చితంగా అమలు చేస్తం.
- 2013 భూసేకరణ చట్టం పకడ్బందీగా అమలు చేస్తం.
- మిడ్ మానేరు ముంపు బాధితులకు తగు నష్టపరిహారం చెల్లిస్తం.
- తెరాస ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలోతొక్కి దౌర్జన్యంగా చేసిన భూసేకరణ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపిస్తం. బాధిత రైతు కుటుంబాలకు తగు న్యాయం చేస్తం.
- రాష్ట్రంలో టి.ఆర్.యస్. ప్రభుత్వం తెచ్చిన భూ సేకరణ చట్టం 2017 ను (ACT NO. 21/2017) సవరణ చేసి రైతు భూమి హక్కును కాపాడుతం.
- జమాబంది వ్యవస్థ పునరుద్ధరించి, భూతగాదాలు పైసా ఖర్చు కాకుండా తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కరిస్తం. సమగ్ర భూరికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంచుతం.
- భూపరిపాలన బలోపేతం చేస్తం.

## కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వ్యవసాయ అంశాలు

- ప్రస్తుత ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనలో రైతుకు పంట నష్ట పరిహారం వెంటనే అందేలా మార్పులు చేర్పులు చేస్తం. ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుంది.
- పంటల కనీస మద్దతు ధర నిర్ణయించే అధికారం కేంద్రంతో పాటు రాష్ట్రాలకు కూడా ఉండే విధంగా చర్యలు తీసుకుంటం.
- ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయడానికి కేంద్రాన్ని ఒప్పిస్తం. అదే సమయంలో వ్యవసాయ కూలీ కుటుంబాల ప్రయోజనాలు పరిరక్షిస్తం.
- క్రిమి సంహారక రసాయనాల నియంత్రణ చట్టం తీసుకువస్తం.

## పాడి, పశువులు

- ప్రతి రైతుకు ఉచితంగా పశుగ్రాస విత్తనాల పంపిణీ చేస్తం. పశుగ్రాస పంటలను ప్రోత్సహిస్తం.
- వెటర్నరీ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టుల ఖాళీలు TSPSC ద్వారా కాకుండా డిపార్టుమెంటల్ సెలక్షన్ కమిషన్ (DSC) ద్వారా భర్తీ చేస్తం.
- వెటర్నరీ యూనివర్సిటీ మరియు పశుసంవర్ధక శాఖలను అనుసంధాన పరిచి ప్రతి పల్లెలో వెటర్నరీ సర్వీసెస్ ను బలోపేతం చేస్తం. పశు భీమా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది.
- మహిళా పాడి రైతులను ప్రోత్సహించేందుకు పాడి పశువులను మహిళా సంఘాలకు ఉచితంగా పంపిణీ చేసి, పాల ఉత్పత్తిని పెంపొందించి మహిళా పాడి రైతుల అభివృద్ధికి తోడ్పడతం.
- TMR సబ్సిడీ ద్వారా సమీకృత దాన, పెరటి కోళ్లను ఉచితంగా పంపిణీ చేస్తం.
- గ్రామీణ పశుసంవర్ధక కేంద్రాలను పూర్తి స్థాయి పశు వైద్య శాలలుగా మార్చే ప్రతిపాదనను పరిశీలిస్తం.

# 4. యువత, నిరుద్యోగం

- నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని చెల్లిస్తం.

- **DSC** లు రెగ్యులర్ గా నిర్వహిస్తం. డిగ్రీ పర్సెంటేజీ తో నిమిత్తం లేకుండా **B.Ed, D.Ed. TET** అర్హతలున్న వారికి ఋూజ అవకాశం ఇస్తం.

- **U.P.S.C., S.S.C** తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగ వార్షిక కేలండర్ ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, డిపార్ట్మెంటల్ తదితర పోస్టులను భర్తీ చేస్తం.



- **D.S.C**, 1994,1996, 1998 మరియు 2008 నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన డీ.జు.స అభ్యర్థులకు తగు న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకుంటం.

- ప్రభుత్వ శాఖలలో లక్ష ఉద్యోగాలను సంవత్సరం లోపే భర్తీచేస్తం.



# యువత, నిరుద్యోగం

స్వరాష్ట్రమొస్తే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికల వాగ్దానాల్లో చెప్పిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాటలు నిజమని నమ్మిన యువత ఓట్లేసి గద్దెనెక్కిస్తే, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, యువత ఆశలను అడియాశలు చేసిండు. ఒకటి కాదు, రెండు కాదు, నాలుగేళ్లు ఎదురుచూసినా.... ఉద్యోగాలివ్వలేదు. తన ఇంటికి మాత్రం నాలుగు ఉద్యోగాలు తీసుకుని యావత్ తెలంగాణా బిడ్డల నోట్లో మట్టి కొట్టిండు. అధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగమని, లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నో సభల్లో చెప్పిన కేసీఆర్ నాలుక మడత బెట్టి నేనెప్పుడన్నానని..ఉద్యోగాలు గన్నెక్కిడియని అసెంబ్లీ సాక్షిగా దొంగమాటలు మాట్లాడిండు. **"ఓడెక్కే దాకా ఓడ మల్లన్న ఓడెక్కినాక అదేదో మల్లన్న"** అన్నట్లు వ్యవహరించిండు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని తన పాలనలో **"కాంట్రాక్ట్"**, అనే పదం వినిపించకూడదని ఎవరిని పర్మినెంట్ చేయకుండా మోసగించిండు. ఉద్యోగాలివ్వాలని ఉద్యమించిన ఉస్మానియా, కాకతీయ యూనివర్శిటీ బిడ్డలను లాఠీలతో కుళ్ళ బొడిపించిండు. ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలని అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలు నిలదీస్తే ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన డీఎస్సీ వేయం గాక వేయమని అసెంబ్లీ సాక్షిగా ఖరాఖండిగా చెప్పిండు. గడిచిన నాలుగేళ్లగా లోపభూయిష్టంగా టీఎస్ పీఎస్సీ నోటిఫికేషన్ లు విడుదల చేసి, అభ్యర్థులు కోర్టుకు వెళితే తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం ప్రతిపక్షాల మీద బురద జల్లిండు. ఉద్యోగాల కల్పనలో తెలంగాణా రాష్ట్రం దేశంలోనే వెనుకబడిందని, నిరుద్యోగ యువత ఉన్న 3 వ రాష్ట్రంగా గణాంకాలు చెబుతుంటే, అన్నింటా తెలంగాణా నెంబర్ వన్ అంటూ పత్రికలకు ప్రకటనలు ఇచ్చుకున్నడు. స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రయత్నించకుండా, నైపుణ్యాల అభివ ృద్ధి కోసం మంజూరయ్యే స్కిల్ డెవలప్ మెంట్ నిధులను దుర్వినియోగపరిచిండు. అట్టహాసంగాకొత్త జిల్లాలను ఏర్పాటు చేసి ఎక్కడా ఉద్యోగులను నియమించకుండా ఇంచార్జీలతో నెట్టుకొస్తుండు. పరిశ్రమలను ఆహ్వానించి ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సృష్టించే ప్రయత్నం చేయలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ITIR ప్రాజెక్ట్ ను హైదరాబాద్ కు కేటాయిస్తే దాన్ని నిలుపుకోలేక లక్షలాది మంది సాంకేతిక నిరుద్యోగ యువత నోళ్లలో మన్ను గొట్టిండు. కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలను తిప్పి కొట్టి నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కింది పనులన్నీ చేస్తం.

- నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని చెల్లిస్తం.
- 20 వేల పోస్టుల తో మెగా D.S.C ప్రకటిస్తం. పాత పద్ధతిలోనే D.S.C కొనసాగిస్తం.
- U.P.S.C., S.S.C తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగ వార్షిక కేలండర్ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, డిపార్ట్మెంటల్ తదితర పోస్టులను భర్తీ చేస్తం.
- ప్రభుత్వ శాఖలలో లక్ష ఉద్యోగాలను సంవత్సరం లోపే భర్తీచేస్తం.
- DSC లు రెగ్యులగా నిర్వహిస్తం. డిగ్రీ పర్సెంటేజీ తో నిమిత్తం లేకుండా B.Ed, D.Ed. TET అర్హతలున్న వారికి DSCలో అవకాశం ఇస్తం.
- D.S.C, 1994,1996, 1998 మరియు 2008 నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన B.Ed అభ్యర్థులకు తగు న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకుంటం.
- గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే పరిశ్రమలలో 80% స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తం.
- పాఠశాల విద్యకు కీలకమైన MEO నియామకాలు చేపడతం.
- ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయటానికి కావలసిన మెళు కువలతో శిక్షణ యిచ్చి, వ్యవసాయ పనిముట్ల పై రాయితీ కల్పిస్తం. యువతను ఆధునిక వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తం.
- ప్రభుత్వం నుండి రాయితీ పొందుతున్న ప్రైవేటుసంస్థలలో ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు కల్పిస్తం.
- గ్రూప్ 3 మరియు గ్రూప్ 4 ఉద్యోగాలలో ఇంటర్వ్యూ విధానాన్ని కొనసాగించడంపై పునఃసమీక్ష చేస్తం.
- ప్రభుత్వరంగ సంస్థలలో పదవీ విరమణ చేసిన వారికి మళ్ళీ అదనపు బాధ్యతలు ఇవ్వం.
- ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తం.
- ప్రతి జిల్లా కేంద్రంలో పోటీ పరీక్షల తయారీ కోసం అన్ని

# యువత, నిరుద్యోగం

వసతులు (గ్రంథాలయం, కంప్యూటర్స్, ట్రైనింగ్ సిబ్బంది) కలిగిన స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేస్తం.

- నిరుద్యోగులపై భారం పడకుండా T.S.P.S.C. ల పరీక్షల దరఖాస్తు ఫారాల రుసుమును పూర్తిగా తగ్గిస్తం. పరీక్షలు రాయడానికి వెళ్ళే అభ్యర్థులకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తం.
- సొంతగా వ్యాపారం చేయదలచిన యువతకు వారి ప్రతిపాదనలను బట్టి పావలా వడ్డీ ఋణాలు మంజూరు చేస్తం.
- ప్రతి పాఠశాలకు ఒక P.E.T ని నియమిస్తం. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మరియు యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేస్తం.
- రాష్ట్రంలో గ్రంథాలయ సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి, ప్రస్తుత సిబ్బందికి సమాన పనికి సమాన వేతనాలు ఇచ్చేలా చర్యలు చేపడతం.
- ప్రతీ గ్రామంలో మరియు మండలంలో యువజన కేంద్రాల ఏర్పాటును ప్రోత్సహించి వాటిని నెహ్రూ యువజన కేంద్రాలతో అనుసంధాన పరిచి వాటి ద్వారా వ్యక్తిత్వ వికాస శిక్షణ, ఆరోగ్య పరిరక్షణ, యోగా శిక్షణ, జిమ్ ల ఏర్పాటు, కెరీర్ కౌన్సిలింగ్, స్కిల్ బిల్డింగ్, స్వయం ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పిస్తం. యువజన కేంద్రాలలో రిసోర్స్ పర్సన్ గా కార్పొరేటు రంగంలో నిష్ణాతులైన మరియు సుశిక్షితులైన ప్రొఫెషనల్స్ ను వాలంటరీ పద్ధతిలో ఆహ్వానించి వారి ద్వారా అంచలంచెలుగా డిజాస్టర్ మ్యానేజ్మెంట్, చైల్డ్ లేబర్ ఎరాడికేషన్, నాయకత్వ లక్షణాలు, రాజ్యాంగపరమైన హక్కులు, బాధ్యతలపై ఓరియంటేషన్ కల్పిస్తం. భావితరాల నాయకులను తయారు చేస్తం.
- ప్రభుత్వ స్కూళ్ళలో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో మరియు విశ్వవిద్యాలయాలలో ఉన్న అధ్యాపక మరియు అధ్యాపకేతర ఖాళీలను వెంటనే భర్తీ చేస్తం. అంతేకాకుండా ఏ విద్యా సంవత్సరంలో ఏర్పడ్డ ఖాళీలను అదే విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తం.
- ప్రభుత్వ స్కూళ్ళలో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో మరియు విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని అర్హత మేరకు నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేస్తం.
- ప్రజల భాగస్వామ్యంతో, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి అమలు చేయడంలో, నెహ్రూ యువజన కేంద్రాలు కీలకపాత్ర పోషించేలా చర్యలు తీసుకుంటం.
- తెలంగాణాలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా రూపు మాపేందుకు ఒక దీర్ఘకాలిక ప్రణాళికతో **"ఒకేషనల్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ విశ్వవిద్యాలయాన్ని"** ఏర్పరచి దానికి అనుసంధానంగా ప్రతి జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఉచిత మరియు రెసిడెన్షియల్ శిక్షణా కేంద్రాలను నెలకొల్పి, వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో 15 నుండి 20 లక్షల ఉద్యోగ మరియు స్వయం ఉపాధి కల్పిస్తం.
- 6 నెలల నుండి 12 నెలల సర్టిఫికేట్ కోర్సులను నిర్వహిస్తం.
- సుశిక్షితులైన వారందరికీ ఉద్యోగ కల్పనకు ఇండస్ట్రియల్ ఫెయిర్స్ ను నిర్వహిస్తం.
- స్వయం ఉపాధి కోరుకునే వారికి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తం. త్వరితగతిన స్కిల్ సెంటర్లను ప్రారంభించేందుకై మూతపడ్డ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను భాగస్వామ్యం చేసుకుంటం.
- యువజన సంఘాలను మరియు స్వచ్ఛంద సేవా సంస్థలను, అనుభవజ్ఞులైన ప్రైవేటు శిక్షణా కేంద్రాలను కూడా భాగస్వామ్యం చేసుకుంటం.
- ITIR ను ఏర్పాటు చేసి లక్షల మందికి ఉపాధి లభించేలా హైదరాబాదు కేంద్రంగా IT మరియు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేస్తం.

# 5. విద్యారంగం

- అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు ఉండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటం.




- రాష్ట్ర ఖజానాలో 20 శాతం ఆదాయాన్ని విద్య కోసం వెచ్చిస్తం.
- పీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అర్హులైన అన్ని స్థాయి విద్యార్థులందరికీ అమలు చేస్తం. పీజు రీఎంబర్స్ మెంట్ ను ప్రతి సంవత్సరం రెండు వాయిదాలలో చెల్లిస్తం.

# విద్యారంగం

విద్యారంగంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందనే ఆలోచన తెలంగాణా ఉద్యమంలో కీలకమైన అంశం. కారణాలు ఏమైనప్పటికీ, తెలంగాణాలో ఇవాల్టికి కూడా 66 శాతం అక్షరాస్యత ఉండగా అందులో మహిళా అక్షరాస్యత శాతం కేవలం 58 శాతం మాత్రమే. ఏ సమాజమైనా అభివృద్ధి చెందాలంటే విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా రాష్ట్రంలో కేవలం కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చి తద్వారా కమిషన్లు దండుకునే పథకాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి సమాజ, సమగ్ర, దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడే మౌళిక రంగాలను విస్మరించిన్రు. 2014-15 నుండి 2016-17 వరకు పాఠశాల విద్య కోసం రూ.960 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 222 కోట్లు మాత్రమే (అంటే 77 శాతం నిధులను దారి మళ్లించిన్రు) ఖర్చు చేసి పాఠశాల విద్యను నిర్లక్ష్యం చేసిన్రు. అదేవిధంగా 2014 నుండి 2017 వరకు రూ.4,709 కోట్లు కేటాయిస్తే, రూ.3,300 కోట్ల ను మాత్రమే ఖర్చు చేసి దాదాపు 30 శాతం నిధులను దారి మళ్లించిన్రు. ఇకపోతే పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన ఫీరీఇంబర్స్మెంటు పథకాన్ని నీరుగారుస్తూ 2014 నుండి 2018 వరకు రూ.4,495 కోట్లు కేటాయించగా రూ. 2,043 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వాటిలో 40 శాతం నిధులను దారి మళ్లించిన్రు. తెలంగాణా ధనిక రాష్ట్రమని గర్వంగా చెప్పుకున్నప్పటికీ విద్యారంగానికి సరియైన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిన్రు. దేశంలో ఉన్న 19 రాష్ట్రాల బడ్జెట్ లో సగటు కేటాయింపు 16.1 శాతం అయితే తెలంగాణా రాష్ట్రం బడ్జెట్ లో 8 శాతం నిధులు మాత్రమే కేటాయించి విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిన్రు.

ప్రభుత్వం దాదాపు 4,500 స్కూళ్లను అడ్మిషన్లు లేవు అనే నెపంతో మూసివేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ ల సంఖ్య 10 నుంచి 13 శాతం పెరిగింది. ప్రభుత్వ ప్రైమరీ స్కూళ్లలో చేరే విద్యార్థుల సంఖ్య 1.12 (7.65%) లక్షలు పడిపోగా, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య 0.61 లక్షలు (3.67%) పెరిగాయి. 1 నుండి 7వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థులలో 30 శాతం మంది స్కూలు మానేస్తుండగా, ఎస్టీ విద్యార్థులు 50 శాతం మంది మానేస్తున్రు. నాలుగున్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో విద్యా వ్యవస్థ ఛిద్రమైపోయింది. అందుచేత రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రాథమిక లక్ష్యంగా ఈ క్రింది ప్రణాళికను అమలు పరుస్తం.

- రాష్ట్ర ఖజానాలో 20 శాతం ఆదాయాన్ని విద్య కోసం వెచ్చిస్తం.
- మిషన్ 100% లిటరసీ (వంద శాతం అక్షరాస్యత) కోసం పాటుపడతం.
- ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని అర్హులైన అన్ని స్థాయి విద్యార్థులందరికీ అమలు చేస్తం. ఫీజు రీఎంబర్స్ మెంట్ ను ప్రతి సంవత్సరం రెండు వాయిదాలలో చెల్లిస్తం.
- కార్పొరేట్ విద్యా సంస్థలపై తల్లిదండ్రులు, విద్యా శాఖ, రిటైర్డ్ న్యాయవాదులు మరియు పోలీసు అధికారులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు విద్యా నిబంధనల అమలు తీరు, విద్యా ప్రమాణాలు, తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేస్తం.
- అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు (ఉదా: కుర్చీలు, బల్లలు, లైబ్రరీ పుస్తకాలు, కంప్యూటర్ తదితర లేబొరేటరీలు, ఇంటర్నెట్ సదుపాయం, బాత్ రూమ్ లు, కాంపౌండ్ వాల్స్, సురక్షిత మంచి నీటి సదుపాయం, ఆట స్థలాలు) ఉండేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటం.
- విదేశీ విద్య అభ్యసించేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ, ఈబీసీ విద్యార్థులకు ఉచితంగా రూ.25 లక్షల వరకు ఆర్థిక సాయం ఇస్తం.
- ఒకేషనల్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ యూనివర్సిటీద్వారా స్వయం ఉపాధికి తోడ్పడే వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకునేందుకు ప్రోత్సహిస్తం.
- ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలో స్మార్ట్ క్లాస్ రూములను ఏర్పరచి సాటిలైట్ టెక్నాలజీ ద్వారా అత్యాధునిక పద్ధతిలో విద్యను అందిస్తం మరియు నేషనల్ నాలెడ్జ్ నెట్వర్క్ తో అనుసంధానం చేస్తం.
- కార్పొరేట్ మరియు ప్రైవేటు స్కూళ్ళలో మరియు కాలేజీలలో యాజమాన్యాలు చేస్తున్న ఫీ'జులుం' ను నియంత్రించడానికి పేరెంట్స్ కమిటీ మరియు డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేటరీ కమిటీ ని ఏర్పాటు చేస్తం.

# విద్యారంగం

- మార్కెట్ ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ లను పెంచుతం. అర్హులైన ప్రతి విద్యార్థికి స్కాలర్‌షిప్ ఇస్తం.
- విదేశాలలో ఉన్నత విద్య కొరకు తీసుకున్న బ్యాంకు రుణాలపై అర్హులైన విద్యార్థులకు వడ్డీని మాఫీ చేస్తం.
- ప్రత్యేకంగా ప్రొఫెషనల్ విద్య అభ్యసిస్తున్న అర్హులైన వారందరికీ ర్యాంకులతో నిమిత్తం లేకుండా పూర్తిస్థాయి ఫీజులను రీఎంబర్స్ మెంట్ అమలు చేస్తం.
- తెరాస ప్రభుత్వం మూసివేసిన ప్రభుత్వ స్కూళ్లను తిరిగి తెరిపించి అర్ధాంతరంగా చదువు మానేసిన పేద విద్యార్థులందరికీ ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తీసుకొస్తం.
- పాఠశాల విద్యకు కీలకమైన MEO నియామకాలు చేపడతం.
- అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో వైఫై డిజిటల్ బోధనా విధానాన్ని అమలు పరుస్తూ ప్రతి విద్యార్థికి MS-Office మరియు ఇంటర్నెట్ టెక్నాలజీని వాడటంలో శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటం.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన Disabled Childrens Act తప్పనిసరిగా అమలు చేయడానికి కఠిన చర్యలు తీసుకుంటం.
- ప్రైవేటు విద్యాసంస్థలకు గృహాలకు ఇస్తున్న రేట్లకే (Domestic Tariff) విద్యుత్తును ఇస్తం. విద్యాసంస్థల భవనాల క్రమబద్ధీకరణకై చర్యలు చేపడతం.
- తెరాస ప్రభుత్వం ద్వారా అక్రమ అణచివేతకు గురైన విద్యాసంస్థలను ఆదుకుంటం.
- ముస్లిం, క్రిస్టియన్ మరియు లింగ్విస్టిక్ మైనారిటీ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తం.
- ప్రతి పాఠశాలకు ఒక P.E.T ని నియమిస్తం, ప్రతి పాఠశాలలో వ్యాయామ విద్యతో పాటు యోగా ను కూడా ప్రవేశ పెడతం.
- చట్ట ప్రకారం ఇతర రాష్ట్రాలలో UGC ద్వారా అనుమతి పొందిన విద్యాసంస్థలు, ఇతర రాష్ట్రంలో స్టడీ సెంటర్ లు నడపడానికి వీలులేదు. అటువంటి వాటిని కట్టడి చేస్తం.
- అంతేకాకుండా GHMC లైబ్రరీ సెస్ పేరిట ప్రజల ముక్కు పిండి మరీ వసూలు చేసిన నగదు మొత్తాన్ని రూ. 1,110 కోట్లను తెరాస ప్రభుత్వం అక్రమంగా దారి మళ్లించింది. అట్టి నగదును ఖచ్చితంగా కొత్త గ్రంథాలయాల ఏర్పాటు, పాత గ్రంథాలయాల అభివృద్ధికోసం వినియోగిస్తం.
- రాష్ట్రంలో గ్రంథాలయ సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి, ప్రస్తుత సిబ్బందికి సమాన పనికి సమాన వేతనాలు ఇచ్చేలా చర్యలు చేపడతం. ప్రతి గ్రంథాలయంలో బాత్ రూమ్ లు, ఫర్నీచర్, కంప్యూటర్ మరియు డిజిటల్ లైబ్రరీ సదుపాయం, ఉచిత వైఫై ఏర్పాటు చేస్తం.
- విద్యా బడ్జెట్ లో తగిన నిధులను గ్రంథాలయాల నిర్వహణ, అభివృద్ధికై కేటాయిస్తం.
- ప్రతి పాఠశాలకు ఒక P.E.T ని నియమిస్తం, ప్రతి పాఠశాలలో వ్యాయామ విద్యతో పాటు యోగా ను కూడా ప్రవేశ పెడతం.
- ప్రతి గ్రామంలో మరియు ప్రతి పట్టణంలోని ప్రతి వార్డులో మరియు ప్రతి బస్తీలో యువజన సంఘాల భాగస్వామ్యంతో ప్రభుత్వ గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తం.
- ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ మరియు కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సానుకూల ద ృక్పథం పెంపొందించే విధంగా సైకాలజీ విద్యను తప్పనిసరి చేస్తం. అంతేకాకుండా శారీరక దారుఢ్యాన్ని మరియు మానసిక పరిపుష్టత పెంపొందించే విధంగా యోగా మరియు మెడిటేషన్ లో ప్రతి విద్యార్థికి శిక్షణ అందిస్తం.
- ప్రతి జిల్లా కేంద్రంలో పోటీ పరీక్షల తయారీ కోసం అన్ని వసతులు (గ్రంథాలయం, కంప్యూటర్స్, ట్రైనింగ్ సిబ్బంది) కలిగిన స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేస్తం.
- సాక్షర భారత్, సర్వశిక్షా అభియాన్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయుటకు సానుకూలంగా పరిశీలిస్తం.
- ప్రైవేటు స్కూళ్లలో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో, మరియు వృత్తి విద్యా కళాశాలలలో పని చేస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఉద్యోగ గుర్తింపు కార్డులు, 12 నెలల వేతనం, ఉద్యోగ భద్రత, PF, గ్రాట్యుటీ, రూ. 5 లక్షల ఆరోగ్య భీమాతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించేలా చట్టం చేస్తం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం

# విద్యారంగం

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బందికి ఖచ్చితంగా సెలవు దినాలు అమలు చేస్తం.

- రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిన బడ్జెట్ మరియు సిబ్బందిని నియమిస్తం. కొత్త ప్రైవేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పకుండా చర్యలు తీసుకుంటం.

## ప్రాథమిక విద్యారంగం

- ప్రభుత్వ స్కూళ్లకు వెళ్ళే విద్యార్థులకు రూ.300 నుండి 500 వరకు స్కాలర్ షిప్ ఇస్తం.
- విద్యా హక్కు చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తం. ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీలను ఏర్పరచి ఆయా స్కూళ్ల పని తీరును, విద్యా ప్రమాణాలను, ఫీజు నిబంధనలను పర్యవేక్షించేందుకు చర్యలు చేపడతం. ప్రైవేటు మరియు కార్పొరేటు స్కూళ్లలో విద్యా హక్కు చట్ట ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తం.
- తెలంగాణా సర్వ శిక్షా అభియాన్ లో దివ్యాంగుల విద్యా అభివృద్ధి కోసం పనిచేస్తున్న భవిత సెంటర్లను, ప్రత్యేక గురుకులాలుగా మారుస్తూ వాటిలో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తం.
- ఆడపిల్లల ఆత్మరక్షణకై కరాటే, తైక్వాండో లాంటి క్రీడలలో ప్రావీణ్యం పొందేలా చర్యలు తీసుకుంటం.
- ఆడపిల్లలకు స్కూళ్లలో ఉచితంగా సానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేస్తం.
- తెలంగాణాలో మరో మూడు సైనిక స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తం.
- పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల స్థితిగతులను మెరుగుపరచడానికి నిర్దిష్టమైన చర్యలు చేపడతం. ప్రతి విద్యార్థికి చదువుకోవడానికి కుర్చీ మరియు టేబుల్, పడుకోవడానికి మంచం, పౌష్టికాహారం, సురక్షిత మంచి నీరు, పరిశుభ్రమైన స్నానపు గదులు మరియు బాత్ రూమ్ లు ఏర్పాటు చేస్తం. అంతేకాక, ప్రతి హాస్టల్లో కంప్యూటర్ సెంటర్ ను, టీవీ హాల్ ను, దిన పత్రికలను, గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తం. వ్యక్తిత్వ వికాసం, శారీరక ధారుఢ్యం కోసం శిక్షణ కల్పిస్తం. విద్యార్థులకిచ్చే దినసరి ఖర్చుల మొత్తాన్ని పెరిగిన అవసరాలకు అనుగుణంగా పెంచుతం.
- అర్ధాంతరంగా చదువు మానేసిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా ఓపెన్ పరీక్షా విధానం ద్వారా నేరుగా పదో తరగతి పరీక్షలు రాసేందుకు ప్రోత్సహిస్తం.
- డ్రాప్ ఔట్స్ కారణాలను పరిశీలించి డ్రాప్ ఔట్స్ నివారణకు నిర్దిష్ట చర్యలు తీసుకుంటం.
- సంవత్సరాల తరబడి విద్యావాలంటీర్లుగా పనిచేస్తూ కనీస విద్యార్హత, ప్రతిభా పాటవాలున్న వారికి DSC నియామకాల్లో తగిన ప్రాధాన్యత కల్పిస్తం.
- విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్, యూనిఫాం తో పాటు నాలుగు జతల బూట్లు ఇస్తం. మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం అల్పాహారం, సాయంత్రం ఉపాహారం, పాలు ఇచ్చి హోంవర్క్ చేయించి ఇంటికి పంపుతం.
- UPA ప్రభుత్వంలో చేపట్టిన మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా బాలికల పాఠశాల వ్యవస్థను పటిష్టం చేస్తం.

## ఇంటర్మీడియట్, సాంకేతిక మరియు ఉన్నత విద్యారంగం

- బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మరియు SSC బోర్డు నియమ నిబంధనలను ఉల్లంఘించి పౌల్ట్రీ ఫాంలను తలపించే విధంగా విద్యాసంస్థలు నిర్వహిస్తూ, ఇష్టారాజ్యంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలకు ఆయా విద్యాసంస్థలు కట్టుబడే విధంగా కఠిన చర్యలు తీసుకుంటం.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తం.
- విద్యతో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వొకేషనల్ కోర్సులను డిగ్రీ స్థాయిలో కూడా ప్రారంభిస్తం.
- ప్రస్తుతం ఉన్న ITI లను ఇండస్ట్రియల్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలుగా (ITSDC) మార్పు చేసి వాటిని "ఒకేషనల్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ యూనివర్సిటీ" కి అనుసందానం చేస్తం.

# విద్యారంగం

- ప్రతి నియోజకవర్గంలో ITI లు మరియు పాలిటెక్నిక్ కళాశాలలు స్థాపించి పరిశ్రమల అవసరాలకు తగిన కోర్సులను నిర్వహిస్తం. అంతేకాక ITI, పాలిటెక్నిక్ మరియు స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిరుద్యోగ యువతకు నాణ్యమైన వృత్తిపరమైన నైపుణ్యాన్ని (Skill building) అందిస్తం. విద్యార్థులకు సత్వర ఉపాధి అవకాశాలను కల్పిస్తం.
- నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలో మరో రెండు IIITలు ఏర్పాటు చేస్తం.
- రాష్ట్ర స్థాయిలో మహిళా విశ్వవిద్యాలయం, ఆదివాసీ విశ్వవిద్యాలయం మరియు మైనింగ్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తం. విశ్వవిద్యాలయాలకు ఇచ్చే బ్లాక్ గ్రాంటులను 15 శాతం చొప్పున పెంచి ప్రైవేటు విశ్వవిద్యాలయ చట్టాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేస్తం.
- అన్ని విశ్వవిద్యాలయాలకు పాలక మండలి నియామకాలు జరిపి తాత్సారం లేకుండా ఉపకులపతుల (వైస్ ఛాన్సలర్స్) ను నియమిస్తం.
- రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల భూములతో పాటు, కళాశాలల మరియు పాఠశాలల భూములు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు చేపడతం.
- అన్ని విశ్వవిద్యాలయాలలో మరియు డిగ్రీ కళాశాలలో JM. లింగ్దో కమిటీ సిఫారసులకు అనుగుణంగా విద్యార్థి సంఘాలకు ప్రతి సంవత్సరం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తం.
- అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తం.
- ఎయిడెడ్ కళాశాలల గ్రాంటును పునరుద్దరిస్తూ ఆయా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ సంస్థలలో మాదిరిగా సమాన పనికి సమాన వేతనాన్ని కల్పిస్తం.
- వివిధ విద్యాసంస్థలలో సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సుల నిమిత్తం అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిగా పనిచేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనాన్ని కల్పిస్తూ, ఉద్యోగ భద్రత, చట్టపరమైన కనీస హక్కుల పరిరక్షణ కల్పిస్తం.
- ప్రతి జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాలను, మరియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తం.

# 6. వైద్యరంగం



- ప్రతి మండలానికి 20-30 పడకల ఆసుపత్రులను నిర్మిస్తం.




- ఆరోగ్య శ్రీ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు రూ.5 లక్షల వరకు వర్తింపు.

# వైద్యరంగం

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించటం నాణ్యమైన వైద్య సేవలందించడం ప్రభుత్వ కనీస ధర్మం. కానీ దురదృష్టవశాత్తూ వైద్యరంగం ప్రైవేటు యాజమాన్యాల చేతుల్లోకి వెళ్ళింది. తద్వారా వైద్యరంగం పెట్టుబడి వ్యాపారంగా మారి అడ్డూఅదుపూ లేని దోపిడీ వ్యవస్థగా మారింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కేసీఆర్ పాలనలో కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్లుగా ప్రభుత్వ వైద్యం భ్రష్టు పట్టిపోయింది. ప్రముఖ ఆసుపత్రిగా పేరొందిన గాంధీ ఆసుపత్రిలో ఒకే రోజు 20 మందికి పైగా పేషెంట్లు చనిపోయారంటే, వైద్యరంగ పతనావస్థకు నిదర్శనం. ఉస్మానియా, నిమ్స్, నీలోఫర్ లాంటి ఆసుపత్రుల్లో కూడా క్వాలిఫైడ్ స్పెషలిస్టు డాక్టర్లు లేక, కేవలం 50 శాతం మంది నర్సింగ్ సిబ్బంది తో అరకొర వైద్య సదుపాయాలను అందిస్తున్నరు. 2014 ఎన్నికల కాలంలో కేసీఆర్ ప్రతి జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నలుగురు డాక్టర్లతో మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రులు, ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఏరియా ఆసుపత్రులు నిర్మిస్తామని శుష్క వాగ్దానాలు చేసి ఓట్లు దండుకున్నరు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 108, 104 పథకాలను నిర్వీర్యం చేసిన్రు. ఆ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందిని నానా ఇబ్బందులకు గురి చేసిన్రు. ఎక్కడ ఆక్సిడెంట్ జరిగితే అక్కడ కుయ్ కుయ్ మంటూ వచ్చి బాధితులకు ప్రాణ రక్షణ కల్పించిన 108 అంబులెన్సులను మెకానిక్ గ్యారేజీలకే పరిమితం చేసిన్రు. గిరిజన ప్రాంతాలలో హెలికాప్టర్ అంబులెన్స్ ప్రవేశపెడతానని తద్వారా అత్యవసర వైద్య సేవలు అందిస్తానని నమ్మబలికి మోసం చేసిన్రు.

2014 నుండి 2018 వరకు రూ.20,884 కోట్లు కేటాయించి, కేవలం రూ.13,463 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి దాదాపు 36 శాతం నిధులను పక్కదారి పట్టించి వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేసిన్రు. తెలంగాణా ఉద్యమ కాలంలో అత్యంత కీలక పాత్ర పోషించిన డాక్టర్లను, నర్సులను విస్మరించి వారి కనీస హక్కులను కాలరాస్తూ వైద్య రంగాన్ని తెరాస ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. నాణ్యమైన వైద్య సేవలందిస్తూ, తెరాస ప్రభుత్వ హయాంలో నెలకొన్న దుర్భర పరిస్థితుల్లో నుండి ప్రజలను రక్షించేందుకు రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్రమైన వైద్య విధానాన్ని రూపొందించి ఈ క్రింది ప్రణాళికను అమలు చేస్తుంది.

- ఆరోగ్య శ్రీ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు రూ.5 లక్షల వరకు వర్తింపు.
- ప్రతి మండలానికి 20-30 పడకల ఆసుపత్రులను నిర్మిస్తం.
- ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తం.
- ప్రతి జిల్లాలో నిమ్స్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తం.
- ఎర్రగడ్డలో ఉన్న చెస్ట్ హాస్పిటల్ పరిధిలో అధునాతనమైన వెయ్యి పడకల మెడికల్ కాలేజీని నిర్మిస్తం.
- ఆరోగ్యశ్రీ ని పథకాన్ని పునఃసమీక్షించి, అర్హులైన పేదలకు మరింత మెరుగైన సేవలు అందిస్తం.
- ఉస్మానియా ఆసుపత్రి పక్కనే ఉన్న 12 ఎకరాల స్థలంలో కొత్త బిల్డింగులు కడతం. నిజాం వారసత్వ సంపదైన ఉస్మానియా ఆసుపత్రి బిల్డింగ్ ను కాపాడుకుంటం.
- హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఎమర్జెన్సీ ట్రౌమా సెంటర్స్ ను ఏర్పాటు చేస్తం. వాటిలో CT స్కాన్ MRI వంటి సర్వీసులు ఉండేలా చర్యలు తీసుకుంటం.
- పెండింగ్ లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లిస్తం.
- 108/104 సర్వీసులను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా సమర్థవంతంగా నిర్వహిస్తం. అంబులెన్సులలో తప్పనిసరిగా క్వాలిఫైడ్ డాక్టర్లను నియమిస్తం. 108/104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తం. అర్హులైన వారిని రెగ్యులరైజ్ చేస్తం.
- నిలోఫర్ లాంటి ప్రసూతి మరియు పిల్లల దవాఖానాలు ప్రతీ నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటుచేస్తం. వాటిలో అర్హులైన గైనకాలజిస్ట్, పీడియాట్రీషియన్, మత్తు డాక్టర్లను మరియు నర్సింగ్ సిబ్బందిని నియమిస్తం.
- ESI హాస్పిటల్స్ పటిష్ట పరిచి అసంఘటిత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తం.
- ప్రస్తుత మంజూరైన సెమీ అటానమస్ వైద్య టీచింగ్ కాలేజీలను (మహబూబ్ నగర్, సిద్ధిపేట, నల్గొండ, సూర్యాపేట్, ఆదిలాబాద్) ప్రభుత్వ కాలేజీలుగా మారుస్తం.
- ఆరోగ్య రంగం ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ రంగంలోని ఆస్పత్రులకు అధిక నిధులు కేటాయించి బలోపేతం చేసేందుకు కృషి చేస్తం.

# వైద్యరంగం

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన తెలంగాణా స్టేట్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TSMIDC) ను రద్దు చేస్తూ ఆయా వైద్యశాలల సూపరింటెండెంట్స్ కు TSMIDC అధికారాలను బదలాయిస్తం.
- వైద్యశాలల పనితీరుపై మరియు వైద్య విభాగాలలో అవినీతిని అరికట్టేందుకు మెడికల్ విజిలెన్స్ ను ఏర్పాటు చేస్తం.
- సియాటికా వెన్నెముక బాధితులను ఆదుకుంటాం. వారికి ఆర్థిక సహాయం, బ్యాటరీ వీల్ చెయిర్స్, ట్రై సైకిల్స్ ఇస్తం. ఫిజియో తెరఫి ట్రీట్మెంట్ ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకువస్తం.
- గ్రామీణ పిల్లలకి, గర్భిణీ స్త్రీలకి పౌష్టికాహారం అందించే ఏర్పాటు చేస్తం.
- ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ డెంటల్ హాస్పిటల్ ను నెలకొల్పి ప్రభుత్వ డెంటల్ డాక్టర్ల ఉద్యోగాలను భర్తీ చేస్తం. ప్రైవేటు డెంటల్ హాస్పిటల్స్ కు ట్రేడ్ లైసెన్స్ రుసుమును రద్దు చేస్తం. డెంటల్ ప్రభుత్వ ఉద్యోగాలను పెంచుతం. దంత చికిత్స వైద్యం చిన్న క్లినిక్స్ లో కూడా ఆరోగ్య శ్రీ ద్వారా వర్తింపజేస్తం.
- డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎద్యుకేషన్ (డెంటల్) ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తం.
- RMP, PMP డాక్టర్స్ కు ప్రాథమిక చికిత్స (FIRSTAID) చేయడానికి అర్హులైన వారికి 3 నెలల వొకేషనల్ లేదా ఇంటర్న్ షిప్ ద్వారా శిక్షణ ఇస్తూ శిక్షణ కాలంలో నెలకు రూ.3 వేల చొప్పున honorarium ఇస్తం. తదనంతరం ప్రతి సంవత్సరం RMP, PMP ఆధునిక వైద్య విధానాలపై అవగాహనా సదస్సులను నిర్వహిస్తం.
- గిరిజన ప్రాంతాలలో, తండాలలో PHC వైద్య సదు-పాయాలను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటం.
- కిడ్నీ పేషెంట్స్ కు ఆరోగ్యశ్రీద్వారా డయాలసిస్ సెంటర్లలో సింగిల్ యూజ్ క్యాతటర్ వాడతం. అదే విధంగా డయాలసిస్ సెంటర్లలో విశ్రాంతి తీసుకునే అవకాశం కల్పిస్తం. అంతే కాక, అక్యూట్ మరియు క్రానిక్ రోగులకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరలకే మందులను అందజేస్తం. ప్రతీ డయాలసిస్ సెంటర్ లో నెఫ్రాలజి స్పెషలిస్ట్ డాక్టర్లను నియమిస్తం.
- తెలంగాణా వ్యాప్తంగా అనేక వైద్యశాలలలో ఉన్న డాక్టర్లు మరియు పారా మెడికల్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడం కోసం స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను చేపడతం.
- సివిల్ అసిస్టెంట్ సర్జన్ లేదా అసిస్టెంట్ ప్రొఫెసర్ హోదాలో కొత్తగా నియమింపబడే డాక్టర్లకు కనీస జీతం నెలకు రూ.లక్షా యాభై వేలు ఇవ్వాలనే ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తం. అదే విధంగా అన్ని టీచింగ్ హాస్పిటల్లలో సూపర్ స్పెషలిటి సర్వీసులను అందరికీ అందుబాటులో ఉండే విధంగా నెలకు రూ.2 లక్షల కనీస జీతం ఇస్తూ ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటం.
- డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ స్టాఫ్ ను, క్లాస్ - 4 స్టాఫ్ ను MCI నార్మ్స్ ప్రకారం నియమిస్తం.
- నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ప్రతీ ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన నర్సింగ్ సిబ్బందిని రిక్రూట్ చేసి, సీనియారిటీ మేరకు అర్హులైన నర్సింగ్ సిబ్బందికి అసిస్టెంట్ డాక్టర్స్ హోదాను కల్పిస్తం.
- కేన్సర్, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ లాంటి జీవన శైలి వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడానికి “స్పెషల్ డ్రైవ్”లు ఏర్పాటు చేస్తం.
- వరంగల్ లో ప్రభుత్వ కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తం.
- రెండు పెద్ద మానసిక వికలాంగుల దవాఖానాలు ఏర్పాటుచేస్తం.
- ప్రతి జిల్లాకు ఒక **“24 గంటలు”** (అన్ని వేళలా) రక్త పరీక్ష, అల్ట్రా సౌండ్ పరీక్షలు నిర్వహించేలా డయాగ్నొస్టిక్ క్లినిక్ లు ఏర్పాటు చేస్తం. దాంతో పాటు బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేసి వాటిలో నాణ్యమైన సేవలు అందించేలా మూడు షిఫ్టులలో పని చేసేందుకై తగిన సిబ్బందిని నియమిస్తం.
- ఔట్సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేస్తూ నిబంధనలకు అనుగుణంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తం. ఉద్యోగస్థులకు సుప్రీం కోర్టుతీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనాన్ని వర్తింపచేస్తం.
- ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేస్తున్న తెలంగాణా నర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ సమాన పనికి, సమాన వేతనాన్ని కల్పిస్తం.

# వైద్యరంగం

- తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్ అసోసియేషన్ కు 750 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించదానికి చర్యలు తీసుకుంటం.
- ప్రైవేటు ఫార్మసీ ఉద్యోగులకు ESI, PF సౌకర్యాలు కల్పించే చర్యలు తీసుకుంటం.
- ఆరోగ్య వైద్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను నిబంధనల ప్రకారం వారి విద్యార్హతలలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రెగ్యులరైజ్ చేస్తం.
- డాక్టర్ల రిటైర్మెంట్ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న డాక్టర్లకు ప్రమోషన్లు ఇస్తం.
- అన్ని ఆసుపత్రులలో రోగి మెడికల్ రికార్డు మాన్యువల్ (manual) గా చేయకుండా మొత్తం రోగి రికార్డు ఎలక్ట్రానిక్ / కంప్యూటరైజ్డ్ విధానం తెచ్చి అమలు చేస్తం.
- ఆసుపత్రులలో మరమ్మతులు లేక చాలా చోట్ల వైద్య పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి, ప్రతి టీచింగ్ హాస్పిటల్లో Biomedical Engineer ఉద్యోగులను ఏర్పాటు చేస్తం.
- ప్రతి స్కూల్ లో వారానికి 5 రోజులు బాలబాలికలకు పాలు ఉచితంగా పంపిణీ చేయబడును. రైట్ టూ హెల్త్ అమలు చేస్తం.
- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విధిగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు తగు పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్య సలహాలు అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తం.
- ఐరన్ మరియు పౌష్టికాహార లోపం ఉన్న గర్భిణీ స్త్రీలకు, బాలికలకు MILLET ఆధారిత PRE-COOCKED పొట్లాలు మరియు ఇతర విటమిన్ మందులు ప్రైమరీ హెల్త్ సెంటర్ల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తం.
- ఆయుర్వేద, యునాని మరియు హోమియో వైద్యశాలలను ప్రోత్సహిస్తం.
- సుప్రీం కోర్టు తీర్పులకనుగుణంగా ప్రభుత్వం కేటాయించిన భూములలో నిర్మింపబడిన ప్రైవేటు ఆసుపత్రులలో 25 శాతం పేదలకు ఔట్ పేషెంట్ (OPD) ట్రీట్మెంట్ మరియు 10 శాతం మంది పేదలకు ఇన్-పేషెంట్ (IPD) ట్రీట్మెంట్ ఉచితంగా అందజేసే విధంగా కఠిన చర్యలు చేపడతం.
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలకు ఏర్పాట్లు చేస్తం.
- పాము, తేలు, కుక్క కాటుకు మందులు ప్రతి పల్లెలో అందుబాటులో ఉంచుతం.

# 7. గృహనిర్మాణం




- అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తం.

- సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం **SC, ST** లకు రూ.6 లక్షలు ఇస్తం

# గృహనిర్మాణం

కూడు, గూడు, గుడ్డ ప్రతి ఒక్కరికి కల్పించాలన్న సదుద్దేశ్యంతో **"గరీబీ హటావో"** నినాదాన్నిచ్చి దేశ ప్రజలందరి హితమే తమ మతమని భావించిన తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టినం. 2007 నుంచి 2014 వరకు దాదాపు 19,14,535 ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడింది. కాని దాదాపు 3,36,498 ఇండ్లకు కేవలం రూ. 2 వేల కోట్ల రూపాయల బిల్లులు మంజూరు చేయకుండా కేసీఆర్ పేద ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిండు. ఏళ్లుగా పేదప్రజలు నివసిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసి, డబ్బాలాంటి ఇళ్లలో అల్లుడొస్తే ఏడ పంటడని, మేకలు, కోళ్లు ఎక్కడ కట్టేయాలని ఎద్దేవా చేసిండు. డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టిస్తానని మోస పూరిత ప్రకటన చేసిసమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం 22 లక్షల మంది డబుల్ బెడ్రూం ఇళ్లకు బడుగు బలహీన వర్గాల ప్రజలున్నారని లెక్కతీసి వారంతా అర్హులేనని ప్రకటించిండు. గడిచిన నాలుగేళ్లలో కేవలం 4624 ఇళ్లు మాత్రమే కట్టించిండు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట అమాయక ప్రజలందరి ని మభ్యపెట్టి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన కేసీఆర్ మోసాలకు తెరదించేద్దాం. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్న నినాదాన్ని నిజం చేసి, ఇందిరమ్మ ఇళ్లను మరింత పటిష్టంగా నిర్మించుకుందం. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందం.

- అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తం.
- సొంత స్థలం ఉంటే కొత్త ఇంటి నిర్మాణం కోసం SC, ST లకు రూ. 6 లక్షలు ఇస్తం.
- ఇందిరమ్మ ఇళ్ల పాత బకాయిలు వెంటనే చెల్లిస్తం.
- పాత ఇందిరమ్మ ఇళ్లకు అదనపు గది మరియు ఇతర సౌకర్యాల కోసం రూ. 2 లక్షల నగదు అందిస్తం.
- ఇందిరమ్మ సిమెంట్ సప్లై స్కీం కింద పేద మరియు మధ్య తరగతి వర్గాలకు గృహనిర్మాణం కోసం సిమెంటును సబ్సిడీ ధరలో ఇస్తం.
- నిర్మాణానికి భారంగా మారుతున్న సిమెంటు మరియు స్టీల్ ధరలను నియంత్రిస్తం.

# 8. దళితుల సంక్షేమం



1.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తం.
2.ఎస్సీ వర్గీకరణ కోసం అవసరమైన చర్యలు తీసుకునేలా కేంద్రం పై ఒత్తిడి తెస్తం.
3.50 సంవత్సరాలు నిండిన డప్పు వృత్తి దారులకు నెలకు రూ.2 వేల పెన్షన్ చెల్లిస్తం.
4.ఎస్సీల్లోనిఅన్నివర్గాలకు న్యాయం కోసం మూడు ప్రత్యేక కార్పోరేషన్ లు ఏర్పాటు చేస్తం.
5.ఎస్సీ వర్గాల్లో విద్యావ్యాప్తికోసంఅంగన్ వాడి కేంద్రాలు ఏర్పాటు చేస్తం.

# దళితుల సంక్షేమం

సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 14 లక్షల ఎస్సీ కుటుంబాలు ఉంటే అందులో 10 లక్షల కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్నరు. వారిలో దాదాపు 4 లక్షల కుటుంబాలకు సెంటు భూమి కూడా లేదు మరియు నాలుగు లక్షల కుటుంబాలకు 3 ఎకరాల లోపు భూమి మాత్రమే ఉంది. అదేవిధంగా విద్య, ఉపాధి అవకాశాలు లేక వ్యవసాయ భూమి కూడా లేకుండా అనేక అసమానతలు పెరిగి దళితులు ఇంకా కడు పేదరికంలో బతుకుతున్నరు. CAG రిపోర్ట్ ప్రకారంగా దాదాపు 30 శాతం విద్యార్థులు 1 వ తరగతి నుండి 8వ తరగతి వరకు అర్ధాంతరంగా విద్యను మానివేసిన్రు. యువతకు నైపుణ్యం లేక ఉపాధి కరువై దినసరి కూలీలుగా మారుతున్నరు.

అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని సామాజిక, ఆర్థిక, రాజకీయ అస్తిత్వం కాపాడబడుతుందని విశ్వసించిన దళితులకు కేసీఆర్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది. తాను కాపలా కుక్కలా ఉంటానని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి దళితుడే అవుతాడని వాగ్దానం చేసిన కేసీఆర్ దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా తానే ముఖ్యమంత్రి పదవిని చేపట్టిండు. అష్టకష్టాలు పడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను తుంగలో తొక్కి నిధులను దారి మళ్లించిండు. ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్ల చొప్పున రూ.50 వేల కోట్లు ఐదు సంవత్సరాల కాలంలో ఖర్చు చేసి దళితుల అభ్యున్నతికి తోడ్పడతారని చెప్పిన పెద్దమనిషి, 2014 నుండి 2018 వరకు కేవలం రూ.40,527 కోట్లు కేటాయించి, కేవలం రూ.19 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి 53 శాతం నిధులను దారి మళ్ళించి దళితుల నోళ్ళలో మన్ను కొట్టిండు. అదేవిధంగా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఎస్సీ సంక్షేమం కొరకురూ.26,033 కోట్లు కేటాయించి, రూ.11,799 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 54 శాతం నిధులను పక్కదారి పట్టించిండ్రు. లక్షల మంది దళితులు 3 ఎకరాల భూమి ఇస్తామంటే నమ్మి ఓట్లేస్తే వాళ్ళ ఆశలు అడియాసలు చేసే విధంగా కేవలం 12 వేల పైచిలుకు కుటుంబాలకు మాత్రమే భూపంపిణీ చేసి అందులో 2,866 మందికి మాత్రం భూరిజిస్ట్రేషన్ పూర్తి చేసిన్రు. తాను ఉండడానికి రూ.3 వందల కోట్ల తో గోల్కొండ కోటను తలపించేలా ప్రగతి భవన్ ను కట్టుకున్నాడు గానీ వంద ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి కేసీఆర్ కు మనసు అంగీకరించలేదు. కేసీఆర్ తనయుడు కేటీఆర్ నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అడ్డుకున్న పాపానికి దళితులపై తప్పుడు కేసులు పెట్టి చిత్ర హింసల పాలు చేసిండు. విచ్చలవిడిగా దళిత మహిళలపైన అత్యాచారాలు, దళిత యువకుల పైన కుల దురహంకార దాడులు, ఆఖరికి కులాంతర వివాహాలు చేసుకున్న పాపానికి నడి రోడ్డు మీద దళిత యువకులను నరికి చంపుతున్న పరిస్థితి.

సామాజిక న్యాయాన్ని అమలు చేయాలనే బలమైన సంకల్పం ఉన్న శ్రీ రాహుల్ గాంధీగారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ డా. బీఆర్ అంబేద్కర్, శ్రీ బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను పాటిస్తూ, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతుంది. దళితుల అభ్యున్నతి కొరకు విద్య, ఉద్యోగం, ఉపాధి, వైద్యం, సామాజిక భద్రత తో పాటు వారి సామాజిక రాజకీయ అస్తిత్వం కాపాడేందుకు రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ క్రింది ప్రణాళికను అమలు చేస్తుంది.

- అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో వర్గీకరణను త్వరితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటం.
- ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు దామాషా పద్ధతి ప్రకారం సమన్యాయం జరగడం కోసం ఎస్సీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 3 ప్రత్యేక కార్పొరేషన్లు, ఒకటి మాదిగల కోసం, రెండోది మాలలు, మూడోది ఉపకులాల కోసం ఏర్పాటు చేస్తం.
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి కావాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమిస్తం. పథకాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వ అదనపు యంత్రాంగాన్ని తయారు చేస్తం.
- తెలంగాణాలో పెరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తం. పెండింగ్ లో ఉన్న కేసులను విచారించడానికి అన్ని జిల్లాలలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తం.
- అర్హులైన ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తం.
- 50 సంవత్సరాలు నిండిన డప్పు వృత్తి దారులకు నెలకు రూ.2 వేల పెన్షన్ ఇస్తం.
- ఎస్సీల లోని కులాల వారి జనాభా, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల పైన సమగ్రంగా శాస్త్రీయ పద్ధతిలో

# దళితుల సంక్షేమం

సాధికారిత కమిటీ ద్వారా అధ్యయనం చేస్తం. కమిటీ నివేదిక ఆధారంగా పైన పేర్కొన్న కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు మరియు అవసరమైన అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తం.

- రాష్ట్ర ఎస్సీ మరియు ఎస్టీ కమిషన్ల కు పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులుగా రాజకీయ నిరుద్యోగులను నియమించకుండా చట్టాలపై అవగాహన కలిగిన న్యాయనిపుణులను స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలను నియమించడానికి చర్యలు తీసుకుంటం.
- మాదాసి కురువ / మాదారి కురువలకు కుల ధృవీకరణ పత్రాల జారీలో గత ప్రభుత్వాలు చేసిన తప్పును సరిదిద్ది జాతీయ ఎస్సీ కమిషన్ సిఫారసుల ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తం.
- దళిత గ్రాడ్యుయేట్ / ప్రొఫెషనల్ కోర్సులు చదివిన నిరుద్యోగులకు రూ.10 లక్షల వరకు 80% శాతం సబ్సిడీ తో రుణాలు ఇస్తం.
- గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయ భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేస్తం. దీనికి ఇందిరా జల ప్రభ పథకాన్ని అనుసంధానిస్తం.
- GHMCలో సఫాయి, కర్మచారీలుగా పనిచేస్తున్న వాల్మీకీ మెహ తర్ ఉద్యోగస్థులకు సమాన పనికి సమాన వేతనం అందిస్తం.
- ప్రతి దళితవాడలో ప్రతి 20 మంది పిల్లల కు ఒక అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేస్తం.
- దళిత విద్యార్థులు అర్ధాంతరంగా విద్యను మానేస్తున్న కారణాలను అధ్యయనం చేసి డ్రాపవుట్స్ నివారణకు నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటాం. దళిత విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు జరిగేలా ప్రైవేటు పాఠశాలల్లో చట్ట ప్రకారం రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
- అర్హులైన దళిత కాంట్రాక్టర్లకు రూ.2 కోట్ల లోపు ప్రభుత్వ టెండర్లలో EMD లు లేకుండా పాల్గొనే అవకాశం కల్పిస్తం. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, వడ్డెర తదితర వర్గాలకు మొత్తం ప్రభుత్వ కాంట్రాక్టులలో 5 శాతం రిజర్వేషన్లను కల్పిస్తం.
- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ ఉద్యోగుల బ్యాక్ లాగ్ పోస్టులను ఎప్పటికప్పుడు త్వరితగతిన భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటం.
- కులాంతర వివాహితుల రక్షణ చట్టం అమలు చేస్తం. బాధితులకు సత్వర న్యాయం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తం. కులాంతర వివాహం చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వమిచ్చే సహాయాన్ని కలుపుకుని రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తం.
- విదేశాలలో ఉన్నత చదువులకు దళిత విద్యార్థులకు అంబేద్కర్ OVERSEAS ఎడ్యుకేషనల్ పథకం కింద రూ. 20 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంచుతం. లబ్దిదారులకు ఆదాయ పరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతూ మెరిట్ ప్రాతిపదికన మంజూరు చేస్తం.

# 9. ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం



**సోలార్ లైట్లు**

అటవీ ప్రాంతాలలో నివసించే వారికి ఎప్పటికప్పుడు దోమతెరలు అందిస్తం

**దోమ తెరలు**

అటవీ ప్రాంతాలలో నివసించే వారికి ఎప్పటికప్పుడు సోలార్ లైట్లు ప్రత్యేకంగా అందిస్తం

**వైద్య సహాయం**

ఆదివాసీ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను మెరుగుపర్చి, స్థానికంగానే వైద్యుడు ఉండేలా నిబంధనలను పొందుపరుస్తం. స్థానిక ఆదివాసీ యువతకు ప్రాథమిక వైద్యంపై శిక్షణలు అందించి వారికి తగిన గౌరవ భృతిని ఇచ్చి నియమిస్తం

**విద్యా బోధన**

ఆదివాసీ ప్రాంతాలలో ప్రజలకు స్థానిక భాషలోనూ, ఇంగ్లీష్ భాషలోనూ విద్యాబోధన చేసి, నాణ్యమైన విద్యను అందించడం కోసం స్థానికంగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతం

**పరిశ్రమ**

బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతం

**భూమి హక్కులు**

రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టాన్ని 1/70 చట్టాన్ని, PESA చట్టాన్ని అమలు చేస్తం



# ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం

షెడ్యూల్డ్ తెగల ప్రజలు మైదాన ప్రాంతంలో ఇటు పర్వత శ్రేణులు అటవీ ప్రాంతాల ఏజెన్సీ ప్రాంతాలలో కూడా నివసిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అన్ని వర్గాల మాదిరిగానే గిరిజనులు, ఆదివాసీలు కూడా అనేక రకాల వివక్షకు గురై నానా దుర్భరమైన జీవితాన్ని గడిపిన్రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బతుకులు బాగుపడతాయని భావించిన వాళ్ళ జీవితాలు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డచందంగా మరింతగా దిగజారిపోయాయి. తమ స్వార్ధ రాజకీయ లబ్ది కోసం టిఆర్ఎస్ పార్టీ ఆదివాసీల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి వారి మధ్య అగాధం పెంచింది. ఏజెన్సీ ప్రాంతాలలో అంటువ్యాధులతో విష జ్వరాలతో కనీస వైద్య సేవలు అందక గిరిజనులు పిట్టల్లా రాలిపోయిన్రు. కేసీఆర్ తనకోసమైతే ప్రభుత్వ హెలికాప్టర్ కొన్నుక్కున్నడు గానీ తాను ఇచ్చిన హామీ మేరకు ఏజెన్సీ ప్రాంతాలలో హెలికాప్టర్ అంబులెన్సును ఏర్పాటు చేయలేదు.ఈనాటికీ పేదరికంతో లంబాడీ తల్లులు తమ బిడ్డల్ని అమ్ముకుంటున్న దయనీయమైన పరిస్థితి.కేవలం అసెంబ్లీ నిర్ణయంతో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించే వెసులుబాటు ఉన్నప్పటికీ ముస్లిం రిజర్వేషన్లతో జోడించి ఆ బిల్లును అకారణంగా కేంద్రానికి పంపి గిరిజనులకు వారి జనాభాకు అనుగుణంగా రావలసిన రిజర్వేషన్లను రాకుండా గండికొట్టిండు. బంజారా భవన్ కట్టిస్తానని విస్తృతంగా ప్రచారం చేసి ఆర్భాటంగా శంకుస్థాపన చేసి పునాది కూడా పూర్తి చేయకుండా మోసం చేసిండు. హరితహారం పేరుమీద పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనుల నోళ్ళలో మన్ను కొడుతూ వాళ్ళ వ్యవసాయ భూములను లాక్కున్నరు. 2014 నుండి 2018 వరకు కేవలం రూ.7,646 కోట్లు కేటాయించి, కేవలం రూ.4,310 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 44 శాతం నిధులను దారి మళ్లించిన్రు.

**జల్, జంగల్, జమీన్** అంటూ ఆత్మగౌరవ పోరాటం చేసిన కొమరం భీమ్ మరియు నియంతృత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి ప్రాణత్యాగం చేసిన సమ్మక్క, సారక్క స్ఫూర్తితో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అస్తిత్వంతో పాటు ఆత్మగౌరవాన్ని పరిరక్షించేందుకు గిరిజనులలో ఉన్న అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిపేందుకు మరియు వారికి విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ క్రింది ప్రణాళికను అమలు చేస్తం.

- షెడ్యూల్డు తెగల వెల్ఫేర్ డిపార్టుమెంటు పరిధిలో 3 ప్రత్యేక కార్పొరేషన్లు, ఒకటి కోయ గోండుల కోసం, రెండవది లంబాడీల కోసం, మూడవది మిగతా ఎస్టీ ఉపకులాల కోసం ఏర్పాటు చేస్తం.
- ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి కావాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమిస్తం. పథకాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వ అదనపు యంత్రాంగాన్ని తయారు చేస్తం.
- గిరిజనుల జనాభాకు అనుగుణంగా వారికి రావలసిన రిజర్వేషన్లను కల్పిస్తం.
- ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరుల మధ్య భూ క్రయవిక్రయాలలో 1970 చట్టాన్ని అమలు పరుస్తం.
- సమ్మక్క, సారక్క జాతరను జాతీయ గిరిజన పండుగగా గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తం.
- తేజ్ / సీత్లా పండుగను రాష్ట్ర పండుగగా గుర్తింపుకు ప్రయత్నం చేస్తం.
- ఆదివాసీ ప్రాంతాలలో కుటీర మరియు చిన్న పరిశ్రమలను ఐటీడీఏ (Integrated Tribal Development Agencies) ద్వారా చేపట్టి వాటిలో స్థానిక ఆదివాసీ ప్రజలకే ఉపాధి కల్పిస్తం.
- ఆదివాసీ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలను మెరుగుపర్చి, స్థానికంగానే వైద్యుడు ఉండేలా నిబంధనలను పొందుపరుస్తం. స్థానిక ఆదివాసీ యువతకు ప్రాథమిక వైద్యంపై శిక్షణలు అందించి వారికి తగిన గౌరవ భృతిని ఇచ్చి నియమిస్తం.
- ఎస్టీ కులాల జనాభా, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల పైన సమగ్రమైన శాస్త్రీయ అధ్యయనం సాధికారిత కలిగిన కమిటీ ద్వారా చేపడతం. కమిటీ నివేదిక ఆధారంగా పైన పేర్కొన్న కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు మరియు అవసరమైన అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తం.
- 2 ఎకరాల భూమి, సేవాలాల్ భవన నిర్మాణం కోసం హైదరాబాదులో స్థలం కేటాయించి, సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రభుత్వమే నిర్వహిస్తుంది.
- కులాంతర వివాహితుల రక్షణ చట్టం అమలు చేస్తం. బాధితులకు సత్వర న్యాయం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తం. కులాంతర వివాహం చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వమిచ్చే సహాయాన్ని కలుపుకుని రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తం.
- బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతం.
- తండా గ్రామపంచాయతీలను, రెవిన్యూ తండా గ్రామపంచాయతీలుగా గుర్తిస్తం.
- నాగోబా జాతరను తెలంగాణ పండుగగా గుర్తించి కేస్లాపూర్ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతం.

# ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం

- అదిలాబాద్‌లోని జంబూబాయి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం.
- సాగు చేసుకుంటున్నపోడు భూములకు పూర్తిగా హక్కులు కల్పించేందుకు ప్రయత్నిస్తాం.
- కోయ, గోండు, తదితర ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తాం.
- కోయ, గోండు భాషల లిపికి ప్రాచుర్యం కల్పిస్తాం. పాఠ్యపుస్తకాల ముద్రణకు చర్యలు తీసుకుంటాం.
- గిరిజనులు సేకరించే అడవి ఉత్పత్తులకు ప్రభుత్వ ధర ప్రకటించేందుకు ప్రయత్నిస్తాం.
- గిరిజన రైతులకు వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందించేందుకు కృషి చేస్తాం.
- రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టాన్ని 1/70 చట్టాన్ని, PESA చట్టాన్ని అమలు చేస్తాం.
- ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు (వ్యక్తిగత సాముదాయక) పట్టాలు ఇస్తాం.
- హరితహారం పేరుతో పోడు వ్యవసాయదారుల జీవనోపాధికి భంగం కలిగించం.
- వారి ఆహారభద్రతకు ఉపయోగపడే మొక్కలను, ఆదాయాన్ని అందించే మందు మొక్కలను సరఫరా చేసి ఆదివాసీలు వేసుకునేలా ప్రోత్సహిస్తాం.
- మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీలకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా వ్యవసాయ భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేస్తాం. దానికి అనుబంధంగా ఇందిరా జల ప్రభ పథకాన్ని అనుసంధానం చేస్తాం.
- గిరిజన సహకార సంఘం (GCC) ద్వారా కనీస మద్దతు ధరలకు కలపయేతర అటవీ ఉత్పత్తులను (NTFP) సేకరించి ప్రజలకు నేరుగా అమ్మడానికి చర్యలు చేపడతం.
- ఆదివాసీ ప్రాంతాలలో ప్రజలకు స్థానిక భాషలోనూ, ఇంగ్లీష్ భాషలోనూ విద్యాబోధన చేసి, నాణ్యమైన విద్యను అందించడం కోసం స్థానికంగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతం.
- ఆదివాసీ ప్రాంతాలలో గ్రామ సభలకు ఉన్న అధికారాలను గుర్తించి, వారి సంస్కృతులకు, ఆచారాలకు, భాషలకు రక్షణ కల్పిస్తాం.
- గిరిజనులు నివసించే సుదూర ఏజెన్సీ ప్రాంతాలలో సంచార ఆరోగ్య వాహనాలు అందుబాటులో ఉంచి రోగ నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది
- ఆదివాసీ ప్రాంతాలలో సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు చేపడతం. అటవీ ప్రాంతాలలో నివసించే వారికి ఎప్పటికప్పుడు దోమతెరలు, సోలార్ లైట్లు ప్రత్యేకంగా అందిస్తాం.
- ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, వారి వ్యవసాయానికి ప్రత్యేక మద్దతు అందించి ఆయా ప్రాంతాల్లో పండే పంటలను గుర్తించి, వాటినే పండించేలా రైతులను ప్రోత్సహించి ఆయా పంటలకు మార్కెట్ సదుపాయాన్ని ప్రభుత్వమే కల్పిస్తుంది.
- ఆదివాసీ ప్రాంతాల అవసరాలకు తగినట్లుగా సాగునీటి పథకాలు చేపట్టి, వాటిని స్థానిక ప్రజల భాగస్వామ్యంతో పూర్తి చేస్తాం.
- ఆదివాసీ ప్రాంతాలలో ఆహార భద్రత కోసం ప్రత్యేక పథకాలు చేపట్టి, వారికి పోషక విలువలు అందించే ఆహారాన్ని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తాం.
- ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు బాధ్యత ITDA (Integrated Tribal Development Agencies) లకు అప్పగిస్తాం.
- ఆదివాసీ ప్రాంతాలలో బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగు పరిచి, ఆదివాసి రైతులకు పంట రుణాలు ప్రభుత్వమే ఇచ్చి, ప్రకృతి వైపరీత్యాలకు పంటలు దెబ్బ తిన్నప్పుడు పోడు భూములు సాగు చేసుకుంటున్న వారితో సహా అందరికీ నష్ట పరిహారం చెల్లించడం కోసం చర్యలు తీసుకుంటాం.
- ఆదివాసీ సంతలలో అన్నిచోట్ల డిజిటల్ కాటాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థను అరికడతం.
- ఎరుకల కులస్తులకు రూ.10 లక్షల రుణ సదుపాయాన్ని 80 శాతం సబ్సిడీతో అందిస్తాం.
- నల్లమల అటవీ ప్రాంతాన్ని షెడ్యూల్ ఏరియా క్రిందకు తెచ్చి ఆ ప్రాంత ఆదివాసీల హక్కులకు 1/70 చట్ట ప్రకారం రక్షణ కల్పిస్తాం. వజ్రాల వేట పేరుతో చెంచు, ఆదివాసీలను బయటకు పంపించే ప్రయత్నాలు నియంత్రిస్తాం.
- అటవీ ఉత్పత్తుల ఆధారంగా నెలకొల్పే పరిశ్రమలను స్థానిక ఆదివాసీ ప్రజలు వారి సహకార సంఘాలు నిర్వహించుకునేలా సహకారం అందిస్తాం. అందుకు అవసరమైన పెట్టుబడి, మానవ వనరులు, ఇతర నైపుణ్య శిక్షణను ఇచ్చి గిరిజనులను ఆదుకుంటాం.
- తెలంగాణాలో పెరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం. పెండింగ్ లో ఉన్న కేసులను విచారించడానికి జిల్లాల వారిగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తాం.

# 10. మైనారిటీల సంక్షేమం

1.ఇమాం ల గౌరవ వేతనాన్ని పెంచుతం.
2.సచార్ కమిటి అమలు కు అవసరమైన ఏర్పాట్లు చేస్తం.
3.వక్ఫ్ బోర్డుకు జ్యూడిషియల్ అధికారాలు కట్టబెడుతం.
4.మైనార్టీ బాల బాలికల విద్యకోసం రెసిడెన్షియల్ పాఠశాలలను విస్తరిస్తం.
5.ప్రభుత్వ శాఖల్లో ఉర్దూ ప్రాధాన్యత కల్పిస్తం.
6.ఉర్దూ కు రెండో భాష ప్రాచుర్యం కల్పిస్తం.
7.దళిత క్రిస్టియన్ ల సంక్షేమం కోసం తగిన చర్యలు చేపడుతం.



# మైనారిటీల సంక్షేమం

తెలంగాణా భిన్న మతాలకు చెందిన ప్రజలయొక్క సామరస్య సహజీవనానికి పేరొందింది. అందుచేతనే హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధ, జైన మరియు అన్య మతస్తులు పాలు నీళ్ళలా కలిసి కొనసాగిస్తున్న తెలంగాణా సామాజిక జీవనాన్ని **గంగా జమున తెహ్ జీబ్** అని గుర్తిస్తారు. తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమంలో మైనారిటీ వర్గాల పాత్ర మరువలేనిది. కారణాలేమైనప్పటికీ ఎక్కువ శాతం మైనారిటీలు దారిద్ర్య రేఖకు దిగువలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్రు. విద్యా, ఉపాధి రంగాలలో సమతుల్యమైన వాటా లభించక అణగదొక్కబడుతుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అతికష్టం మీద విద్యా, ఉపాధి రంగంలో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసి లక్షల మంది ముస్లిం మైనారిటీ జీవితాలలో వెలుగును నింపింది. అంతే కాకుండా ప్రతి సంవత్సరానికి రూ. వెయ్యి కోట్ల బడ్జెట్ ను మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించి మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ను ఏర్పరచి ఆయా వర్గాల అభివృద్ధికి కృషి చేసిన్రు.

కానీ కేసీఆర్ మోసంతో ముస్లిం మైనారిటీ వోట్లు దండుకోవడం కోసం నాలుగు నెలల్లో 12 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తానని వాగ్దానం చేసి, తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కుమ్మక్కై ముస్లింలను మోసం చేసిండు. క్రిస్టియన్ భవన్ కడతానని ఆర్భాటంగా శంకుస్థాపన చేసి **ఎక్కడ వేసిన గొంగళి అక్కడే** అన్నట్టుగా భవన నిర్మాణాన్ని విస్మరించిన్రు. 2014 ఎన్నికలలో వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణకోసం చర్యలు చేపడతామని అన్యాక్రాంతమైన ప్రతి ఇంచు భూమిని వెనక్కి తీసుకుంటామని వక్ఫ్ బోర్డుకు జుడీషియల్ అధికారాలు కట్టబెడతామని వాగ్దానాలతో ఊదరగొట్టి వోట్లు దండుకుని మోసం చేసిండు. అంతే కాకుండా 2014 నుండి 2018 వరకు రూ.4,759 కోట్లు కేటాయించి కేవలం రూ.2,659 కోట్లు మాత్రమే ఖర్చు చేసి దాదాపు 44 శాతం నిధులను దారి మళ్లించిన్రు.

షాదీ ముబారక్ లాంటి పథకాలు తెరాస ప్రచారాలకు ఉపయోగపడుతున్నాయి తప్ప లబ్దిదారులకు తగిన సమయంలో నిధులు మంజూరు కావడం లేదు. ఓ పక్క ఎంఐఎం, మరో పక్క బీజేపీ తో అక్రమ రాజకీయ సంబంధాలను ఏర్పరచుకుని అమాయకులైన మైనారిటీ ప్రజలను మోసం చేస్తున్నరు. పండుగలకు ఇఫ్తార్ విందులిచ్చి నాసిరకం దుస్తులిచ్చి మైనారిటీలను మభ్యపెడుతూ వాళ్ళకు అత్యంత అవసరమైన విద్యా, ఉపాధి రంగాలలో అన్యాయం చేసిన్రు. ఫీజు రీఇంబర్స్మెంటు పథకాన్ని సరిగ్గా అమలు చేయక వందలాది మైనారిటీ విద్యాసంస్థలు మూతపడటానికి పరోక్షంగా కారకుడై, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిన్రు. అంతేకాకుండా ఇస్తానన్న 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగ రంగంలో కూడా నష్టపోయిన్రు. తెరాస ప్రభుత్వం రౌడి షీటర్ల ఎన్ కౌంటర్ పేరు మీద అమాయకమైన ముస్లిం యువకులను ఎన్ కౌంటర్ చేసి మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డది. ప్రభుత్వ శాఖలలో కీలకమైన ఏ పదవులలో కూడా మైనారిటీలకు చెందిన ఆఫీసర్లను నియమించకుండా వారి ఆత్మగౌరవాన్ని కించపరిచిన్రు.

కానీ భిన్నత్వంలో ఏకత్వమనే సిద్ధాంతాన్ని అన్వయించుకున్న కాంగ్రెస్ పార్టీ, మైనారిటీల అభివృద్ధి కోసం విప్లవాత్మకమైన పరిపాలనా సంస్కరణలతో ఈ క్రింది ప్రణాళికను అమలు చేస్తం.

- మైనారిటీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తం.
- మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో దామాషా పద్ధతిలో మైనారిటీలందరికీ సమతుల్యమైన అభివృద్ధి ఫలాలు అందించేందుకు ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇతర మరియు లింగ్విస్టిక్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తం.

**ఒక్కో మైనారిటీ వర్గానికి చెందిన వారి జనాభా ప్రాతిపదికన, సామాజిక, ఆర్థిక స్థితిగతుల నేపథ్యంలో ప్రత్యేకించి ఒక్కో వర్గానికి సమతుల్యమైన నిధులు కేటాయించి ఒక విస్తృతమైన అభివృద్ధి ప్రణాళికను ఈ క్రింది విధంగా అమలుపరుస్తం.**

## ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్

- సచార్ కమిటీ మరియు సుధీర్ కమిటీ నివేదికల ఆధారంగా మైనారిటీల అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తం.
- ఔత్సాహికులైన ముస్లిం మైనారిటీ యువతకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ప్రత్యేక అవకాశం కల్పిస్తం.
- వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తం. అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను వెనక్కి తీసుకునేందుకు చట్టపరమైన కఠిన చర్యలు చేపడతం.

# మైనారిటీల సంక్షేమం

- రెండో అధికార భాషగా ఉర్దూ కు ప్రాధాన్యత కల్పిస్తూ ఉర్దూ లో కూడా ప్రభుత్వ జీవోలు జారీ చేస్తం.
- మసీదులో పనిచేసే ఇమాంలకు ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ గౌరవ వేతనాన్ని రూ.6 వేలకు పెంచుతూ ట్రెజరీ ద్వారా అందజేస్తం.
- జామియా, నిజామియా జారీ చేసే విద్యా సర్టిఫికేట్లను ఉద్యోగ నియామకాల్లో గుర్తిస్తం.
- అర్హులైన ముస్లిం మైనారిటీలకు గృహ నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తం.
- ఉర్దూ మీడియం పాఠశాలలలో ఖాళీ అయిన పోస్టులను ఉర్దూ చదివిన వారితోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం.
- టైం ఫ్రేం రోస్టర్ విధానాన్ని ఏర్పాటు చేసి అర్హులైన నాన్ మైనారిటీలతో ఆ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకపోతే, ఆ ఉద్యోగాలను ముస్లిం మైనారిటీలతో భర్తీ చేస్తం.
- ఉర్దూ అకాడమీకి సముచిత నిధులు కేటాయించి బలోపేతం చేస్తం.
- బస్తీలలో నివసించే నైపుణ్యం కలిగి చిరు వ్యాపారం చేసుకునే ముస్లిం మైనారిటీ మహిళలకు 80 శాతం సబ్సిడీతో రూ.1 లక్ష వరకు రుణాలను ఇస్తం.
- ఒకేషనల్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ యూనివర్సిటీ కి అనుసంధానంగా ప్రతి జిల్లా కేంద్రంలో ముస్లిం నిరుద్యోగ యువతకు ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి తద్వారా ఆధునిక శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తం.
- విద్యా శాఖలో ప్రత్యేకంగా ముస్లిం విద్యార్థులకు స్కాలర్ షిప్ మరియు ఫీజు రీఇంబర్స్ మెంటు బోర్డు ఏర్పాటు చేస్తం.
- ముస్లింలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో మూతపడ్డ ప్రభుత్వ స్కూళ్ళను తిరిగి తెరిపిస్తం. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ మరియు సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్ళను నిర్మిస్తం.
- ముస్లిం మైనారిటీ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం రూ. 20 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తం.
- ముస్లిం మైనారిటీ బాలబాలికలకు ప్రత్యేక ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పుతం.
- వివిధ రంగాలలో నైపుణ్యం పొందిన (ప్లంబర్, ఫిట్టర్, పెయింటర్, పంక్చర్ షాపులు, పాన్ షాపులు తదితర) ముస్లిం మైనారిటీ యువతకు 80 శాతం సబ్సిడీతో కూడిన రూ.5 లక్షల వరకు రుణాలు ఇస్తం.
- మైనారిటీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ వైద్యశాలలు నిర్మిస్తం.
- ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో ఉర్దూ భాష ట్రాన్స్‌లేటర్ ను నియమిస్తం. తద్వారా ముస్లింలు ఉర్దూ భాషలో దరఖాస్తులు చేసుకోవచ్చు.
- ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ ఉద్యోగాలలో మైనారిటీలకు సరైన ప్రాతినిధ్యం లభించే విధంగా వారికి వివక్ష లేకుండా ఉండేందుకు TSPSC లో తప్పనిసరిగా మైనారిటీ సభ్యుడు ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం. అంతేకాకుండా ప్రైవేటు రంగంలో మతం పేరుతో ఉద్యోగాలు ఇవ్వకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటం.
- చర్చిలకు మరియు మస్జీద్ లకు ఉచిత విద్యుత్తును ఇస్తం.
- మదర్సాల ఆధునీకరణ చేపడతం. మదర్సాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు, బస్ పాస్ లు,దుస్తులు మరియు ఇతర సహాయాలు కల్పిస్తం.
- ప్రత్యేక ఉర్దూ DSC ని నిర్వహిస్తం.
- మైనారిటీలపై జరుగుతున్న దాడులను నియంత్రించే విధంగా కఠినంగా చట్టాలను అమలు చేస్తం. ఆలేరు ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించి దోషులను శిక్షిస్తం.
- మైనారిటీ యువతకు, మహిళలకు స్వయం ఉపాధి కొరకు 80 శాతం సబ్సిడీతో మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా పూచీకత్తు లేకుండా రుణాలు ఇస్తం.
- ప్రభుత్వ బ్యాంకులకు మతపరమైన వివక్ష లేకుండా లోన్లు మంజూరు చేయాలని గట్టి ఆదేశాలు జారీ చేస్తం.
- ప్రతిష్టాత్మక వారసత్వ సంస్థ అయిన "దైరాతుల్ మారిఫిల్ ఉస్మానియా" సరియైన నిర్వహణ కొరకు తగినన్ని నిధులు కేటాయించి, పూర్తికాల డైరెక్టర్ ను నియమించి మాన్యుస్క్రిప్ట్ ను కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటం.
- 'దైరాతుల్ మారిఫిల్ ఉస్మానియా' ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరిస్తం.

# మైనారిటీల సంక్షేమం

## క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్

- దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కల్పిస్తం. వారి సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటం.
- పాస్టర్లకు వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఆరోగ్య మరియు ప్రమాద భీమా ను కల్పిస్తం.
- పాస్టర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మరియు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తం. వారి పిల్లలకు ఉచిత విద్యను అందిస్తం.
- పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తం.
- క్రిస్టియన్ మైనారిటీల సామాజిక, ఆర్థిక హోదా ను అధ్యయనం చేయడానికి రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ తో కమిషన్ ఏర్పాటు చేస్తం.
- క్రిస్టియన్ మైనారిటీలకు రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పుతం.
- కేసీఆర్ నిరంకుశ వైఖరితో మూసివేయించిన మైనారిటీ విద్యా సంస్థలను పునరుద్ధరిస్తం.
- క్రైస్తవ మిషనరీ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తం.
- క్రిస్టియన్ మైనారిటీ విద్యా సంస్థలకు తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తం.
- క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు నైపుణ్యం కలిగిన పేద యువకులకు రూ.10 లక్షల వరకు స్వయం ఉపాధి రుణాలను బీసీల మాదిరిగా ఇస్తం.
- ఒకేషనల్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ యూనివర్సిటీ కి అనుసంధనంగా ప్రతి జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి తద్వారా ఆధునిక శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తం.
- సొంత ఇళ్లు లేని పేద క్రిస్టియన్ మైనారిటీలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తం.
- దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా కల్పించడానికి తగు చర్యలు చేపడతం. క్రైస్తవుల పై జరుగుతున్న అత్యాచారాలను, హింసను అరికట్టే విధంగా కఠినమైన చర్యలు చేపడతం.
- చర్చీలు కట్టుకోవడానికి స్థలాలు ఇస్తం.
- క్రిస్టియన్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి మైనారిటీ కమిషన్ కి జుడీషియల్ అధికారాలనుఇస్తం.
- అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం లోపే క్రిస్టియన్ భవన్ ను నిర్మిస్తం.
- జెరూసలేం యాత్రకు వెళ్ళే క్రిస్టియన్ లకు సబ్సిడీ ఇస్తం.

## ఇతర మరియు లింగ్విస్టిక్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్

- లింగ్విస్టిక్ మైనారిటీలు లక్షల మంది హైదరాబాదులో నివసిస్తున్నారు. వారికి ఉద్యోగ మరియు చదువులో రిజర్వేషన్ కల్పిస్తం.
- లింగవిస్టిక్ మైనారిటీ పేద మహిళలకు, వృద్ధులకు మరియు నిరుపేదలకు మిగతా పేద వర్గాలతో పాటుగా విద్యా, ఉపాధి, పెన్షన్, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, విద్య, స్కాలర్ షిప్ లు, స్వయం ఉపాధి మరియు సామాజిక భద్రత కల్పించే అన్ని చర్యలు చేపడతం.

మైనారిటీలపై జరుగుతున్న దాడులను నియంత్రించే విధంగా కఠినంగా చట్టాలను అమలు చేస్తం. ప్రైవేటు రంగంలో మతం పేరుతో ఉద్యోగాలు ఇవ్వకుండా వివక్షకు గురిచేస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటం. ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, తదితర మైనారిటీ వర్గాలకు ప్రత్యేక స్మశాన వాటికలు కల్పించేందుకు చర్యలు చేపడతం.

# 11. కార్మిక సంక్షేమం

సింగరేణి సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటం.

భవన నిర్మాణ కార్మికులకు భద్రత చర్యలు చేపడుతం.

ఆర్టీసిని ప్రభుత్వం పరం చేస్తం







బీడీ కార్మికులను ఈ ఎస్ ఐ పరిధిలోకి తెస్తం.

ఆటో, ప్రైవేట్ డ్రైవర్స్, వర్కర్స్ అన్నిరంగాల కార్మికుల సంక్షేమం కోసం వివిధ బోర్డ్ లను ఏర్పాటు చేస్తం.

కాంట్రాక్ట్ కార్మిక నిషేధ చట్టాన్ని అమలు చేసి, రెగ్యులర్ ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇస్తం.



# కార్మిక సంక్షేమం

పారిశ్రామిక విప్లవం తరువాత పెట్టుబడిదారులు అధిక లాభాలు పొందేందుకు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ గంటలు పనిచేయిస్తున్నారు. దీంతోపాటు పనిచేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నరు. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాల ఫలితంగా వారి చట్టబద్ధ హక్కులను సంరక్షిస్తూ న్యాయంగా వారికి అందాల్సిన ప్రయోజనాలను అందించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశంలో ఆరోగ్యకరమైన పరిస్థితులు కల్పించడం, ఉద్యోగ భద్రత, అక్రమ తొలగింపులు తదితర అంశాలపై కార్మిక చట్టాలు ఏర్పాటు చేసిన హక్కులను పరిరక్షించేందుకు, కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది. మరింత మెరుగైన సేవలందించి కార్మికుల పక్షాన నిలుస్తుందని తెలియజేస్తున్నం.

- సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం అన్ని రంగాలలో ఉన్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం వచ్చేలా చర్యలు తీసుకుని, శ్రమదోపిడికి గురికాకుండా చర్యలు చేపడతం.
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తం. ఆర్టీసీ ఉద్యోగస్థులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జీతభత్యాలు చెల్లిస్తం. ఆర్టీసీ ఉద్యోగస్థుల తలిదండ్రులకు పెన్షన్ మరియు ఆరోగ్య శ్రీ లో ఉచిత వైద్యాన్ని అందిస్తం. వారి కుటుంబాలను ఆరోగ్య భద్రతతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తం.
- ఆటోమొబైల్ మరియు మెకానికల్ కార్మికులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి, భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏవిదంగా సదుపాయాలు కలిపిస్తుందో, ఆ సదుపాయాలను వీరికి కూడా వర్తింపజేస్తం. కంపెనీ షోరూంలలో పనిచేసే ప్రతీ మెకానిక్ కు కనీస వేతనాల చట్టం ప్రకారం జీత బత్యాలు చెల్లిస్తం.
- వ్యాపార సంస్థలలో, వాణిజ్య సముదాయాలను దుకాణాలలో ఆన్లైన్ మార్కెటింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు చట్టబద్ధ హక్కులు అమలు చేస్తం.
- భవన నిర్మాణ కార్మికుల బోర్డును పటిష్టం చేసి సామాజిక భద్రత కల్పిస్తం.
- మ్యాన్యువల్ స్కావెంజింగ్ పూర్తిగా నిరోదించుటకు తగిన చర్యలు చేపడతం. సఫాయి, కరంచారీలకు గృహ నిర్మాణ పథకంలో 10 శాతం రిజర్వేషన్ ఇస్తం.
- ఓనర్ కం డ్రైవర్ గా స్వయం ఉపాధికోసం పని చేస్తున్న ఆటో డ్రైవర్లకు రూ.50 వేల వరకు మరియు రూ. 1 లక్ష వరకు ఓనర్ కం డ్రైవర్ క్యాబ్ డ్రైవర్లకు రుణ మాఫీ చేస్తం.
- ఆటో & ప్రైవేటు డ్రైవర్స్ & వర్కర్స్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తం. శిక్షణ, వారి హక్కుల రక్షణ, ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తం.
- ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ పై 1% పన్ను విధించి మెకానిక్ కార్మికులకు EPF, ESI సౌకర్యం కల్పించి 60 సంవత్సరాలు దాటిన కార్మికలకు పెన్షన్ సదుపాయం కల్పిస్తం.
- ఆటో డ్రైవర్లకు క్యాబ్ సర్వీసులానే రద్దీ వేళలలో ధరను నిర్ణయించుకునే అవకాశాన్ని కల్పిస్తం.
- ప్రస్తుతం ఉన్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రాయితీలో ఎలక్ట్రిక్ క్యాబ్స్ మరియు ఎలక్ట్రిక్ ఆటోలు అందజేస్తం.
- మొత్తం ఋణంలో 10 శాతం ముందుగా చెల్లిస్తే మిగతా మొత్తానికి ఋణం అందించే సంస్థకు ప్రభుత్వమే పూచీ ఇస్తుంది.
- వ్యవసాయ కూలీలను అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు లో చేర్పించడానికి చర్యలు చేపడతం.
- ఇతర రాష్ట్రాలలో ఉన్న విధంగా హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందిస్తం.
- ఇళ్ళల్లో పనిచేస్తున్న వేలాది మంది ఇంటిపని కార్మికులకు రక్షణ చట్టబద్ధత హక్కులు కల్పిస్తం.
- సమగ్ర బీడీ కార్మికుల సర్వే ఏర్పాటు చేసి బీడీ కార్మికులను గుర్తిస్తం.
- బీడీ కార్మికులందరికీ రూ.2 వేల పెన్షన్ అందచేస్తం. బీడీ కార్మికులను ఈఎస్ఐ పరిధిలోకి తీసుకువస్తం.
- ఎంఎంఆర్ డైలీ వేజ్ కన్సాలిడేటెడ్ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం తో సహా ఇతర చట్టబద్ధ హక్కులను అమలు చేస్తం. అవకాశం ఉన్న అన్ని చోట్ల ఇప్పటికే పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను నిబంధనలతో నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేస్తం.

# కార్మిక సంక్షేమం

- కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తం. పెరుగుతున్న కార్మికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని కార్మిక శాఖ లో ఉద్యోగాలను భర్తీ చేస్తం.
- అసంఘటిత కార్మికులకు నగరాలలో, పట్టణాలలో నివాస వసతి, వారు నివసిస్తున్న కాలనీలలో, బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించి వాటిని తక్షణం ప్రాధాన్యం ప్రాతిపదికన పూర్తి చేస్తం.
- ప్రైవేటు వైద్య రంగంలో పనిచేసే పారామెడికల్ సిబ్బంది సంక్షేమం కోసం చట్టం చేసి వారిని చట్ట పరిధిలోకి తీసుకొస్తం.

## IT ఉద్యోగుల సంక్షేమం

- IT ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం కొత్త చట్టాలు తెస్తం.
- IT ఉద్యోగులు ప్రయాణించు మార్గాలలో ఆ సమయం లో ప్రత్యేక ట్రాఫిక్ మొబైల్ ఏర్పాటును చేయడం, ప్రత్యేక ట్రాఫిక్ లైన్స్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలను పరిశీలిస్తం.
- అర్ధాంతరంగా ఐటీ ఉద్యోగులను తొలగించినట్లయితే 3 నెలల గ్రాస్ శాలరీని తప్పనిసరిగా ఇచ్చేలా చర్యలు చేపడతం.
- మహిళా సాఫ్ట్ వేర్ ఉద్యోగులను సాధ్యమైనంత వరకు నైట్ షిఫ్టు లలో పనిచేయకుండా నియంత్రించాలని యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తం.
- ప్రారంభ సంస్థల (Startups) ఆలోచనలకు మద్దతు, ప్రోత్సాహం ఇస్తం. విశ్వవిద్యాలయ విద్య మరియు పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అవాంతరాలను రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటం. ఐటీ ఉద్యోగుల వివిధ సమస్యల నివారణకు కౌన్సిలింగ్ సౌకర్యాలు (ఉద్యోగ మరియు వ్యక్తిగత) ఏర్పాటు చేస్తం.

# 12. వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)





1. వెనుకబడిన కులాల సమగ్ర అవగాహన కోసం చట్టబద్ధ అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తం.
2. వెనుకబడిన తరగతులు, ఎంబీసీలు, సంచార జాతులకు ప్రత్యేక డిపార్ట్ మెంట్ లు ఏర్పాటు చేస్తం.
3. రాబోయే 5 సంవత్సరాల కాలంలో రూ.25 వేల కోట్లతో బీసి సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేస్తం.
4. టీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ జాబితానుంచి తొలగించిన 26కులాలకు తిరిగి బీసి రిజర్వేషన్లు అమలు చేస్తం.
5. కులవృత్తులను ఆధునీకరించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తం.
6. బీసీ పారిశ్రామిక వేత్తలకు రాయితీలు కల్పిస్తం.
7. బీసి విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ను రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తం.
8. వృత్తి సహకార సంఘాలను ఏర్పాటు చేసి వీటిలో మహిళకు ప్రాధాన్యత ఇస్తం.
9. గుర్తింపు నోచుకోని సంచార జాతులకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తం.

# వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)

తెలంగాణా జనాభాలో అత్యధిక శాతం వెనుకబడిన వర్గాలకు చెందినవారే. 2014 లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సకల జనుల సర్వే లో బీసీ ల జనాభా 52 శాతానికి పైబడి ఉన్నట్టుగా తేలింది. తెలంగాణా ఉద్యమంలో సైతం బీసీల పాత్ర అనిర్వచనీయమైనది. బీసీలకు చెందిన సబ్బండ కులాలు జేఏసీ లుగా ఏర్పడి తెలంగాణా సాధనకోసం నడుం బిగించి కొట్లాడింర్రు. ఆఖరుకి తెలంగాణా సాధన కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న వారిలో అధిక శాతం వెనుకబడిన తరగతులకు చెందిన వారే. కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్, మారోజు వీరన్న, బెల్లి లలిత లాంటి వెనుకబడిన తరగతులకు చెందిన నాయకులు తెలంగాణా ఉద్యమానికి దశా దిశా నిర్దేశిస్తూ దిక్సూచిలుగా వ్యవహరించిర్రు.

దురదృష్టవశాత్తు తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో బీసీల బతుకులు అడకత్తెరలో పోకచెక్కలా మారినాయి. ఉద్యోగాలకోసం ఎదురుచూసిన బీసీ నిరుద్యోగులకు కేవలం గొర్రెలు, బర్రెలు, చేపల పంపిణీ లాంటి పథకాలతో సరిపుచ్చిర్రు. బీసీ విద్యార్థుల విద్యావకాశాలను గండి కొట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫీజు రీఎంబర్స్ మెంటు పథకాన్ని తెరాస ప్రభుత్వం నీరుగార్చింది. సంవత్సరానికి రూ.5 వేల కోట్ల చొప్పున రూ.25 వేల కోట్లు ఖర్చుపెడతామని బూటకపు వాగ్దానాలు చేసి ఓట్లు దండుకుని 2014 నుండి 2018 వరకు రూ. 13,939 కోట్లు కేటాయించి ఖర్చు మాత్రం కేవలం రూ.8,109 కోట్లు ఖర్చు చేసి దాదాపు 42 శాతం నిధులను దారి మళ్ళించి బీసీల అభివృద్ధికి గండికొట్టింది. పంచాయితీ ఎన్నికలలో బీసీ జనాభాకు అనుగుణంగా తెరాస ప్రభుత్వం రిజర్వేషన్లు కేటాయించకుండా మోసం చేస్తే ఆఖరికి హైకోర్టు తీర్పులను కూడా బేఖాతరు చేసి రాజకీయంగా బీసీలను అణచివేసే కుట్ర చేసిర్రు.

మహాత్మా జ్యోతిబా పూలే, శ్రీ సర్వాయి పాపన్న గౌడ్, శ్రీమతి చాకలి ఐలమ్మ, శ్రీ దొడ్డి కొమురయ్య, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ. శ్రీ పి. శివ శంకర్, శ్రీ కృష్ణ స్వామి ముదిరాజ్, శ్రీ జయశంకర్, శ్రీ మారోజు వీరన్న, బెల్లి లలిత, ధర్మభిక్షం వంటి బీసీ ప్రముఖుల ఆశయాల సాధనకు కట్టుబడి బీసీల సాధికారిత కోసం సమున్నతమైన అభివృద్ధి కోసం వినూత్నమైన ఈ క్రింది అభివృద్ధి ప్రణాళికను రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.

- బీసీలందరికీ సమతుల్యమైన అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రత్యేకంగా 3 వేర్వేరు బీసీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ లు ఏర్పాటు చేస్తం.
  - వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు.
  - అత్యంత వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు.
  - సంచార జాతుల వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు.
- తగిన బడ్జెట్ తో చట్టబద్దమైనబీసీ సబ్ ప్లాన్ కోసం చర్యలు చేపడతం.
- ఓబీసీలలో క్రీమీలేయర్ నిబంధనను ఎత్తివేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి చేస్తం.
- తెరాస ప్రభుత్వం కక్షతో వెనుకబడిన తరగతుల జాబితా నుండి తీసివేసిన 26 కులాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అత్యంత ప్రాధాన్యతతో తిరిగి బీసీ జాబితాలో చేరుస్తం.
- స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల రిజర్వేషన్లలో A,B,C,D,E వర్గీకరణ అమలుచేస్తూ బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంపొందించే చర్యలు చేపడతం.
- అర్హులైన బీసీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తం.
- కుల వృత్తిదారులు 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు రూ.2 వేల పెన్షన్ ఇస్తం.
- కుల వృత్తిదారులకు ఆరోగ్య భీమా మరియు రూ. 5 లక్షల జీవిత భీమా ప్రభుత్వమే కల్పిస్తుంది.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్దతిలో కులగణనతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి కులం యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ, వాస్తవిక పరిస్థితులను, స్థితిగతులను అధ్యయనం చేసి నిర్ణీత సమయంలో అభివృద్ధి ప్రణాళికలు రచించి వాటిని అమలు చేయడానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలు తయారు చేసేందుకుగాను ఒక అధికారిక, చట్టబద్ధమైన అధ్యయన కమిటీలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తం.
- పైన పేర్కొన్న వెనుకబడిన తరగతుల మరియు అత్యంత వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ డిపార్టుమెంటు ల పరిధిలో ఒక్కో కులానికి ఒక కార్పొరేషన్ / ఫెడరేషన్ ఏర్పాటు చేసి వారి సామాజిక, ఆర్థిక, స్తితిగతుల ఆధారంగా ప్రత్యేక నిధులు

# వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)

కేటాయించి ఆయా కులాల అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి అమలు చేస్తాం.

- బీసీ కులాలకు చెందిన వంశపారంపర్యంగా పౌరోహిత్య విధులు నిర్వహిస్తున్న వారిని వారికీ సంబంధించిన దేవాలయాలలో అర్చకులుగా నియమించడానికి చర్యలు చేపడతం.
- కుల వృత్తుల వారు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించుకునేందుకు మండల, జిల్లా, రాష్ట్ర కేంద్రాలలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.
- కుల వృత్తులను ప్రోత్సాహించేందుకు వారికి అవసరమైన ముడిసరుకులను, యంత్ర సామాగ్రిని, ఆధునిక సాంకేతికతను సబ్సిడీ ధరలపై అందజేస్తాం.
- రాష్ట్ర స్థాయిలో ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే బీసీ యువతకు ఉచిత కోచింగ్ వసతి, భోజనంతో కూడిన ఏర్పాట్లు కల్పిస్తాం.
- అన్ని ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రకారం బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తాం.
- ర్యాంకులతో నిమిత్తం లేకుండా, ఆదాయ పరిమితి నిమిత్తం లేకుండా అన్ని స్థాయిల్లో పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరిస్తుంది.
- బీసీ పారిశ్రామికవేత్తలను తగు రాయితీలతో ప్రోత్సహిస్తాము.
- ప్రస్తుతం జిల్లాలవారీగా ఉన్న Scale of finance కమిటీ (రుణం పరిమాణం నిర్థిరించే) విధి విధానాలలో వ్యవసాయ అనుబంధ వృత్తి రుణాలు కూడా చేరుస్తాం.
- ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ పనిముట్లు తయారు చేసే చెక్కు, ఇనుము తదితర సామాగ్రి ఉపయోగించే చేసే వృత్తిపనులకు స్థానం కల్పించే ప్రయత్నం చేస్తాం.
- పశు పోషకులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చి , భీమా ద్వారా వారికి వైద్య సౌకర్యం, వారి పశువులకు కూడా భీమా సౌకర్యం కల్పిస్తాం. ప్రీమియం ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు చేస్తాం.
- సేవలు చేస్తూ, వృత్తి నైపుణ్యం ఇమిడి ఉన్న వృత్తులు (చాకలి, మంగలి వంటి) వృత్తిదారులకు పని భారం తగ్గించి, ఆదాయం పెంచే మార్గాలలో ఉపయోగించే పనిముట్లు, సామాగ్రి, యంత్రాలు, సులభరీతిన అందించే పథకం ప్రకటిస్తాం.
- చాకలి వృత్తిదారులకు ఆధునిక యంత్రాలు, సౌకర్యాలు, శిక్షణలు ఇచ్చి, రైల్వే, హోటళ్లు మరియు ఇతర పెద్ద వ్యాపార సంస్థల వస్త్ర శుద్ధి చేసే టెండర్లు వారికే లభించే విధంగా సన్నద్ధులను చేస్తాం. మహిళా సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఈ రకమైన సేవా వ్యాపారంలో ముందడుగు వేసే విధంగా పాటుపడతం.
- గ్రామీణ ప్రాంత చెరువులలో ఉపాధి పొందే మత్స్యకారులు, ముదిరాజులు, వంటి వృత్తిదారులకు చెరువు యాజమాన్య హక్కులు కల్పిస్తూ, తద్వారా వచ్చే సంపదను సుస్థిరంగా ఉపయోగించుకునే పథకం రూపొందిస్తం.
- వెనుకబడిన వృత్తులకు సంబంధించిన ప్రస్తుతం ఉన్న సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి తగినన్ని నిధులు కేటాయిస్తం. కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు చేస్తం. పాత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తం. సభ్యత్వం విస్తృతం చేస్తం. మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచుతం.
- నిరుపేదలందరికీ చేతి వృత్తి దారులందరికి రూ. 10 లక్షల జీవిత భీమా మరియు రూ. 5లక్షల ఆరోగ్య భీమా కలిపిస్తం.

## చేనేత

- చేనేత కార్మికులు తీసుకున్న ఋణాలు మాఫీ చేస్తం.
- చేనేత మరియు పవర్‌లూం సంక్షేమ పథకాలు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో నిర్వహిస్తం.
- ముల్కనూరు కోఆపరేటివ్ సొసైటీ తరహాలో ఆర్థిక స్వయం ప్రతిపత్తి కలిగిన చేనేత కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే అందజేసి ఈ సొసైటీల ద్వారానే నూలు, నూలు రంగులు, రసాయనాలు, మగ్గాల యంత్ర సామాగ్రి లను 50 సబ్సిడీతో అంద జేస్తం. ఈ సొసైటీల ద్వారా పావలా వడ్డీ రుణాలను అందజేస్తం.
- వీరికి నైపుణ్య శిక్షణతో పాటు, మార్కెటింగ్, రవాణా, గోడౌన్లు తదితర సౌకర్యాలు కల్పిస్తం.
- ఈ స్వయం ప్రతిపత్తి కలిగిన సొసైటీల ఉత్పత్తులను ఈకామర్స్ (అమెజాన్, ఫ్లిప్ కార్ట్, తదితర) లాంటి సంస్థలతో అనుసందానిస్తం.

# వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)

- తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మరియు పట్టు, నూలు డిపోలు పెంచుతం. చేనేత కుటుంబాలకు నేరుగా నూలు రంగులు, రసాయనాలకు 20 నుంచి 40 శాతం సబ్సిడీ అమలు చేస్తం.
- నూలు దారం తయారు చేసే పరిశ్రమను తెలంగాణ లో ఏర్పాటు చేస్తం.
- తెలంగాణ రాష్ట్రంలో డిజైన్ల అభివృద్ధికి, నైపుణ్య శిక్షణకు, మార్కెటింగ్ సహాయానికి చేనేత మగ్గం అభివృద్ధికి వీవర్ సెంటర్లు కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ పట్టణాల్లో ఏర్పాటు చేసి “ఒకేషనల్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ విశ్వ విద్యాలయాని”కి అనుసంధానం చేస్తం.
- మహబూబ్‌నగర్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలలో సిల్క్ రీలింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తం.
- ప్రభుత్వమే చేనేత ఉత్పత్తులను, అపెక్స్ సహకార సంఘం ద్వారా కొనుగోలు చేస్తుంది. లివరీ ఉత్పత్తులను కూడా కొనుగోలు చేస్తుంది. త్రిఫ్ట్ పథకం మళ్లీ ప్రవేశపెడతం, వారి డబ్బులను ఒక సంవత్సరంలో నే తీసుకునే సౌకర్యం కల్పిస్తం.
- 5 పవర్‌లూంలు ఉన్న అందరికి ఉచిత విద్యుత్తు ఇస్తం. పవర్‌లూం కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయిస్తం.
- మహబూబ్ నగర్ రాజోలి, కరీంనగర్ మరియు పోచంపల్లిలో రంగుల అద్దకం వసతులు ఏర్పాటు నిర్ణయం తీసుకుని, కేంద్ర నిధులతో నిర్మిస్తం.
- మార్కెట్లో వినియోగదారులు మోసపోకుండా చేనేత, జౌళి ఉత్పత్తులకు లేబులింగ్ చట్టం కేంద్ర ప్రభుత్వ సహకారంతో తీసుకువస్తం. సహజ నూలు కొరకు ఒక నిధిని (Natural Fibre Fund) ఏర్పాటు చేస్తం.
- గుజరాత్ లోని సూరత్ నుండి తిరిగి వస్తున్న చేనేత కార్మికులకు పునరావాసం మరియు మౌలిక వసతులు కల్పిస్తం.

## గౌడ

- గీత కార్మిక వృత్తిని ఎక్సైజ్ విభాగం నుంచి తొలగించి గ్రామీణ ఖాదీ బోర్డు పరిధిలో తీసుకొస్తం.
- చెట్టుపైనుండి పడి మరణించిన గీత కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లిస్తం. వితంతవుకు నెలకు రూ. 3 వేలుపెన్షన్ సౌకర్యం కల్పిస్తం.
- ప్రతి గీత సహకార సంఘానికి తాటి/ఈత వనం పెంచుకొనుటకు ప్రభుత్వలేదా ప్రైవేట్ భూమిని సహకార సంఘాల పేరున కేటాయిస్తం.
- సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టిస్తం మరియు ఆయన కట్టించిన కోటలను పరిరక్షిస్తం. పాపన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చుతం.
- ఏజెన్సీ ప్రాంతాలలో గీత కార్మికులకు ప్రభుత్వ స్థలాల్లోని తాడిచెట్లపై హక్కులు కల్పిస్తం. మరియు తాటి చెట్లపై పన్ను పూర్తిగా రద్దు చేస్తం. ఏజెన్సీ ప్రాంతాలలో రద్దు అయిన సొసైటీలను పునరుద్ధరిస్తం.
- కల్లు లైసెన్స్ కాల పరిమితి 5 సంవత్సరాలనుండి 10 సంవత్సరాలకు పెంచుతం.
- కేరళ, తమిళనాడు మాదిరిగా తాటి,ఈత ఉత్పత్తులను బైప్రోడక్ట్ గా తయారు చేసే శిక్షణను ఇస్తం.
- నీరాను ప్రోత్సహించి దానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తం..

## గొల్ల

- ఆధునిక పద్ధతిలో Sheep farms ఏర్పాటు చేయుటకు అవసరమైన ఋణ సౌకర్యం కల్పిస్తం.
- గొర్రెలకాపరులకు సహకార సంఘాలను ఆర్థికంగా మరింతగా బలోపేతం చేస్తం.
- గొల్ల కురుమలను సెమీ నొమాడిక్ లుగా గుర్తించాలని వచ్చిన విజ్ఞప్తులను సానుకూలంగా అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకుంటం
- గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు మరణిస్తే తక్షణమే బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తం. జీవిత భీమా ద్వారా కుటుంబ సభ్యులలో ఒకరికి పెన్షన్ ఇస్తం.
- గొర్రెల పెంపకందారులకు సరిపడా మందులు మరియు వాక్సిన్స్ పంపిణీ చేస్తం.
- గొర్రెలకు ఇన్సూరెన్స్ స్కీం ప్రవేశపెడతం మరియు ప్రీమియం ప్రభుత్వం తరపున చెల్లిస్తం.

# వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)

- జంతువులకు మరియు గొర్రెలకు వైద్యం అందించేందుకు సంచార వైద్యకేంద్రాలు ఏర్పాటు చేసి, సరిపడ మందులు వాక్సిను పంపిణీ చేస్తం.
- మేకలు, గొర్రెలు కుక్కలపాలు కాకుండా సబ్సిడీతో కంచె ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సాహాయం అందిస్తం.
- 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు రూ.2 వేల పెన్షన్ ఇస్తం.

## మత్స్యకారులు

- చేపల ఎగుమతిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పటు చేస్తం.
- మత్స్యకారులకు పక్కా ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం సదుపాయాలతో పాటు నివాసయోగ్యమైన కాలనీలు ఏర్పాటు చేస్తం.
- మత్స్యకారులకు అటవీ ప్రాంతంలో ఉన్న చెరువులలో చేపలు పట్టుకునే విధంగా చర్యలు చేపడతం.
- చేపలు పట్టే వృత్తిదారులకు మాత్రమే చెరువు యాజమాన్య హక్కులు కల్పిస్తం.
- చేపల పెంపకంలో భాగంగా చేప పిల్లల సరఫరాను మత్స్యకారుల సహకార కార్పొరేషన్ ద్వారా అందజేస్తం.

## రజకులు

- రాష్ట్ర వ్యాప్తంగా రజకుల కోసం దోబీఘాట్‌లను ఆదునీకరిస్తం. కొత్తగా అత్యాధునిక దోబీ ఘాట్స్‌ను నిర్మించి, దోభీ ఘాట్‌లకు ఉచిత విద్యుత్తు అందిస్తం.
- డ్రై క్లీనింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకొనే రజకులకు కాల పరిమితో కూడిన వడ్డీ లేని ఋణాలు అందిస్తం.
- ఇస్త్రీ షాపులు పెట్టుకునే రజకులకు సబ్సిడీ కరెంటు ఇస్తం.

## విశ్వకర్మీయులు

- కమ్మర కులస్తుల కుల వృత్తి ని కొనసాగించేందుకు అత్యాధునిక యంత్ర సామాగ్రి కొనుగోలు చేసుకునేందుకు గాను తగిన ఆర్థిక సాయం అందిస్తం.
- విశ్వ బ్రాహ్మణులకు సబ్సిడీపై బొగ్గు, ఇనుము మరియు కలప వంటి ముడిసరుకులు అందిస్తం.
- ప్రభుత్వం చేపట్టే కమ్మరి మరియు వడ్రంగి పనులను ప్రత్యేక టెండర్ల ద్వారా ఈ వృత్తి లైసెన్సులు కలిగిన మనుమయ (కమ్మరి, వడ్రంగి) విశ్వబ్రాహ్మణులకు మాత్రమే కేటాయిస్తం.
- వివిధ డిజైన్లలో ఉన్న ఆభరణాలను మార్కెటింగ్ చేసుకోవడానికి విశ్వకర్మీయులకు జ్యువలరీ పార్కును ఏర్పాటు చేస్తం.
- నూతనంగా నిర్మించే మరియు పునర్జీవనం చేసే దేవాలయాల విగ్రహాలు మరియు రాతి వస్తువుల తయారీ పనులను లైసెన్సులు కలిగిన శిల్పి విశ్వబ్రాహ్మణులకు మాత్రమే కేటాయిస్తం.
- ప్రభుత్వ లైసెన్సులు కలిగిన విశ్వజ్ఞ (కంసాలి) విశ్వ బ్రాహ్మణులకు మాత్రమే పుస్తె, మెట్టెలు తయారు చేసి అమ్మే అధికారం కల్పిస్తూ, రెడీమేడ్ షాపులలోపుస్తె, మెట్టెల అమ్మకాన్ని నిషేధిస్తం.
- బ్యాంకుల్లో విశ్వజ్ఞ (కంసాలి) విశ్వబ్రాహ్మణులను మాత్రమే అప్రైజర్‌లుగా నియమిస్తూ, వారిని బ్యాంకు ఉద్యోగులుగా పరిగణించి ఉద్యోగ భద్రత కల్పిస్తం.
- వడ్రంగులపై అటవీశాఖ అధికారుల దాడులను స్వర్ణకారుల (కంసాలి)ల పై పోలీసుల దాడులను నియంత్రిస్తం.
- పశు పోషకులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చి, బీమా ద్వారా వారికి వైద్య సౌకర్యం, వారి పశువులకు కూడా బీమా సౌకర్యం కల్పిస్తం. ప్రీమియం ప్రభుత్వమే చెల్లించే ఏర్పాటు చేస్తం.

## నాయీ బ్రాహ్మణులు

- వాద్యకళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంగీత పాఠశాలలకు ప్రాచుర్యం కల్పిస్తం.
- మహిళా డ్వాక్రా గ్రూపులమాదిరిగా నాయీ బ్రాహ్మణులకు స్వయం సహాయ బృందాలుగా ఏర్పరచివారికి గ్రూపులుగా

# వెనుకబడిన తరగతుల సంక్షేమం (బీసీలు)

లోన్‌లు ఇచ్చి, షాపులకు అవసరమైన వస్తువులు సబ్సిడీ ద్వారా అందిస్తం.

- మహిళా కటింగ్ కేంద్రాలు అంటే బ్యూటీ పార్లర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున సహకరిస్తం. నాయి బ్రాహ్మణ మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తం.
- నాయి బ్రాహ్మణుల సెలూన్లకు కమర్షియల్ విద్యుతు చార్జీలు కాకుండా డొమెస్టిక్ విద్యుతు చార్జీలు అమలు చేస్తం. 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందచేస్తం.

## కుమ్మరులు

- కుమ్మరులు అపూర్వ కళాఖండాలను తయారుచేయడానికి జిల్లా స్థాయిలో ఒక ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారు తయారు చేసిన కళాఖండాలను ప్రతి జిల్లా ప్రదర్శనకు ఎక్సిబిషన్ ను ఏర్పాటు చేసి మరియు మార్కెటింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తం.
- ఆరోగ్యానికి క్షేమదాయకమైన మట్టిపాత్రల వినియోగాన్ని ప్రోత్సహిస్తం.
- కుమ్మరులకు అవసరమైన ఆధునిక పరికరాలను ఉచితంగా అందిస్తం.

## ఇతర కులాలు

- మేరుకులస్థులు టైలరింగ్ షాపులు మరియు బోటిక్స్ ఏర్పాటు చేసుకునేందుకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తం.
- రెడీమేడ్ దుస్తుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకుగాను మేర సహకార సంఘాలకు రూ.10 లక్షల వరకు తక్కువ వడ్డీ రుణాలు అందిస్తం.
- భవన నిర్మాణ పనులను సగరుల (ఉప్పరుల) వృత్తిగా గుర్తిస్తం. వారికి ఆపనులు లభించే విధంగా ప్రోత్సహిస్తం.
- తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మైనింగ్ లో 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తం.
- వడ్డెరులకు కావాల్సిన పనిముట్లను సబ్సిడీపై అందిస్తం.
- స్టోన్ క్రషింగ్ యూనిట్ల కోసం ప్రత్యేకంగా సంఘాలను ఏర్పాటు చేస్తం.
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రత్యేకంగా సంచార, ఉప సంచార కులాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను శాస్త్రీయ అధ్యయనం చేసి అభివృద్ధి ప్రణాళికను చేపడతం. వారికి అదార్ కార్డులు, రేషన్ కార్డులు మరియు వారికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతం.
- వీలైతే వ్యవసాయ భూమి వారికి కేటాయిస్తం. సంచార, ఉప సంచార కులాల వారికి హౌజింగ్ కాలనీలు కట్టిస్తం. వారి పిల్లల కోసం విద్యావకాశాలు కలిపిస్తం.
- గుర్తింపుకు నోచుకోని సంచార జాతులను గుర్తించి, అర్హత గల జాబితాలో చేరుస్తం.
- స్వయం ఉపాధి, ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటం.

# 13. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం



1. ఈబీసీల  కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తాం.
2. వీరి స్థితిగతుల ఆధారంగా ప్రత్యేక నిధులను ఏర్పాటు చేస్తాం.
3. ఈబీసీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్ షిప్ లు అందిస్తాం.
4. ఈబిసి యువతకు స్వయం ఉపాధి అవకాశాల కోసం బ్యాంకు రుణాల వెసులుబాటు కల్పిస్తాం.

# ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం

పేరుకు అగ్రవర్ణాలలో పుట్టినప్పటికీ ఆర్థికపరమైన అభివృద్ధి లేక ఆయా వర్గాలలో అనేక మంది ఇప్పటికీ సరియైన విద్య, ఉపాధి లేక నిరుపేదలుగా దుర్భరమైన జీవితాలను కొనసాగిస్తున్నారు. సమగ్రమైన సామాజిక న్యాయం జరగాలంటే సమాజంలో ఉన్న వర్గాలకు సమతుల్యంగా అభివృద్ధి ఫలాలను అందించాలనే బలమైన విశ్వాసంతో ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు పురోగతికోసం ఈ క్రింది ప్రణాళికను అమలు చేస్తాం.

- ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా ఈబీసీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ను ఏర్పాటు చేస్తాం. ఈ పరిధిలో రెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ, వెలమ కులాల వారికి, ఒక్కో కులానికి ఒక కార్పొరేషన్ ను ఏర్పరుస్తాం.
- అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్ లు మరియు ఫీజు రీఇంబర్స్ మెంటు ఇస్తాం.
- అర్హులైన నిరుపేద EBC విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించేందుకు రూ. 25 లక్షల OVERSEAS స్కాలర్‌షిప్ అమలు చేస్తాం.
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, వాస్తవిక పరిస్థితులను, స్థితిగతులను అధ్యయనం చేసి నిర్ణీత సమయంలో అభివృద్ధి ప్రణాళికలు రచించి వాటిని అమలు చేయడానికి నిర్దిష్టమైన మార్గదర్శకాలు తయారు చేసేందుకుగాను ఒక అధికారిక, చట్టబద్ధమైన అధ్యయన కమిటీలను వేర్వేరుగా ఏర్పాటు చేస్తాం.
- పైన పేర్కొన్న కులాలకు చెందిన ప్రజల సామాజిక, ఆర్థిక, స్థితిగతుల ఆధారంగా ప్రత్యేక నిధులు కేటాయించి ఆయా కులాల అభివృద్ధికి తోడ్పడతాం.
- ఆర్థికంగా వెనుకబడిన కులాల వారికి ఇండ్ల స్థలాలు అందిస్తాం. ఆ స్థలం కుటుంబంలో ఇంటి యజమానురాలైన మహిళ పేరుతో కేటాయిస్తాం.
- ఈబీసీ విద్యార్థుల కోసం, ప్రత్యేకంగా బాలికల కోసం వేర్వేరుగా ఈబీసీ హాస్టళ్ళు ఏర్పాటు చేస్తాం.
- నిరుద్యోగ యువతకు మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్కిల్ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి స్వయం ఉపాధి కొరకు బ్యాంకు లోన్ల వెసులుబాటు కల్పిస్తాం.
- నిరుపేద ఈబీసీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తాం.

# 14. మహిళలు / మహిళా సంఘాలు



- మహిళల వివాహ ఆర్థిక సహాయ నిమిత్తం రూ.1,50,116 లు ఇస్తం.
- మహిళా సంఘాలపై ప్రస్తుతం ఉన్న రూ.50 వేల వరకు రుణాన్ని మాఫీ చేస్తూ మహిళా సంఘాల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతం.
- అభయహస్తం పథకానికి పూర్వ వైభవం తెచ్చి పింఛన్‌ను రూ.500 నుంచి రూ.1,000 పెంచుతం. దీంతో పాటు ఆమ్ ఆద్మీ జనశ్రీ యోజన ను పునరుద్ధరిస్తం.

# మహిళలు / మహిళా సంఘాలు

తెలంగాణా రాష్ట్ర సాధనలో మహిళల పాత్ర మరవలేనిది. **"అన్నింటా సగం ఆకాశంలో సగం"** అన్నట్టుగా తెలంగాణా రాష్ట్ర కార్యదీక్షలో పురుషులతో సమానంగా పోరాటంలో ముందున్నరు. పురుషుల తో సమానంగా తాము కొంగులు బిగించి ఉద్యమానికి సై అంటూ రోడ్డెక్కిన్రు. రోజంతా వంటా వార్పులతో గడిపిన్రు. లాఠీ దెబ్బలకు వెనుదిరగకుండా బతుకమ్మ ఆటా పాటలతో హోరెత్తిచ్చిన్రు. బోనంతో నిరసన తెలిపిన్రు. ఉద్యమకదన రంగంలో వీరనారుల్లా కదం తొక్కుతూ నిలిచిన్రు. స్వరాష్ట్ర మొస్తే మహిళా సాధికారత సాధించుకోవచ్చని, పాలనలో, సామాజిక తెలంగాణా నిర్మాణంలో భాగస్వాముల మవుతామని కలలు కన్నరు. కాని మహిళలలంతా తన అక్కాచెల్లెంద్రని వారికి సముచిత స్థానం కల్పిస్తాడని, కేసీఆర్‌కు పట్టం కడితే మంత్రి వర్గంలో ఒక్క మహిళకు కూడా చోటివ్వకుండా పైగా నాసిరకం బతుకమ్మ చీరలిచ్చి అవమానించిండు. దాదాపు 6 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాల్లో పనిచేస్తున్న మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందించి వారి స్వావలంబనకు తోడ్పడితే ఆ పథకాన్ని తుంగలో తొక్కి మహిళల సాధికారతను దెబ్బతీసిండు. గడిచిన నాలుగేళ్లలో మహిళల అభ్యున్నతి కోసం కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టించిండు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలపై 2016 నుండి కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో వడ్డీలు చెల్లించక పోవడం వల్ల వడ్డీలేని రుణాల పథకం నీరుగారింది. మహిళా స్వావలంబన కోసం ఏర్పాటయిన స్వయం సహాయక బృందాల లక్ష్యాన్ని నీరుగార్చిండు. రాష్ట్రం ఏర్పాటయి నాలుగేళ్లు గడిచినా, మహిళా కమీషన్ ఏర్పాటు చేయలేదు. అట్టహాసంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ప్రచారం కోసం వాడుకుని మహిళల రక్షణను గాలికొదిలేసిండు. మహిళల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు చేస్తామని, గృహహింస చట్టాన్ని పటిష్ట పరుస్తామని మోసం చేసిండు. ఆడపిల్లల వంక చూస్తే వారి గుడ్లు పీకేస్తామని, వారి వంక ఎవరైనా చూడాలంటేనే భయపడేట్టు కఠిన నిర్ణయాలు తీసుకుంటానని హెచ్చరించి... గడిచిన నాలుగేళ్లుగా మహిళలు, యువతుల పై జరుగుతున్న అత్యాచారాల్లో దేశంలోనే 6 స్థానంలో నిలిపిండు. కేసీఆర్ మోసపూరిత విధానాలను తిప్పికొట్టి మహిళల అభ్యున్నతి కోసం ఈ కింది చర్యలను తీసుకుంటం.

- మహిళల వివాహ ఆర్థిక సహాయ నిమిత్తం రూ. 1,50,116 లు ఇస్తం.
- ప్రతి తెల్ల రేషన్ కార్డు కుటుంబానికి 6 LPG సిలిండర్లు ఉచితం.
- మహిళా సంఘాలపై ప్రస్తుతం ఉన్న రూ. 50 వేల వరకు రుణాన్ని మాఫీ చేస్తూ మహిళా సంఘాల రుణ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతం.
- రివాల్వింగ్ ఫండ్ క్రింద ప్రతీ స్వయంసహాయక సంఘానికి రూ. లక్ష తగ్గకుండా నగదును గ్రాంట్ రూపంలో ఇస్తం. ఇవి తిరిగి చెల్లించాల్సిన అవసరంలేదు.
- అభయహస్తం పథకానికి పూర్వ వైభవం తెచ్చి పింఛన్‌ను రూ. 500 నుంచి రూ. 1,000 పెంచుతం. దీంతో పాటు ఆమ్ ఆద్మీ జనశ్రీ యోజన ను పునరుద్ధరిస్తం.
- మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రూ. 500 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తం.
- ప్రభుత్వ స్కూళ్ళు, కాలేజీలలో సానిటరీ పాడ్స్ ను అన్ని ఉచితంగా పంపిణీ చేస్తం.
- షీ టీమ్స్ ను మరింత పటిష్ట పరిచి గ్రామాలకు, ఇతర పట్టణాలకు కూడా విస్తరిస్తం.
- ప్రతీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా 'ఒకేషనల్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ విశ్వ విద్యాలయాని'కి అనుసంధానంగా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తం.
- ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక మహిళా SI మరియు ఒక మహిళా పోలీస్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటం.
- అభయహస్తం పథకం కింద సహజ మరణానికి రూ. 30 వేల నుంచి రూ. 2.50 లక్షలకు, ప్రమాద మరణమైతే రూ. 5 లక్షల వరకు పెంచుతం.
- గ్రామ సమైక్య (డ్వాక్రా) సంఘాలకు రూ. 15 లక్షలతో, మండల సమాఖ్యలకు రూ. 30 లక్షలతో భవనాలు నిర్మిస్తం.
- సంవత్సరానికి రూ. 6 లక్షల ఆదాయ పరిమితికి దిగువన ఉన్న మధ్య తరగతి మహిళలను కూడా స్వయం సహాయక బృందాలుగా ఏర్పరిచి వడ్డీ లేని రుణాలను అందజేస్తం.

# మహిళలు / మహిళా సంఘాలు

- బంగారు తల్లి పథకాన్ని పునరుద్ధరిస్తం.
- సెర్ప్ లో పనిచేస్తున్న 4,262 ఉద్యోగులను క్రమబద్ధీకరించడం తో పాటు విలేజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, భీమమిత్ర వర్కర్లకు వేతనాన్ని రూ. 10 వేలకు పెంచుతం.
- మహిళా కమీషన్ పునరుద్దరిస్తం.
- తల్లిదండ్రులు చనిపోయిన మైనర్‌లకు విద్య మరియు సామాజిక భద్రతను చేపడుతం.
- మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి ఉన్నం.
- మహిళా అధ్యాపక మరియు అద్యాపకేతర సిబ్బందికి ప్రభుత్వ చట్టం ప్రకారం జీతభత్యాలతో కూడుకొని 6 నెలలు ప్రసూతి సెలవులు ఇచ్చే విధంగా చర్యలు చేపడతం.
- తెలంగాణ సమాజంలో 53% మహిళలు రక్త హీనతతో బాధపడుతున్నారు. వారి సంరక్షణ కోసం MILLET ఆధారిత PRE-COOCKED పొట్లాలు, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేస్తం.
- ప్రతీ గర్భిణీ మహిళకు ప్రసవించేవరకు పుష్కలంగా ప్రోటీన్, ఐరన్, విటమిన్లు లభించే పౌష్టికాహారాన్ని PHC, మెటర్నిటీల ద్వారా ఉచితంగా అందిస్తం.
- ఒంటరి మహిళ, వితంతువులకు మరియు వృద్దులకు ఇంటి వద్దనే ఆన్ లైన్ విధానంలో పెన్షన్ అందిస్తం.
- గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రిస్తం.
- అటవీ సంపద కాపాడడంలో మహిళలకు తగు స్థానాన్ని కల్పిస్తం.
- మహిళల పై జరుగుతున్న అత్యాచారాల నిర్మూలనకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి త్వరితగతిన శిక్షలు పడేవిధంగా చట్టాన్ని మరింత మెరుగుపరిచి అమలు చేస్తం.
- మహిళా రైతులకు, మహిళా రైతు కార్మికులకు, కౌలు వ్యవసాయ మహిళలకు గుర్తింపు కార్డులు ఇస్తం.
- మహిళలను రైతులుగా గుర్తించటంలో మొదటి అడుగుగా మహిళా రైతులందరూ పంచాయితీ నుండి పై స్థాయి వరకు స్వయం సాగుదారులుగా వ్యవసాయ కూలీలుగా, కౌలురైతులుగా, పశు పెంపకందారులు గా రిజిష్టర్ చేసుకునే పద్ధతిని చేపడుతం.
- ప్రభుత్వ భూ పంపిణీ కార్యక్రమాల్లో భూమిని పొందిన ఎస్సీ, ఎస్టీ మరియు వెనుకబడిన తరగతుల మహిళలు మొదటి తరం రైతులు, కొత్త తరం కౌలు రైతులు అందరికి 3 నుంచి 5 సంవత్సరాల వరకు వ్యవసాయంలో నిలదొక్కుకోవడానికి అవసరమైన ఉత్పాదకాలు, పంట రుణాలు, సాగునీటి వసతి, మార్కెటింగ్ సహకారాలను అందిస్తం.
- వ్యవసాయం చేస్తున్న ఒంటరి మహిళలను, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలలోని మహిళను ప్రత్యేక కేటగిరిగా గుర్తించి వారికి జీవనోపాధి కల్పిస్తం.
- మహిళల భూమి హక్కులను పరిశీలించి రికార్డులలో పక్కాగా నమోదు చేస్తం, గ్రామస్థాయినుంచి పై దాకా భూమి సంబంధిత రికార్డులు అన్నింటిలోనూ మహిళల పేరును నమోదు చేయాలనే ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తం. పహణీలోనూ, 1 బి రిజిష్టర్ లోనూ సాగుదారుల కాలంలో మగవారితో పాటు వారి భార్య పేరు కూడా నమోదు చేయిస్తం.

# 15. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం





1. సిపియస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలయ్యేలా కృషి చేస్తం.
2. కొత్త పీఆర్సీ ని ఏర్పాటు చేస్తం.
3. జీవో 31 ను అమలు చేసి ప్రమోషన్ల లో అవకాశాలు కల్పిస్తం.
4. ఉద్యోగుల పై భారం తగ్గించేందుకు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తం.
5. కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి, రెగ్యులరైజ్ పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేస్తం.

# ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం

తెలంగాణా రాష్ట్రం సాకారం చేసేందుకు 42 రోజుల పాటు ఉద్యోగులంతా తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాటం చేసిన్రు. అన్ని సంఘాలను కలుపుకుని సకలజనుల సమ్మె చేపట్టి ఉద్యమం ఉధృతంగా మారేందుకు దోహదం చేసిన్రు. నాడు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగంలోని ఉద్యోగులు, సకలజనులు చూపిన పోరాట పటిమను, తెగువను గౌరవించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన్రు. కాని తమ జీవితాలను ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యోగులు, టీఆర్ఎస్ పాలనలో కనీస హక్కుల సాధన కోసం రోడ్లెక్కాల్సిన దుస్థితి కలిగింది. తెలంగాణా వస్తే తమ హక్కులు సాధించుకోవచ్చని, తమ కలలు నెరవేరుతాయని భావించిన ఉద్యోగుల ఆశలు అడియాసలు అయ్యాయి. స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు కొందరు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల జీవితాలను, వారి భవితవ్యాన్ని ఫణంగా పెట్టి లబ్ధిపొందిన్రు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా తమ కనీస హక్కుల సాధన కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నరు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగులు సమస్యలను కాంగ్రెస్ పార్టీ గుర్తించింది. ఇందుకోసం రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను నెరవేరుస్తుందని తెలియజేస్తున్నం.

- సీపీఎస్ విధానం రద్దు (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) చేసి పాత పెన్షన్ విధానం అమలయ్యేలా కృషి చేస్తం.
- కొత్త PRC ద్వారా 1.7.2018 నుండి ఆర్థిక ప్రయోజనాలు అమలయ్యేడి విధంగా, గత PRC లో లాగా నోషనల్ ఫిక్సేషన్స్ లేకుండా, మంచి ఫిట్మెంట్ (Fitment) తో కూడిన PRC అమలు చేస్తం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచుతం.
- 'తెలంగాణా ఇంక్రిమెంట్' (Telangana Increment) ను ఉద్యోగ విరమణ సమయంలో 'పే' (Pay) లో కలిపివేస్తం.
- ఆంధ్రాలో పనిచేస్తున్న తెలంగాణా ఉద్యోగులను తెలంగాణాకు తిరిగి రప్పిస్తం.
- ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం (AAS) ను 5/10/15/20/25 సంవత్సరాలుగా సవరిస్తం.
- కామన్ కేటగిరీలుగా వ్యవహరిస్తున్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ మరియు సూపరింటెండెంట్ లకు మెరుగైన స్కేల్ (Scales) లను ఇస్తం.
- ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి, శ్రమ దోపిడీని నియంత్రించే విధంగా చర్యలు తీసుకుంటం.
- **ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తం.** ఆర్టీసీ ఉద్యోగస్థులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జీతభత్యాలు చెల్లిస్తం. ఆర్టీసీ ఉద్యోగస్థుల తలిదండ్రులకు పెన్షన్ మరియు ఆరోగ్య శ్రీ లో ఉచిత వైద్యాన్ని అందిస్తం. వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రతతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తం.
- టీచర్ల పదోన్నతులను పూర్తి చేస్తూ, భాషా పండితులకు, PET మరియు స్పెషల్ టీచర్లకు న్యాయం చేస్తం.
- కాంట్రాక్టు ఉద్యోగులను చట్టపరంగా, నియమ నిభందనల కనుగుణంగా రెగ్యులరైజ్ చేస్తం.
- ప్రభుత్వ ఉద్యోగులకు అర్హులైన వారికి ఇంటి స్థలాలు, కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటం.
- కొత్తగా అమలులోకి వచ్చిన జోనల్ విధానాన్ని పునఃసమీక్షిస్తం.
- Employees Health Scheme (EHS) ను పకడ్బందీగా అమలు చేస్తూ, ప్రతి ఉద్యోగికి, వారి కుటుంబాలకు విధిగా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తం. వారి ఆరోగ్య సంరక్షణ కోసం యోగా, మెడిటేషన్, నాణ్యమైన జీవన విధానంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తం.
- మహిళా ఉద్యోగులకు జీతభత్యాలతో కూడిన 6 నెలలు ప్రసూతి సెలవులు ఇచ్చే విధంగా చర్యలు చేపడతం.
- గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రాలో పనిచేస్తూ వివిధ అనారోగ్య సమస్యలతో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటం.
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం వయోపరిమితి పెంచి కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ లలో అవకాశం కల్పిస్తం.
- వేసవి సెలవుల్లో బదిలీలను చేపట్టి ఉద్యోగులకు, వారిపిల్లలకు ఏ విధమైన ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటం.
- కొత్త జిల్లాల కు అనుగుణంగా క్యాడర్ స్ట్రెంగ్థ్ (Cadre Strength) పెంచి ఉద్యోగాల భర్తీ చేపట్టి

# ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం

నిరుద్యోగుల అవకాశాలను మెరుగుపరుస్తం.

- సర్వీసు పెన్షనర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తం. 15 ఏళ్లు దాటితే పెన్షనర్స్ కు ఇప్పుడు ఇస్తున్న డబుల్ పెన్షన్ విధానాన్ని మార్చి, 70 సంవత్సరాలు దాటిన పెన్షనర్లకు 15 శాతం పెన్షన్ ను అదనంగా ఇస్తం.
- 90 సంవత్సరాలు దాటిన వారికి 100 శాతం పెన్షన్ పెంచాలని ఉద్యోగులు చేస్తున్న డిమాండ్ను పరిశీలిస్తం.
- 1996, 1998, 2002 డీఎస్సీల నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చే అంశాన్ని సానుభూతితో పరిశీలించి వారికి తగిన న్యాయం చేస్తం.
- ఏకీకృత సర్వీస్ నిబంధన అమలుకు న్యాయపరమైన ఆటంకాలు తొలగించి ఉద్యోగులకు లాభం చేకూరుస్తం.
- జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ లకు అడ్డంకిగా ఉన్న జీవో నెంబర్ 223ని రద్దు చేసి జీవో 302 ప్రకారం 40 శాతం జూనియర్ లెక్చరర్ లకు ప్రమోషన్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తం.
- 398 స్పెషల్ టీచర్ల సమస్య పరిష్కరిస్తం.
- అన్ని జిల్లా కేంద్రాలలో వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తం.
- ఎయిడెడ్, రెసిడెన్షియల్, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలో మరియు పబ్లిక్ సెక్టార్ రంగంలో పనిచేస్తున్న వారికి, పదవీ విరమణ పొందిన వారికి వైద్య విధాన పరిషత్తు ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ చేస్తం.
- హెల్త్ కార్డుల ద్వారా రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యము అందించుటకు తగు చర్యలు చేపడతం.
- పండిత్ మరియు పిఇటీ పోస్టులన్నిటినీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు లాభం చేకూరుస్తం.
- అప్ గ్రేడ్ చేసిన పోస్టులను భాష పండితులకు పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తం.
- క్రీడాకారులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తం.
- ఉద్యోగ విరమణ పొందిమళ్ళీ ప్రభుత్వ సర్వీస్‌లో కొనసాగుతున్న వారిని తొలగించి ఆ స్థానాలలో రెగ్యులర్ ఉద్యోగుల సేవలు తీసుకుంటం.
- కారుణ్య నియామకాలను ఒకే యాజమాన్యంలో నియమించాలన్న నిభంధనను ఉపసంహరించి ఎక్కడైనా ఉద్యోగం కల్పించే వెసులు బాటు కల్పిస్తం.
- వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం పెట్టే పాఠశాలల టీచర్లకు తగు న్యాయం చేస్తం.
- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయలకు ఉన్నతచదువులకు వెళితే పూర్తి స్థాయి వేతనం చెల్లించే పాత విధానాన్ని పునరుద్ధరిస్తం.
- ఫారెస్ట్ డిపార్టుమెంటులో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరిస్తం.
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను పునరుద్ధరిస్తం.
- మీసేవ సెంటర్లలో పనిచేసే ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు చట్టపరమైన హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటం.
- సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మేరకు, కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రైవేటు వైద్యశాలలో పనిచేసే నర్సింగ్ సిబ్బంది కనీస వేతనాలను అమలు జరిగేలా ప్రభుత్వ ఉత్తర్వులను జారిచేస్తం.
- తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నర్సింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు క్యాలెండరు ప్రకటిస్తం.
- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన నర్సింగ్ డైరెక్టరేట్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి నర్సింగ్ కార్యకలాపాలు అక్కడి నుండే కొనసాగేలా ఉత్తర్వులు జారీచేసి అమలు చేస్తం.
- మన రాష్ట్రంలో జెండర్ తో నిమిత్తం లేకుండా మేల్ నర్స్ కూడా ఫిమేల్ నర్స్ లకు కూడా సమాన ఉద్యోగ అవకాశాలు కలిపిస్తం.
- ప్రైవేటు వైద్య రంగంలో పనిచేసే పారామెడికల్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాలు అమలు పరుస్తం.
- నర్సింగ్ విద్యార్థులకు స్కాలర్ షిప్ మరియు స్టైఫండ్ వెంటనే పెంచుతం.
- కేంద్ర సర్కార్ సవరించిన హోదాను స్టాఫ్ నర్స్ నుంచి నర్సింగ్ ఆఫీసర్ గా మార్చుతం.
- రాష్ట్రంలో ప్రభుత్వ స్థలంలో పేద నర్సింగ్ కుటుంబాలకు ప్రభుత్వం తరుపున నర్సింగ్ ఆఫీసర్స్ కాలనీ

# ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం

ఏర్పాటుకు కృషి చేస్తం.

- వైద్య శాఖలో పనిచేస్తున్న నర్సులకు కి హెల్త్ కార్డులు ఇస్తం.
- ప్రైవేటు స్కూళ్ళలో, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలలో, మరియు వృత్తి విద్యా కళాశాలలలో పని చేస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఉద్యోగ గుర్తింపు కార్డులు, 12 నెలల వేతనం, ఉద్యోగ భద్రత, PF, గ్రాట్యుటి, రూ. 5 లక్షల ఆరోగ్య భీమాతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించేలా చట్టం చేస్తం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బందికి ఖచ్చితంగా సెలవు దినాలు అమలు చేస్తం.
- సైనిక్ బోర్డులో ఉన్న ఖాళీలను మాజీ సైనికులతోనే భర్తీ చేస్తం.
- పంజాబ్ మహారాష్ట్ర తరహాలో మాజీ సైనికుల కొరకు ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తం.
- సైనిక విభాగంలో తెలంగాణ రెజిమెంట్ విభాగాన్ని తయారు చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తం.
- మాజీ సైనికులకు 200 చ.గ. ల ఇంటి స్థలంతో పాటు 5 ఎకరాల సాగు భూమిని ఇస్తం. ప్రతి జిల్లాలో మాజీ సైనికులకు 'సైనికి కాలనీ' లను నిర్మిస్తం. గృహ నిర్మాణానికి రూ.5 లక్షల రుణాన్ని మంజూరు చేస్తం. అదనంగా మరో రూ.5 లక్షల ఋణం ఇచ్చి దానిపై వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది.
- గతంలో మాజీ సైనికులకు కేటాయించిన భూములపై పూర్తి యాజమాన్య హక్కులు వారికే చెందేలా సత్వర చర్యలు తీసుకుంటం.
- మాజీ సైనికుల పిల్లల విద్యకు 2 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తం. ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తం.
- స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ గా నియమించబడిన మాజీ సైనికులను హోం శాఖ పరిధిలోకి తీసుకుని వచ్చి వారికి సాధారణ పోలీసులకిచ్చే ప్రయోజనాలను కల్పిస్తం.
- శౌర్య పథకము మరియు గ్యాలంటరీ అవార్డీలకు నగదు బహుమతిని పెంచుతం.
- వీరమరణం పొందిన సైనికులకు ఇచ్చే పరిహారాన్ని గణనీయంగా పెంచుతం. వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తం.
- మాజీ సైనికుల సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకుంటం.

# 16. న్యాయవాదుల సంక్షేమం



- రూ. 300 కోట్లతో న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం.
- తెలంగాణా బార్ కౌన్సిల్ కు ఏటా రూ.10 కోట్లు గ్రాంటుగా అందజేస్తాం.
- కోర్టులు ఉన్న ప్రతి జిల్లా కేంద్రంలో అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల పట్టాలు ఇస్తాం.
- కొత్తగా నమోదైన రెగ్యులర్ ప్రాక్టీసులో ఉన్న న్యాయవాదులకు, జూనియర్ న్యాయవాదులకు ఒక సంవత్సరం పాటు నెలకు రూ. 5 వేల స్టైఫెండ్ ఇస్తాం.
- న్యాయవాది మరణిస్తే ఇచ్చే డెత్ బెనిఫిట్స్ ను రూ.8 లక్షలకు పెంచి వారి కుటుంబాలను ఆదుకుంటాం.

# న్యాయవాదుల సంక్షేమం

స్వాతంత్ర్య సంగ్రామం, తెలంగాణా ఉద్యమం. ఈ రెండు గొప్ప పోరాటాల్లో మాత్రమే న్యాయవాదులు తమ నల్ల కోట్లతో నిరసన ప్రదర్శనలు చేసి, తమ వృత్తిని పక్కకు బెట్టి ఉద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నరు. ఉద్యమకారులు, విద్యార్థులపై మోపిన అక్రమ కేసులను ఎదుర్కొని వారికి రక్షణ కవచంలా నిలిచిన్రు. కాని గడిచిన నాలుగేళ్లుగా ఎన్నో హామీలిచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి చేసిందేమీ లేదు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే న్యాయవాదుల సంక్షేమానికి ఈ కింది హామీలను నెరవేరుస్తుంది.

- రూ. 300 కోట్లతో న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తం.
- తెలంగాణా బార్ కౌన్సిల్ కు ఏటా రూ. 10 కోట్లు గ్రాంటుగా అందజేస్తం.
- కోర్టులు ఉన్న ప్రతి జిల్లా కేంద్రంలో అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల పట్టాలు ఇస్తం
- కొత్తగా నమోదైన రెగ్యులర్ ప్రాక్టీసులో ఉన్న న్యాయవాదులకు, జూనియర్ న్యాయవాదులకు ఒక సంవత్సరం పాటు నెలకు రూ. 5 వేల స్టైఫెండ్ ఇస్తం.
- న్యాయవాది మరణిస్తే ఇచ్చే డెత్ బెనిఫిట్స్‌ను రూ. 8 లక్షలకు పెంచి వారి కుటుంబాలను ఆదుకుంటం.
- SC, ST సబ్ ప్లాన్ క్రింద అడ్వకేట్ సొంతంగా ఆఫీసు ఏర్పాటు కొరకై నిధులు మంజూరు చేస్తం.
- న్యాయవాదుల కమ్యూనిటీ హాల్ మరియు రిక్రియేషన్ క్లబ్బు కొరకై 2 ఎకరాల భూమి మంజూరు చేస్తం.
- అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల పట్టాలు ఇస్తం.
- న్యాయవాదులను స్పెషల్ మేజిస్ట్రేట్లుగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులలో మరియు జిల్లా ఫోరంలలో నియమించేందుకు కృషి చేస్తం.
- న్యాయవాదులకు స్పెషల్ ట్రైనింగ్ కొరకు జుడీషియల్ అకాడమీ ఏర్పాటు చేస్తం.
- న్యాయవాదులకు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్యభీమా పథకాన్ని కల్పిస్తం.
- కేసుల సత్వర పరిష్కారానికి, అవసరానికనుగుణంగా కోర్టుల సంఖ్యను పెంచుతం.

# 17. జర్నలిస్టుల సంక్షేమం







- రూ. 200 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం.
- 58 సంవత్సరాల వయస్సు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తాం.
- మరణించిన జర్నలిస్టు కుటుంబాలకురూ. 2 లక్షల నగదుతో పాటు 5 సంవత్సరాలు నెలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం ఇస్తాం.

# జర్నలిస్టుల సంక్షేమం

ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం పత్రికారంగం (మీడియా). తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన జర్నలిస్టులు (ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా) తెలంగాణాకు జరిగిన అన్యాయాన్ని అడుగడుగునా ఎత్తిచూపి ఉద్యమకారుల త్యాగాలను సమాజానికి కళ్లకు కట్టినట్టు చూపారు. ఉద్యమ ఆకాంక్షలను తమ స్ఫూర్తిదాయక రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన్రు. గడిచిన నాలుగేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకుంటామని చెప్పి మోసగించింది. కానీ జర్నలిస్టుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కింది హామీలను నెరవేరుస్తుందని తెలియజేస్తున్నం.

- రూ. 200 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తం.
- 58 సంవత్సరాల వయస్సు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తం.
- మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు రూ. 2 లక్షల నగదుతో పాటు 5 సంవత్సరాలు నెలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం ఇస్తం.
- సెంట్రల్ వేజ్ బోర్డు తరహాలో స్టేట్ వేజ్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రింట్ మీడియాకు సమానంగా ఎలక్ట్రానిక్ మీడియాకు కూడా జీతభత్యాలు ఇచ్చే ప్రయత్నం చేస్తం.
- 'జర్నలిస్టు హెల్త్ స్కీం' ను పకడ్బందీగా అమలు చేసి ఇందులో అన్ని కార్పొరేట్ ఆసుపత్రులద్వారా మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటం.
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తం.
- ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షల జీవిత భీమా ద్వారా కుటుంబాలను ఆదుకుంటం.
- రిటైర్డ్ జర్నలిస్టులకు వృధ్యాప్య పెన్షన్లు అమలు చేస్తం.
- మరణించిన జర్నలిస్టు కుటుంబానికి పెన్షన్ ను రూ. 3 వేల నుండి రూ. 5 వేలకు పెంచుతం.
- వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని సవరిస్తూ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను కూడా దాని పరిధిలోనికి తీసుకువస్తం. పత్రికా, భావవ్యక్తీకరణ మరియు స్వతంత్ర జర్నలిజాన్ని కాపాడుతం.
- జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, సీనియర్ జర్నలిస్టులచే ఓ సంఘాన్ని ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటం.
- ప్రెస్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ భవన నిర్మాణముకోసం నిధులు మరియు భూమి కేటాయిస్తం.
- ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇస్తం.
- ప్రెస్ అకాడమీ ద్వారా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా శిక్షణ పొందిన వారికే ఆయా మీడియా సంస్థలలో ఉద్యోగులుగా తీసుకునేలా చర్యలు చేపడుతం.
- మీడియా సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కనీస వేతనాలు అమలు అయ్యేలా చూస్తం. ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటం.
- పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను మరియు స్వతంత్ర జర్నలిజాన్ని కాపడుతం.

# 18. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం




- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటిస్తం.

- విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి, వారికి తగిన సహాయం అందించేందుకు 24 గంటల టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తం.

# గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం

బొంబాయి – దుబాయి – బొగ్గుబాయి అనే నినాదంతో తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో ప్రవాస భారతీయులు మరీ ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వెళుతున్న కార్మికుల పాత్ర మరవలేనిది. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నరు. బతుకమ్మ, దసరా, బోనాలు సహా అన్ని తెలంగాణా పండుగలను, సాంస్కృతిక కార్యక్రమాలను విదేశాల్లో నిర్వహిస్తూ నీళ్లు, నిధులు, నియామకాల మీద ప్రజలకు అవగాహన కల్పించే పాటలతో ప్రజల్లో ఉద్యమ ఆకాంక్షను పెంపొందించడంలో గల్ఫ్ కార్మికులు ఎంతో కృషి చేసిన్రు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైతే గల్ఫ్ కార్మికుల సంక్షేమంకోసం రూ. 100 కోట్లతో నిధిని ఏర్పాటు చేస్తామని వాగ్దానాలు చేసిన కేసీఆర్, తాను ప్రవేశపెట్టిన నాలుగు బడ్జెట్ లలో గల్ఫ్ కార్మికుల కోసం ఒక్క రూపాయి కేటాయించకుండా అరచేతిలో వైకుంఠం చూపిండు. గల్ఫ్ కార్మికుల వలసల వల్ల రాష్ట్రానికి ప్రతి నెలా రూ.1500 కోట్ల ఆదాయం వస్తున్నా వారి సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదు.

బతుకమ్మ, దసరా పండుగలప్పుడు స్టేజీ షోల కు గల్ఫ్ వెళ్లిన ఎన్నారై శాఖ మంత్రి కేటీఆర్, ఎంపీ కవిత లు ఏనాడూ కార్మికుల కష్టాలను గట్టెక్కించే ప్రయత్నం చేయలేదు. గల్ఫ్ కార్మికుల కష్టాల కడగళ్లను కడతేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న 10 లక్షల మంది తెలంగాణా గల్ఫ్ కార్మికులకు ఒయాసిస్సులాంటి చల్లని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని తెలియజేస్తున్నం.

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో సమగ్ర ఎన్నారై పాలసీ ప్రకటిస్తం.
- గల్ఫ్ కార్మికుల సంక్షేమ నిధికి ప్రతి ఏటా రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయిస్తం.
- గల్ఫ్ లో మృతి చెందిన వలసకార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తం (గల్ఫ్ నుండి వాపస్ వచ్చిన 6 నెలల లోపు ఇక్కడ మరణించిన వారికి కూడా వర్తింపు).
- విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి, వారికి తగిన సహాయం అందించేందుకు 24 గంటల టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తం.
- ఇమ్మిగ్రేషన్ అధికారుల సహకారంతో నకిలీ ఏజెంట్ల మోసాలపై నిఘా ఏర్పాటు చేసి, దొంగ ఏజెంట్లను కఠినంగా శిక్షిస్తం.
- కార్మికుల వలసలను నివారించేందుకు వారికి అనేక రంగాల్లో "ఒకేషనల్, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ విశ్వ విద్యాలయాని" కి అనుసంధానంగా స్కిల్ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి స్వదేశంలోనే స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తం.
- అనారోగ్య కారణాలతో స్వదేశానికి తిరిగి వచ్చిన వారికి వైద్య సదుపాయాలను కల్పిస్తం.
- విదేశాలలో ఉన్నత విద్య కొరకు తీసుకున్న బ్యాంకు రుణాలపై అర్హులైన విద్యార్థులకు వడ్డీని మాఫీ చేస్తం.
- TOMCOM ను లేబర్ డిపార్టుమెంటు పరిధిలో నుండి తప్పించి ఎన్నారై కార్పోరేషన్ పరిధిలోకి తెస్తం.
- గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్న వలసకార్మికులకు, ఎన్నారైలకు న్యాయ సహాయం చేస్తం.
- గల్ఫ్ వలసకార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ లతో కూడిన 'ప్రవాసీ యోగక్షేమ' అనే పథకాన్ని ప్రవేశపెడతం.
- ఆహార భద్రత, పెన్షన్ మరియు ఆరోగ్యశ్రీ పథకాన్ని గల్ఫ్ కార్మికులకు, వారి కుటుంబాలకు వర్తింపచేస్తం.
- అమెరికా తరహాలో ఎన్నారై పౌరుల లిస్టు తయారు చేసి వారి యోగక్షేమాలు తెలుసుకుంటం.
- గల్ఫ్ కార్మికులకు ఫేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా చేరువై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషిచేస్తం.
- గల్ఫ్ దేశాలకు వెళుతున్న వారికి ఇంగ్లీష్, మరియు అరబిక్ భాష అర్థం చేసుకుని, అక్కడి ఆచార వ్యవహారాలు, సంస్కృతిపై తగిన అవగాహన కల్పించడానికి మొబైల్ యాప్ తయారు చేసి శిక్షణ ఇస్తం.
- గల్ఫ్ దేశాల్లోని తెలుగు స్వచ్ఛంద సంస్థలను రాజకీయాలకు అతీతంగా సంఘటిత పరిచి తద్వారా కార్మికులకు మద్దతుగా

# గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమం

నిలిచేలా కృషి చేస్తం.

- మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి, రిక్రూటింగ్ వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేస్తం. అవగాహన సదస్సులు నిర్వహిస్తం.
- గల్ఫ్ కు వెళ్ళడానికి అవసరమైన 'గమ్కా' మెడికల్ చెకప్ చార్జీలను (రూ.4 నుండి 5 వేలు) ప్రభుత్వం ద్వారా రీఎంబర్సుమెంటు చేస్తం.
- గల్ఫ్ కు ఉద్యోగానికి వెళ్ళడానికి చట్టబద్దంగా రిక్రూటింగ్ ఏజెన్సీలకు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీలను, ఇతర ఖర్చులను బ్యాంకుల ద్వారా రుణాల ఇప్పిస్తం.
- ప్రతి జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎన్ఆర్ఐ విభాగాలను ఏర్పాటు చేస్తం.
- రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో వలసలపై అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేస్తం.
- నేషనల్ అకాడమి ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) కేంద్రాలను బలోపేతం చేసి, నైపుణ్య శిక్షణ కేంద్రాలను ప్రతి సబ్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేస్తం.
- ప్రతి ఏటా ప్రవాసి తెలంగాణ దివస్ అధికారికంగా నిర్వహిస్తం.
- గల్ఫ్ దేశాల్లోని ప్రవాసీ తెలంగాణ స్వచ్ఛంద సంస్థలను గుర్తించి, వారి ద్వారా సమస్యలను పరిష్కరిస్తం.
- రాష్ట్ర ప్రభుత్వం తరుపున దుబాయి, సౌదీ అరేబియా దేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను నియమించి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తం.
- హైదరాబాద్ లో సౌదీ కాన్సులేట్, యుఏఇ కాన్సులేట్ ల ఏర్పాటుకు ప్రయత్నిస్తం. ఎంబసీలలో తెలుగు మాట్లాడే అధికారులను నియమించేలా ప్రయత్నిస్తం.

# 19. బాలల హక్కులు - సంక్షేమం

- ప్రభుత్వ స్కూల్ లకు వెళ్ళే విద్యార్థులకు రూ.300 నుండి 500 వరకు స్కాలర్ షిప్ ఇస్తం.

- విద్యా హక్కు చట్టాన్ని సవరించి 3 నుంచి 18 సంవత్సరాల బాలలకు వర్తించేలా చర్యలు చేపడతం.



- పసిపిల్లల అమ్మకాలను కఠిన చట్టాలతో నియంత్రిస్తం. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటం.

- బాలకార్మిక నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేస్తం. బాల కార్మిక నిర్మూలనకు స్థానిక స్వచ్ఛంద సంస్థలు వినియోగిస్తం.

# బాలల హక్కులు - సంక్షేమం

నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడి నిజం చేయాలంటే బాలల హక్కులను పరిరక్షించడం, దేశ పౌరులుగా మనందరి బాధ్యత. సమాజంలో అందరిలాగే చిన్నారులకు కొన్ని హక్కులు ఉన్నాయి. మెరుగైన సమాజం అభివృద్ధి చెందాలంటే బాలల సర్వతోముఖాభివృద్ధి, రక్షణ. తగిన న్యాయాన్ని కల్పించడం, నిర్లక్ష్యానికి గురైన బాలలు మరియు ప్రత్యేక బాలల యెడల శ్రద్ధ, లైంగిక వేధింపులు, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. జాతిని సవాలు చేస్తున్న బాలకార్మిక సమస్యను నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటం. అయితే ఇది సామాజిక-ఆర్థిక సమస్యలతో ముడిపడి తల్లి తండ్రుల దారిద్ర్యం, నిరక్షరాస్యత వల్ల ఇంకా అట్టడుగు వర్గాల ప్రజల్లో కొనసాగుతోంది. దీన్ని పరిష్కరించడానికి ప్రభుత్వాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర జనాభాలో దాదాపు 33 శాతం బాలబాలికలున్నారు. దురదృష్టవశాత్తూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు బాలల హక్కుల పట్ల తగిన శ్రద్ధ చూపడంలో విఫలమైంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక బాలల అభివృద్ధి, సంరక్షణ కోసం చట్టాలను పటిష్టంగా అమలు చేస్తం. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపుతం.

- ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులకు రూ.300 నుండి 500 వరకు స్కాలర్ షిప్ ఇస్తం.
- విద్యా హక్కు చట్టాన్ని సవరించి 3 నుంచి 18 సంవత్సరాల బాలలకు వర్తించేలా చర్యలు చేపడతం.
- బాలకార్మిక నిషేధ చట్టం పకడ్బందీగా అమలు చేస్తం. బాల కార్మిక నిర్మూలనకు స్థానిక స్వచ్ఛంద సంస్థలు వినియోగిస్తం.
- బాలల హక్కుల పరిరక్షణకై స్టేట్ కమిషన్ ఏర్పాటు చేస్తం, ప్రతి జిల్లాలో బాలల సంక్షేమ కమిటీ, అనాథ పిల్లలకుల ప్రత్యేక వసతి గృహముతో పాటు ఆట పాటలకు ఏర్పాట్లు చేస్తం.
- పసిపిల్లల అమ్మకాలను కఠిన చట్టాలతో నియంత్రిస్తం. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటం.
- తెలంగాణ అన్ని జిల్లాలలో బాల భవనాల నిర్మాణాన్ని చేపట్టి తగిన సిబ్బంది, నిధులు సమకూర్చుతం.
- విద్యా సామర్థ్యాలను అందించే ప్రక్రియలను పర్యవేక్షించడానికి స్వయం ప్రతిపత్తి గల విద్యా కమిషన్ ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తం.
- బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ను కఠినంగా అమలు చేస్తం.
- అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపి మరియు కంటి అద్దాలు అందిస్తం.
- వినికిడి లోపం ఉన్న పిల్లలకు సైగ భాష నేర్పించే ఏర్పాట్లు మరియు వినికిడి పరికరాలు సమకూరుస్తం.బధిరుల విద్యకోసం ప్రత్యేక సహాయం చేస్తం.
- బాలల సమస్యలపై ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేస్తం.
- అనాథ బాలబాలికలకు ఉచిత ఆరోగ్య భీమా కార్డులను వారికి ఉద్యోగం వచ్చే వరకు కల్పిస్తం.
- అర్హత కలిగిన మానసిక నిపుణులను అన్ని స్కూల్స్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటం.
- ప్రభుత్వం ద్వారా బాలబాలికల అనాథాశ్రమాలను ఏర్పాటు చేస్తం.

# 20. దివ్యాంగుల సంక్షేమం



**స్టడీ సర్కిల్**
ప్రతి జిల్లా కేంద్రంలో
స్టడీ సర్కిల్ ను
ఏర్పాటు చేస్తం

**రిజర్వేషన్లలు**
అన్ని ప్రభుత్వ శాఖల్లో
రిజర్వేషన్లను ఖచ్చితంగా
అమలయ్యేలాచేస్తం.

**ఉద్యోగాలు**
బ్యాక్ లాగ్ ఉద్యోగాలను
వెంటనే భర్తీ చేస్తం.

**35**
**కిలోల సన్నబియ్యం**
ప్రతి కుటుంబానికి
35 కిలోల సన్నబియ్యం
ఉచితంగా అందజేస్తం.

**దివ్యాంగుల చట్టం**
2017దివ్యాంగుల చట్టం
తెలంగాణా రాష్ట్రంలో
అమలయ్యేలాచూస్తం.

# దివ్యాంగుల సంక్షేమం

అన్ని అవకాశాలు, సౌకర్యాలు ఉన్న వ్యక్తి సాధించేది విజయం. అయితే ప్రత్యేక పరిస్థితులను ఎదుర్కొంటూ అవరోధాలను, అసౌకర్యాలను సోపానాలుగా మలుచుకొని ఒక వ్యక్తి సాధించే విజయం చరిత్రగా నిలుస్తుంది. స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కెల్లర్, బ్రెయిలీ, సుధా చంద్రన్ వంటి వారెందరో ఇందుకు ప్రతీకలు. మొన్నటి పారా ఒలింపిక్స్ లో విజయం సాధించి భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ దేశాలన్నింటి కంటే ఉన్నతస్థాయిలో ఎగురవేసి మరియప్పన్ తంగవేలు చరిత్ర సృష్టించిన్రు. వీరి విజయాలు దివ్యాంగులకే కాదు, సామాన్యులకు సైతం ఆదర్శప్రాయం. ఇలాంటి విజయాలను మరింత మంది దివ్యాంగుల నుంచి ప్రపంచానికి అందించాలనే సంకల్పంతో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని తెలియజేస్తున్నం.

తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 5.1 లక్షల మంది అంగవైకల్యం కలిగినవారు ఉన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతున్నా అవి అసలు దివ్యాంగులకు చేరడంలేదు. వారి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేయాల్సిన ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదు. గతంలో రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులను గుర్తించి వారిలో అర్హులైన వారికి అంత్యోదయ కార్డులను అందించి వారికి ప్రతినెల చౌక దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం అందజేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించినా ఇంత వరకు అవి అందలేదు. కూలీ పనులు చేసుకోలేని నిరుపేద దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు ఇస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. విద్యాహక్కు చట్టం, ప్రత్యేక బిల్లు, రాజకీయ రిజర్వేషన్లు అంగవైకల్యం గల మహిళలకు ప్రత్యేక విద్యా సౌకర్యం ప్రత్యేక బిల్లు తెస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలాయి. దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక తో ముందుకు వస్తోంది.

- అంధ ఉద్యోగులకు గృహ నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేస్తం.
- అంధ ఉద్యోగులకు బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని జనవరి 4న, డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, జూన్ 27న హెలన్ కెల్లర్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తం.
- అంధుల కోసం ప్రత్యేకంగా తెలంగాణాలో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తం.
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగానే దివ్యాంగుల వైకల్యం ఎత్తి చూపుతూ దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటం.
- దివ్యాంగులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఇస్తం.
- దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తం.
- నిరుద్యోగ దివ్యాంగులకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తం.
- 2017 లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటం.
- తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్ అందజేస్తం.
- దివ్యాంగులకు రూ.5 లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తం.
- వెన్నెముక బాధితులకు పునరావాస కేంద్రం నగదు రహిత వైద్యం అందిస్తం.
- బధిర విద్యార్థులకు ప్రత్యేక విద్యావకాశాలు కల్పిస్తం.
- ప్రభుత్వ శాఖలలోని దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తం.

# 21. ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం

**హక్కులు**
ట్రాన్స్ జెండర్ లకు రాజ్యాంగ పరమైన హక్కులను కల్పిస్తం.

**ఫించన్**
నెలకు రూ.3000 వేల ఫించన్ అందజేస్తం.

**స్వయం ఉపాధి**
స్వయం ఉపాధికి అవసరమైన ప్రోత్సాహకాలను అందజేస్తం.

**బ్యాంకు రుణాలు**
బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు చేయిస్తం



# ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం

జన్యుపరమైన లోపాల వల్ల, ఏ లింగవర్గానికి చెందని వారు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా సమాజ ఛీత్కారాలకు గురవుతున్నారని జాతీయ మానవహక్కుల కమీషన్ తన సర్వేలో తెలిపింది. ఏగౌరవం లేకపోవడం, ఎవరూ పనిచేసే అవకాశం కల్పించక పోవడం వల్ల కడుపు నింపుకునేందుకు బిచ్చమెత్తుకుంటూ దుర్భరమైన జీవితం గడుపుతున్రు. మన పొరుగున ఉన్న తమిళనాడు, కేరళ రాష్ట్రాలు ట్రాన్స్ జెండర్ల అభ్యున్నతికోసం ఓ ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి సంక్షేమాన్ని చేపడుతున్నాయి. కాని గడిచిన నాలుగేళ్లుగా టీఆర్ఎస్ పార్టీ వారి సంక్షేమంకోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అలింగులు ఆత్మగౌరవంతో బతికేందుకు ఈ క్రింది ప్రణాళికలను అమలు చేస్తం.

- ట్రాన్స్ జెండర్లకు రాజ్యాంగ పరమైన హక్కులన్నీ కల్పిస్తం. స్వయం ఉపాధి పథకానికి ప్రోత్సాహకాలు ప్రభుత్వమే ఇస్తుంది. వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి మరియు ఉద్యోగావకాశాలు కల్పిస్తం.
- ట్రాన్స్ జెండర్ లుగా గుర్తించిన వారికి నెలకు రూ. 3 వేల ఫించన్ సౌకర్యం ఏర్పాటు చేస్తం.
- ట్రాన్స్ జెండర్ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తం.
- ఆత్మగౌరవంతో బతికేందుకు రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చర్యలు తీసుకుంటం.

# 22. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం



- RTC బస్సుల్లో 50% రిజర్వేషన్ కల్పిస్తం.
- 58 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ వృధ్యాప్య పెన్షన్ను రూ. 1,000 నుంచి రూ. 2 వేలకు కు పెంచుతం.
- ఒక ఇంటిలో అర్హత ఉన్న అందరికీ పెన్షన్ వర్తింప చేస్తం
- కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తం.
- 70 సంవత్సరాలు పైబడిన వారికి రూ. 3 వేలు ఇస్తం.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమం

వృద్ధులు మరియు వయో వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అనగా ఆహారం, ఆరోగ్యం, భద్రత, వినోద కేంద్రాలు, మొదలైన సదుపాయాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ కనీస కర్తవ్యం. వయోవృద్ధులు (ఓల్డ్ మాన్యుమెంట్) పురాతన కట్టడాల్లాంటి వారు, కాబట్టి వారిని అతి జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం లోని ప్రతి ఒక్కరి పైన మరియు ప్రభుత్వాల పైన ఉంది. అందుకోసం ప్రభుత్వమే ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత తెరాస ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించింది. వారికోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వృద్ధుల సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తుంది.

- RTC బస్సులో 50% రిజర్వేషన్ కల్పిస్తం.
- 58 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ వృధ్యాప్య పెన్షన్‌ను రూ. 1,000 నుంచి రూ. 2 వేలకు పెంచుతం. 70 సంవత్సరాలు పైబడిన వారికి రూ. 3 వేలు ఇస్తం.
- ఒక ఇంటిలో అర్హత ఉన్న అందరికీ పెన్షన్ వర్తింప చేస్తం.
- అర్హులైన వయోవృద్ధులకు (వారి సంతానం ప్రభుత్వ / ప్రైవేటు ఉద్యోగులైనప్పటికినీ) వృద్దాప్య పెన్షన్ వర్తింపజేస్తం.
- కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణ కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తం.
- కేంద్ర చట్టాన్ని అనుసరించి వృద్ధుల సంరక్షణకై ప్రత్యేక చట్టం అమలు చేయుటకు అన్ని జిల్లాలలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తం. PPP/NGOs ఓల్డ్ ఏజ్ హోమ్స్ ఏర్పాటు చేస్తం.
- ప్రభుత్వమే ఓల్డ్ ఏజ్ హోమ్స్ ను ఏర్పాటు చేస్తుంది.
- తల్లిదండ్రులను, వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసేవారిపై చట్టపరమైన చర్యలు చేపడతం.

# 23. నీటి పారుదల (ఇరిగేషన్)

- డా. బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజి కట్టి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి బ్యారేజికి పూర్తిస్థాయిలో నీటిని తరలించుటకు మరియు పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రస్తుత కొమరంభీం మరియు మంచిర్యాల జిల్లాల రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తం.

- గోదావరి నది నుండి మానేరు (LMD) వరకు షేక్ హ్యాండ్ బ్యారేజీలను నిర్మించి మానేరు నదిని సజీవంగా ఉంచుతూ మానేరు పరివాహక ప్రాంత రైతులను ఆదుకుంటం.



- కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన నిర్మాణ దశలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటికి తగు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేసి ఒక కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తం.

- డా.బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును, రంగారెడ్డి మరియు చేవెళ్ల ప్రాంత రైతులకు కూడా ఉపయోగపడే విధంగా ప్రణాళిక అమలు చేస్తం.

# నీటి పారుదల (ఇరిగేషన్)

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొదటి ఎన్నికల సందర్భంగా గత నాలుగున్నర సంవత్సరాల TRS అధికారం ద్వారా చవిచూసిన ప్రజా వ్యతిరేక, నిరంకుశ, నియంతృత్వ, అవినీతిమయమైన పరిపాలన ద్వారా అధికార పార్టీ నీటిపారుదల రంగాన్ని చిన్నాభిన్నం చేసి రూ. లక్షల కోట్ల ఆర్థిక భారాన్ని ప్రజల నెత్తిన మోపి వారి స్వంత ఆర్థిక ప్రయోజనాలకై ఇరిగేషన్ రంగాన్ని రీడిజైన్ పేరిట సర్వనాశనం చేసిన్రు.

మన రాష్ట్రంలో 2 ప్రధాన నదులు గోదావరి, కృష్ణ మరియు వాటి ఉపనదుల ద్వారా మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రయోజనం కలిగే విధంగా సాగునీరు – త్రాగునీరు పొందుటకు తగినంత అవకాశాలు తక్కువ ఆర్థిక భారంతో అమలుచేయగల అవకాశం ఉంది. అయినప్పటికీ తెరాస ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2008 లో ప్రారంభించిన డా. బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తిగా తూట్లు పొడిచి వేలకోట్ల రూపాయలతో చేపట్టిన పనులను రద్దు చేసి రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట ప్రజలపై తీరని భారం మోపే నిరర్థక విధానాన్ని అవలంబించింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయాంలో చేపట్టిన వివిధ కారణాలతో పూర్తి కాని ప్రాజెక్టులను తక్షణమే చేపట్టి వాటి ప్రయోజనాలను రైతులకు అందించుటకు కాంగ్రెస్ పార్టీ మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటుందని తెలియజేస్తున్నం.

- కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన నిర్మాణ దశలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటికి తగు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేసి ఒక కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తం.
- డా. బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజి కట్టి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి బ్యారేజికి పూర్తిస్థాయిలో నీటిని తరలించుటకు మరియు పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రస్తుత కొమరంభీం మరియు మంచిర్యాల జిల్లాల రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తం.
- ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి నుండి కాళేశ్వరంవరకు షేక్ హ్యాండ్ బ్యారేజీలను కట్టి జలవిద్యుత్తు మరియు సాగునీరు పొందుటకు మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి శాశ్వత ప్రణాళికను రూపొందించి అమలు చేస్తం. తద్వారా విద్యుత్తు ఉత్పాదనతో పాటు వ్యవసాయ అవసరాలకు ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉంచి తద్వారా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కూడా తోడ్పడతం.
- గోదావరి నది నుండి మానేరు (LMD) వరకు షేక్ హ్యాండ్ బ్యారేజీలను నిర్మించి మానేరు నదిని సజీవంగా ఉంచుతూ మానేరు పరివాహక ప్రాంత రైతులను ఆదుకుంటం.
- డా. బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును, రంగారెడ్డి మరియు చేవెళ్ల ప్రాంత రైతులకు కూడా ఉపయోగపడే విధంగా ప్రణాళిక అమలు చేస్తం.
- పీ.వీ.నరసింహరావు కాంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు: గోదావరి ఉపనది ఇందిరావతీ ద్వారా దాదాపు వంద టీఎంసీల నీటిని వినియోగించుకునే వెసులుబాటు ఉన్నందున కాంతనపల్లి ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరం. అందుచేత తెరాస ప్రభుత్వం కుట్రతో విస్మరించిన ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడతం.
- సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఇచ్చంపల్లి వద్ద బహుళార్థసాధక జాతీయ ప్రాజెక్టు నిర్మించి, మన రాష్ట్ర ప్రయోజనాలతో పాటు మిగతా రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తం.
- మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం బ్యారేజీని మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని 101 మీటర్ల వరకు పెంచుకుని నీటి లభ్యతను పెంపొందిస్తం.
- తుమ్మిడిహట్టికి దిగువన అదనంగా లభ్యమయ్యే ప్రాణహిత నీటిని తెలంగాణ ప్రాంత రైతులకు అతితక్కువ ఆర్థికభారం పడేలా శాస్త్రీయంగా ప్రణాళిక రూపొందించి ఎల్లంపల్లి బ్యారేజికి నీటిని తరలిస్తం.
- గత 4 సంవత్సరాలుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి నిలువతో 63 టియంసిల నీరు అందుబాటులో ఉన్నప్పటికి సాగునీటిని సద్వినియోగం చేసుకొనుటలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందున ఇట్టి నీటిని పెదపల్లి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలకు వ్యవసాయ మరియు త్రాగునీటి అవసరాలకు ఒక శాస్త్రీయ ప్రణాళిక అమలు చేస్తం.
- 148 మీటర్ల ఎత్తులో ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరిలో పైభాగాన 330 మీటర్ల ఎత్తున ఉన్న ఎస్ఆర్ఎస్ పి ప్రాజెక్టు

# నీటి పారుదల (ఇరిగేషన్)

వరకు షేక్ హ్యాండ్ బ్యారేజీలు స్టెప్ ల్యాదర్ సిస్టంలో నిర్మించి రివర్సిబుల్ పంపింగ్ ద్వారా ఎస్ఆర్ఎస్పి ఆయకట్టుకు పూర్తి స్థాయిలో అవసరం ఉన్నప్పుడు సాగునీటిని అందించే ప్రణాళిక అమలు చేస్తం.

- జాతీయ జలరవాణా ఎన్‌డబ్ల్యూహెచ్ (NWH)-4 ను భద్రాచలం నుండి ఎస్ఆర్ఎస్పి వరకు పొడిగించుటకు సంబంధిత రాష్ట్రాలతో మరియు కేంద్ర జలవనరులశాఖతో అవగాహన కుదుర్చుకొని సముద్రతీరం లేని మన రాష్ట్రానికి జలరవాణా సౌకర్యం కలిగించి గోదావరి నదిని జీవనదిగా కాపాడుతం. తద్వారా గోదావరి నదిని సజీవంగా ఉంచుతూ మత్స్యకారులకు నిరంతర జీవనాధారం లభిస్తుంది.
- కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న సాగు నీటి రంగ జలాశయాల సామర్థ్యంపై నిపుణుల సలహాలను తీసుకొని వాటి సామర్థ్యాన్ని పునఃసమీక్షిస్తం.
- కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పంపింగ్ విధానాన్ని నీటి లభ్యత ఆధారంగా పున:పరిశీలన చేసి పంపులను మార్చి గరిష్ఠంగా సాగునీరు అందిస్తం.
- కాళేశ్వరం ప్రాజెక్టు లో కొత్త ఆయకట్టుకు నీరు అందించవలసి ఉన్నందున బ్యారేజీలు పంపుల పనులు చేపట్టేటప్పుడు సమాంతరంగా ట్రిబ్యూటరీ కాలువలను, పిల్ల కాలువలను (OFD) పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తం.
- మేడిగడ్డవద్ద బ్యారేజీ ఎత్తును 101 మీటర్ల వరకు పెంచుటకు మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని నీటి లభ్యతను పెంచుతం.
- సింగూరు ప్రాజెక్టును నిజాంసాగర్ ఆయకట్టును కాపాడుటకు నిర్మించబడినప్పటికి ఇప్పటివరకు దాని ప్రయోజనాలను నిజాం సాగర్ రైతులకు లభించడం లేదు. ఇటీవల 2017 సంవత్సరంలో తెరాస ప్రభుత్వం 885/17 ద్వారా 15 టియంసిల నీటిని ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టుకు మరియు మిషన్ భగీరథకు కేటాయించి నిజాంసాగర్ రైతులకు తీవ్ర నష్టం కలిగించినందున అట్టి జి.వో.ను రద్దు చేసి నిజాంసాగర్ ఆయకట్టు రైతులను కాపాడుతం.
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించబడిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కన్నేపల్లి) ద్వారా పూర్తి స్థాయిలో 45 వేల ఎకరాలకు వ్యవసాయ భూమికి 4.5 టియంసి నీటిని అందిస్తం.

## కృష్ణానది

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణానది జలాల వాట దాదాపు 811 టీఎంసీలు ఉండగా, తెలంగాణా ఏర్పడ్డ తరువాత తెరాస ప్రభుత్వం తప్పుడు ఆలోచనలతో తెలంగాణా రాష్ట్ర హక్కులకు విరుద్ధంగా 299 టీఎంసీ ల నీటిని మాత్రమే అంగీకరించి శాశ్వతంగా తెలంగాణా ప్రయోజనాలకు గండి కొట్టింద్రు. అందుచేత రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు అనుగుణంగా నికరజలాల వాటాను దామాషా పద్దతిలో కేటాయించుటకు కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ పై ఒత్తిడి తీసుకొచ్చి కృష్ణానదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు తగినంత నికరజలాలను సాధిస్తం.
- ఎఎంఆర్ ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ద్వారా పూర్తిస్థాయిలో నీటిని పొందుటకు యుద్ధప్రాతిపదికన టన్నెల్ పనులను పూర్తిచేసి గ్రావిటీ ద్వారా నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించుటకు మరియు ఫ్లోరైడ్ బాధిత గ్రామాలకు త్రాగునీటికి సత్వర చర్యలు చేపడతం.
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో కేసీఆర్ ప్రతిపాదించిన రీడిజైన్ లోపాలను సవరించి మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాలకు సాగునీరు అందించేలా మరియు జంట నగరాలకు త్రాగునీరు అందించేలా ప్రణాళికను రూపిందించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తం.
- డిండి ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ ప్రతిపాదించిన డిజైన్ లోపాలను సవరించి త్వరితగతిన నల్గొండ మరియు మహబూబ్ నగర్ జిల్లాలకు సాగునీరు మరియు నారాయణపురం, ఇబ్రహీంపట్నం మరియు మహేశ్వరం ప్రాంతాల్లోని చెరువులను నింపుటకు తగిన ప్రణాళికను రూపొందించి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తం.
- ఎత్తిపోతల ప్రాజెక్టుల పరిధిలో సూక్ష్మ, సేద్య విధానాలను తప్పనిసరిగా ప్రోత్సహిస్తం.
- TSIDC పని విధానం సరిగా లేనందున దానిని

# నీటి పారుదల (ఇరిగేషన్)

నీటిపారుదల విభాగంలో విలీనం చేసి సరైన జల యజమాన్యాన్ని రూపొందిస్తం.

- గౌరవెల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దేవాదుల ద్వారా సాగునీరు తీసుకొనుటకు ప్రణాళిక రూపొందిస్తం.
- దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీ ల నీటిని వినియోగం చేసుకునేందుకు డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్, ఫీల్డ్ చానెల్స్ వరకు కెనాల్స్ నిర్మాణం పూర్తి చేస్తం.

## మధ్యతరహా నీటిపారుదల

- గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మధ్యతరహా నీటి ప్రాజెక్టులను (గొల్లవాగు, ర్యాలీవాగు, నల్లవాగు, కొమరంభీం, పాలెంవాగు, మొండికుంటవాగు, కిన్నెరసాని మరియు తదితర) పూర్తి చేసి వాటి ద్వారా తగినంత సాగునీరు రైతులకు లభ్యం చేయుటకు ప్రణాళికను రూపొందించి అమలుచేస్తం.

## చిన్నతరహా నీటిపారుదల

- తెలంగాణా రాష్ట్రం గత చరిత్ర ద్వారా గొలుసుకట్టు చెరువుల విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నప్పటికీ గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో శాస్త్రీయ పద్ధతిలో చెరువులను పునరుద్ధరణ చేయనందున వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన్రు. కావున ఈ గొలుసుకట్టు చెరువుల విధానాన్ని శాస్త్రీయ పద్ధతిలో Submergency area లో పూడికలు తీసి పునరుద్ధరించి ప్రణాళికబద్ధంగా అమలు చేయుట ద్వారా క్యాచ్ మెంట్ ఏరియాలను ఎంక్రోచ్‌మెంట్ లేకుండా క్లియర్ చేసి తూములను మరియు అలుగులను రిపేర్ చేసి రైతులకు సాగునీరు మరియు సుస్థిర గ్రామీణ వాతావరణం పెంచుటకు తగిన విధానం అమలు చేయగలం.
- చెరువుల పునరుద్ధణలో గ్రామ పంచాయితీ నేతృత్వంలో స్థానిక రైతులను, మహిళా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను బాగాస్వాములను చేసి, గ్రామీణ యువతకు ప్రోక్లైన్లు కొనే విధంగా వారికి బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కల్పించి వారికి చెరువుల పునరుద్ధరణ పనులను అప్పగించి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం.

## చతుర్విధ జల ప్రక్రియ మరియు సుస్థిర జల పరిరక్షణ

- తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక భాగం వ్యవసాయం బోరు బావుల ద్వారా చేయుట వలన భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోతున్నాయి. అదే విధంగా అత్యధిక వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో సరైన జలపరిరక్షణ విధానం లేనందున తెలంగాణాలో ప్రతి సంవత్సరం నీటి ఎద్దడి మరియు కరువు ఏర్పడుతుంది. సరైన స్థాయిలో భూగర్భజలాల పరిరక్షణ లేనందున పర్యావరణ సమతుల్యత నశిస్తుంది. కావున డా. హన్మంతరావు గారు ప్రకటించిన చతుర్విధ జలప్రక్రియ (4 వాటర్ కాన్సెప్ట్) ను ప్రతీ నియోజకవర్గంలో అమలు చేయుటకు తగిన ప్రణాళికను రూపొందించగలం.
- సుస్థిరమైన జలవిధానాన్ని సమగ్ర ప్రణాళిక ద్వారా రూపొందించి భారీ, మధ్య మరియు చిన్న నీటి ప్రాజెక్టులు మరియు చెరువుల యాజమాన్య విధానంలో శాస్త్రబద్ధంగా ప్రణాళికను రూపొందించి దానికి తగిన పరిశీలన మరియు పర్యవేక్షణ చేయుటకు ఒక స్వతంత్ర ప్రతిపత్తితో అనుభవం ఉన్న వివిధ అధికార అనధికార వ్యక్తులతో కూడిన ఒక కమిటీని నియమించి ప్రతి సంవత్సరం వార్షిక రిపోర్టును ప్రభుత్వానికి నివేదించుటకు మరియు ప్రభుత్వం దానిపై చర్యలు తీసుకొనుటకు విధానాన్ని రూపొందించగలం.

# 24. పారిశ్రామిక రంగం

- **SEZ** ల నిర్మాణం కోసం తెలంగాణా వ్యాప్తంగా 50 వేల ఎకరాలను కేటాయిస్తం. ఇందులో ఫుడ్ కోర్టులు, ఆసుపత్రులు, బిల్డింగ్‌లు, డార్మెట్రీలు మరియు ఇతర నిర్మాణాల కోసం 10 శాతం కేటాయిస్తం.
- విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రస్తుతం ఉన్న **SEZ** లలో గానీ, భవిష్యత్తులో నెలకొల్పబోయే **SEZ** లలో గానీ వంద శాతం పన్ను రాయితీ కల్పిస్తం.




- రెసిడెన్షియల్ టౌన్ షిప్స్, డ్రై పోర్ట్స్, డార్మిటరీలు, నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలు, రూ.5 రూపాయల భోజన కేంద్రాలు మరియు సౌర ప్లాంట్లను **SEZ** లలో నిర్మిస్తం.
- వెరోస్పేస్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్ అండ్ డిజైన్ ఇండస్ట్రీ కోసం ఆధునిక డిజైన్ ఇంజనీరింగ్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తం. ఆడిబాట్ల ఏరోస్పేస్ పార్కును **DRDL, RCI** ల్యాబ్ సహకారంతో మొదటి దశలో 5 లక్షల చదరపు అడుగుల స్థలంలో నిర్మిస్తం.

# పారిశ్రామిక రంగం

రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా ముందడుగు వేయడంలో పరిశ్రమల పాత్ర కీలకం. సమాజ సంక్షేమం పారిశ్రామిక అభివృద్ధితోనే సాధ్యమవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. మన దేశంలో రెండో పంచవర్ష ప్రణాళికా కాలం నుంచి పరిశ్రమలకు ప్రాధాన్యం కలిగింది. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలను స్థాపించి గణనీయమైన అభివృద్ధికి కృషి చేసింది. తెలంగాణ రాష్ట్రం భారీ పరిశ్రమలకు పుట్టినిల్లులా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిసరాల్లో అనేక రకాల పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ ఐటీ, ఫార్మా, ఇంజనీరింగ్ గూడ్స్, డిఫెన్స్ లాంటి పరిశ్రమలు మరింత పురోగతి సాధించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నది. కానీ దురదృష్టవశాత్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పరిశ్రమల కోసం తెచ్చిన టీఎస్ఐపాస్ (TSI-PASS) పెద్దగా పరిశ్రమల రంగంలో ప్రయోజనం కలిగించలేక పోయింది. భారీగా పరిశ్రమలను తెలంగాణాకు ఆకర్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. అందుచేత రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి, భారీ పరిశ్రమల రంగం అభివృద్ధికి పక్కాగా ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళుతుందని హామీ ఇస్తున్నాం.

- SEZ ల నిర్మాణం కోసం తెలంగాణా వ్యాప్తంగా 50 వేల ఎకరాలను కేటాయిస్తాం. ఇందులో ఫుడ్ కోర్టులు, ఆసుపత్రులు, బిల్డింగ్ లు, డార్మెట్రీలు మరియు ఇతర నిర్మాణాల కోసం 10 శాతం కేటాయిస్తాం.
- విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రస్తుతం ఉన్న SEZలలో గానీ, భవిష్యత్తులో నెలకొల్పబోయే SEZ లలో గానీ వంద శాతం పన్ను రాయితీ కల్పిస్తాం.
- రెసిడెన్షియల్ టౌన్ షిప్స్, డ్రై పోర్ట్స్, డార్మిటరీలు, నైపుణ్యం అభివృద్ధి కేంద్రాలు, రూ. 5 రూపాయల భోజన కేంద్రాలు మరియు సౌర ప్లాంట్లను SEZ లలో నిర్మిస్తాం.
- ఈ క్రింది విభాగాలకోసంప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించబడతాయి.
  - ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ
  - ఎనర్జీ స్టోరేజీపాలసీ
  - ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పాలసీ
  - సిలికాన్ ఫోటానిక్ పాలసీ
  - లిథియం బ్యాటరీ తయారీ విధానం
  - బిగ్ డేటా Analytics పాలసీ
- ఎరోస్పేస్, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్ అండ్ డిజైన్ ఇండస్ట్రీ కోసం ఆధునిక డిజైన్ ఇంజనీరింగ్ అండ్ కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. ఆదిభట్ల ఏరోస్పేస్ పార్కును DRDL, RCI ల్యాబ్ సహకారంతో మొదటి దశలో 5 లక్షల చదరపు అడుగుల స్థలంలో నిర్మిస్తాం.
- రానున్న 10 సంవత్సరాలలో జహీరాబాద్ లోని National Investment and Manufacturing Zone (NIMZ) దాదాపు 1.5 లక్షల ఉద్యోగాలను కల్పిస్తుంది. దీనికి సంబంధించి భూసేకరణను కూడా త్వరితంగా చేపట్టి, పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపడతాం.
- వాగ్దానాలకే పరిమితమైన కాజీపేట్ లో రైల్వే కోచ్, బయ్యారంలో స్టీల్ ప్లాంట్ లను ప్రారంభించి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలను కల్పిస్తాం.
- మూతపడ్డ నిజాం షుగర్, IDPL, రేయాన్స్ పరిశ్రమలను పునరుద్ధరించి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.
- ప్రతి సంవత్సరం అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలను నిర్వహిస్తాం. హైదరాబాద్ వాణిజ్య కేంద్రాలను నెలకొల్పి తెలంగాణాలో తయారు చేసిన వస్తువులను ఎగుమతి చేసే విధంగా ప్రోత్సాహకాలను అందిస్తాం.
- భారతదేశ జాతీయ హైవే అథారిటీ సహకారంతో మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేస్తాం.
- ప్రస్తుతం T-HUB లో ఉన్న అసంబద్ధమైన విధివిధానాలను సరిదిద్ది నిర్మాణాత్మకంగా నిర్ణయాలు తీసుకుని T-HUB ను మరింత వినూత్నంగా తీర్చిదిద్దుతం.
- స్టార్ట్ అప్ కంపెనీల ప్రోత్సాహం కోసం ప్రభుత్వం టెక్నాలజీ ఇంక్యూబేటడ్ సెంటర్స్ అయినటువంటి IIT Hyderabad, IIT Hyderabad, NIT Warangal, HCU, JNTU, OU ల సహకారంతో, సంవత్సరానికి రూ.500 కోట్ల బడ్జెట్ తో Telangana Startupcum Enterprise Scheme ను నెలకొల్పి రూ.25 లక్షల వరకు పావలా

## పారిశ్రామిక రంగం

వడ్డీ రుణాలను మంజూరు చేస్తం.

- పరిశ్రమను ప్రారంభించడానికి పది మందితో కూడిన ప్రతి గ్రూపునకు రుణ సదుపాయాన్ని అందిస్తం. ఈ రుణాలు ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం, బీసీలకు 35 శాతం మరియు ఈబీసిలకు 25 శాతం సబ్సిడీ ఇస్తం.
- పౌల్ట్రీ రైతులకు రూ.2 లక్షల ఋణ మాఫీ చేస్తం.
- సెరికల్చర్ ను ప్రత్యేక పరిశ్రమగా గుర్తించి రాయితీలు ఇస్తం.
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మంజూరు చేసిన రుణాలను 3 నెలల లోగా పూర్తి నిధులను మొత్తం పంపిణీ చేస్తం. ప్రత్యేక బడ్జట్ ను కేటాయిస్తం. దేశ జీడీపీ ఎదుగుదలకు దోహదపడుతూ, ఎంతో మందికి ఉపాధిని కల్పిస్తున్న MSME సెక్టారుకు వ్యవసాయానికి అందిస్తున్నట్టుగా ప్రత్యేక విద్యుత్ టారిఫ్ ను ప్రకటిస్తం.
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్రాపర్టీ టాక్స్ ను రూపొందిస్తం. మూతపడే స్థితిలో ఉన్న పరిశ్రమల పన్నులు లేదా ఇతర బకాయిలను తిరిగి ప్రారంభించే వరకు మాఫీ చేస్తం.
- పరిశ్రమలకు త్రాగునీటి సరఫరా ప్రస్తుతం ఉన్న వాణిజ్య స్లాబ్ లో కాకుండా రెసిడెన్సియల్ స్లాబ్ రేట్స్ లో సరఫరా చేస్తం.
- పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు పారిశ్రామికవాడల ప్రక్కనే డబుల్ బెడ్ రూమ్ లతో హౌసింగ్ కాలనీలు నిర్మిస్తం. MSME మీడియం స్మాల్ ఇండస్ట్రీస్ లను ప్రోత్సహించడానికి, గవర్నమెంట్ కరెంటు బిల్లు యూనిట్ కి రూ. 3.50 గా ఫిక్స్ చేసి, స్మాల్ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తం.
- మీడియం స్కేల్ పరిశ్రమలకు ప్రత్యేక నిధిని మరియు పాలసీని రూపొందిస్తం.
- ఇండస్ట్రియల్ సెక్టార్ కి సంబందించిన ప్రోత్సాహకాలను జారీ అయిన 3 నెలల వ్యవధిలోనే ఎటువంటి జాప్యం లేకుండా విడుదల చేస్తం.
- ప్రతి జిల్లాలో వంద ఎకరాలలో రెండు నుంచి మూడు వేల కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేస్తం.
- ఈ కుటీర పరిశ్రమలలో పూర్తి సదుపాయాలతో కూడిన షెడ్లను నామమాత్రపు అద్దెకు ఇస్తం.
- చిరు వ్యాపారస్తులకు మైక్రో ఫైనాన్సు బారినుండి విముక్తి చేయుటకు దినసరి రుణాలను రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు రుణ సదుపాయం బ్యాంకుల ద్వారా కల్పిస్తం (OD సదుపాయం).
- స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ (చిన్న తరహా పరిశ్రమలకు) సబ్సిడీ విద్యుత్తును అందిస్తం.
- ప్రైవేటు నర్సరీలకు ఉచిత విద్యుత్ అందిస్తం.
- చిన్న మరియు మధ్య తరహ పరిశ్రమలకు ప్రత్యేక ప్రాపర్టీ టాక్స్ విధానాన్ని రూపొందిస్తూ, చిన్న మరియు మధ్య తరహ పరిశ్రమల కోసం ప్రత్యేక Exit Policy ని తీసుకోస్తం.
- చిన్న మరియు మధ్య తరహ పరిశ్రమలకు యిచ్చే నీటిని గృహాలకు అందించే టారిఫ్లోనే అందిస్తం.
- తయారీ పరిశ్రమలకు సింగిల్ విండో విధానాన్నే రూపొందిస్తం.
- పరిశ్రమలలో పనిచేస్తున్న అర్హులైన ప్రతి కార్మికునికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కార్మిక వాడల్లో నిర్మిస్తం.
- పరిశ్రమల వ్యర్థాలకు ప్రత్యేక డంపింగ్ యార్డులను కేటాయిస్తం.
- పెద్ద పరిశ్రమలకు వినియోగం (లోడ్ ఫాక్టర్) ఆధారంగా ప్రోత్సాహకాలు ప్రకటిస్తం.
- ORR పరిసర ప్రాంతాలలో ప్రత్యేక పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తం.
- ఇప్పటికే ఉన్న ఔషధ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల భూగర్భజలాలు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటం.
- భద్రాద్రి యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులను సమీక్షిస్తం.
- యు.పీ.ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు హైదరాబాదు చుట్టుపక్కల వున్న రంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నల్గొండ మొదలైన జిల్లాలలో ఐ.టి.ఐ.ఆర్. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్ మెంట్ రీజన్ అంటే సమాచర సాంకేతిక పెట్టుబడి ప్రాంతాన్ని స్థాపించడానికి ఒక వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్ట్ ను మంజూరు చేసింది. కానీ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టి.ఆర్.యస్. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల దాదాపుగా 35 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాకుండా పోయినవి. సదరు ప్రాజెక్ట్ అమలుకై 2013లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి కావలిసిన భూములను కూడా గుర్తించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఈ భారీ ప్రాజెక్ట్ ను అధికారం లోకి వచ్చిన వెంటనే చేపడుతం.

# 25. సింగరేణి



- సింగరేణిని కాపాడుకునేందుకు బొగ్గు ఉత్పత్తుల వివరాలను తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి దోషులను శిక్షిస్తాం

# సింగరేణి

తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర మరవలేనిది. ఉత్తర తెలంగాణలోని గ్రామ సీమల్లో బానిసత్వం, రౌడీయిజం, అణచివేతలకు గురైన కార్మికులు మొట్టమొదటి సారిగా ప్రశ్నించే తత్వాన్ని పోరాడే ధైర్యాన్ని అలవరచుకున్నరు. ఈ పోరాట స్ఫూర్తితోనే అనేక సమస్యలు సాధించిన నల్లసూర్యులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జరిగిన ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన్రు. సింగరేణి కార్మికుల్లో మొదటి నుంచి తెలంగాణ స్వరాష్ట్రం ఆకాంక్ష ఉన్నది.

1969 లో జరిగిన తెలంగాణ పోరాటంలో సింగరేణి కార్మికులు అనేక మంది ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరిఖని ప్రాంతంలో జరిగిన పోరాటాన్ని కొంత మంది కార్మికులు. కార్మిక నాయకులు ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటరు. ఆ రోజుల్లో బొగ్గు రవాణాలో జరుగుతున్న దోపిడీ, వివక్షను ఎదుర్కున్న సింగరేణి కార్మికులు, నేడు స్వరాష్ట్రంలో పాలకుల దుర్నీతితో తల్లడిల్లి పోతున్రు. స్వాతంత్ర్యం నాటి నుంచి కార్మికుల పక్షాల నిలిచి రాజీలేని పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ, రాబోయే రోజుల్లో ప్రభుత్వఏర్పాటు తరువాత సింగరేణి కార్మికుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని ఈ కింది హామీలను నెరవేరుస్తుందని తెలియజేస్తున్నం.

- సింగరేణిని కాపాడుకునేందుకు బొగ్గు ఉత్పత్తుల వివరాలను తారుమారు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి దోషులను శిక్షిస్తం.
- కొత్త భూగర్భ మైన్స్ ఏర్పాటుకై సమగ్ర అన్వేషణ జరిపి అనువైన చోట కొత్తగా భూగర్భ మైన్స్ లను ఏర్పాటు చేస్తం.
- సింగరేణి నియామకాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి దోషులను శిక్షించి, అర్హులకు న్యాయం చేస్తం.
- అక్రమంగా తొలగించబడ్డ సింగరేణి కార్మికుల సమస్యపై ఒక విచారణ కమిటీ ఏర్పరచి పునర్నియామక అవకాశాన్ని కల్పిస్తం.
- కంపెనీ స్థలాలలో నివసించే అర్హులైన కార్మికులకు పట్టాలు ఇస్తం.
- 3 సంవత్సరములకు ఒకసారి కార్మికులు నివసించే క్వార్టర్స్ రిపేర్స్, పెయింటింగ్ చేయిస్తం.
- సింగరేణి కార్మికుల పిల్లలకు ఉన్నత విద్య వరకు ఉచితంగా అందిస్తం.
- సింగరేణి యాజమాన్యం నిర్వహించిన వైద్య పరీక్షలలో అన్ ఫిట్ అయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కారుణ్య నియామకం ద్వారా కల్పిస్తం.
- సింగరేణిలో పనిచేసి VRS తీసుకున్న కార్మికుల కుటుంబాలకు సామాజిక ఉద్యోగ భద్రత కల్పిస్తం.
- రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న పింఛన్‌ను పెంచడానికి చర్యలు తీసుకుంటం. మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తం.
- కార్మికులపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించడంతో పాటు ఇతర సదుపాయాలు కల్పిస్తం.
- అర్హులకు గృహ నిర్మాణానికి వడ్డీలేని రుణాలను ఇస్తం.
- ఆదాయ పన్ను పరిమితిని రూ. 5 లక్షలకు పెంచుటకై కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తం.
- సింగరేణి సంస్థకు చెందిన స్థలాలలో అర్హులైన కార్మికులకు 150 గజాల స్థలాన్ని కేటాయిస్తం.
- కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులకు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనాలను చెల్లిస్తం.
- కమర్షియల్ మైనింగ్ లేకుండా చేస్తం.
- సింగరేణిలో జరిగిన ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపిస్తం.
- సింగరేణి కంపెనీని ప్రైవేటుపరం కాకుండా చూస్తం.

# 26. పంచాయితీరాజ్ వ్యవస్థ - గ్రామీణాభివృద్ధి



**ఉపాధి హామీ**

ఉపాధి హామీ కూలీలకు 200పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకుంటం.

**ఆర్వో ప్లాంటు**

ప్రతి గ్రామంలో సురక్షిత నీటి కోసం ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తం.

**ఉద్యోగాలు**

గ్రామపంచాయితీలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసే ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తం.

**రూ.5 రాయితీ**

పాల ఉత్పత్తి దారులకు లీటర్ కు రూ.5 రాయితీ చెల్లించాలే చర్యలు తీసుకుంటం.

**ప్రమోషన్‌లు**

నయీం కేసులో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతం. నష్టపోయిన వారికి న్యాయం చేస్తం.



# పంచాయితీరాజ్ వ్యవస్థ - గ్రామీణాభివృద్ధి

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని మహాత్మాగాంధీ చెప్పిన మాటలే స్ఫూర్తిదాయకంగా తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది. గ్రామ స్వరాజ్యం పటిష్టంగా ఉంటేనే రాష్ట్రం, దేశం పటిష్టంగా మారుతుంది. తెరాస పాలనలో పంచాయితీ రాజ్ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామ స్వరాజ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన్రు. గ్రామాల్లో రైతు సమన్వయ సమితుల పేరిట ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన సర్పంచ్ లకు విలువ లేకుండా చేసిన్రు. కాబట్టి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యాన్ని పున:వ్యవస్థాపన చేసి స్వపరిపాలన, పంచాయితీ రాజ్ చట్టాలను బలోపేతం చేస్తం.

- గ్రామాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలను గ్రామసభల ఆమోదం తీసుకుంటం. ఆయా అభివృద్ధి కార్యక్రమాల జమ ఖర్చుల వివరాలను పారదర్శకంగా గ్రామ సభలో ప్రకటిస్తం.
- 73 మరియు 74 రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, స్థానిక ప్రభుత్వాలైన పంచాయితీ మరియు మునిసిపల్ సంస్థలకు అన్ని అధికారాలు బదాలయించి వాటిని బలోపేతం చేసేందుకు తగినన్ని నిధులు కేటాయిస్తం.
- గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న వారిని పర్మనెంట్ చేసే ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తం.
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) పరిధిలో పనిచేస్తన్న MGNREGS మరియు SERP కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తం.
- RWS శాఖ పంపులు మరమ్మతులు చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ప్రతి నెలా వచ్చేలా చర్యలు తీసుకుంటం.
- పాల ఉత్పత్తిదారులకు లీటర్ కు రూ.5 రాయితీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటం.
- ప్రతి గ్రామంలో సురక్షిత నీటి కోసం RO ప్లాంట్స్ ఏర్పాటు చేస్తం.
- ఖాళీగా ఉన్న పంచాయితీ కార్యదర్శుల పోస్టులలో అర్హులైన గ్రామ పంచాయితీ ఉద్యోగులకు పదోన్నతి కల్పిస్తం.
- ఉపాధీ కూలీలకు 200 పని దినాలను కల్పించేలా చర్యలు చేపడతం.
- టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో వసూలు చేస్తున్న నిరంకుశ ఇంటి పన్ను తగ్గిస్తం. అంతేకాకుండా ఖాళీ స్థలాలపై వసూలు చేస్తున్న పన్నును రద్దు చేస్తం.
- గ్రామాలలో పనిచేస్తున్న నీటి సరఫరా (R.W.S) లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తం మరియు ఉద్యోగ భద్రత కల్పిస్తం.
- కేరళ, ఛత్తీస్గడ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ప్రభుత్వ బడ్జెట్ 27 శాతం నిధులు గ్రామ పంచాయతీలకు కేటాయించిన విధంగా తెలంగాణాలో కేటాయిస్తం.
- సురక్షిత త్రాగునీరు, పారిశుధ్యం, కాల్వల నిర్మాణం చేపడతం.

# 27. జీహెచ్ఎంసీ, పట్టణీకరణ



- **GHMC** ని స్థానిక ప్రభుత్వంలా గుర్తించి అన్ని అధికారాలు బదలాయించి తగినన్ని నిధులు కేటాయిస్తం.
- **HMDA** పరిధిలో ఉన్న మురికివాడల సమగ్ర అభివృద్ధికోసం 'స్లమ్ డెవలప్మెంట్ అథారిటీ'ని ఏర్పాటు చేస్తం.
- హైదరాబాదు, వరంగల్, నిజామాబాదు, కరీంనగర్ మరియు అన్ని మునిసిపల్ కార్పొరేషన్లలో ప్లాస్మా గ్యాసిఫికేషన్ లాంటి అధునాతన వేస్ట్ మ్యానేజ్మెంట్ ను సిస్టం ను తీసుకొస్తం.

# జీహెచ్ఎంసీ, పట్టణీకరణ

తెలంగాణా రాష్ట్రంలో దాదాపు 50 శాతం మంది ప్రజలు నగరాల్లో, పట్టణాల్లో నివసిస్తున్నారు. రాబోయే పదేళ్లలో పట్టణీకరణ మరింత పెరిగే అవకాశం ఉంది. పెరుగుతున్న జనాభాకు అవసరమైన విధంగా పట్టణాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. పట్టణ జనాభాకు అనుగుణ్యంగా మౌలిక వసతుల కల్పన తో పాటు సుందరీకరణ చేపట్టాల్సిన అవసరం కూడా ఉంది. ఇందుకోసం రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ కింది చర్యలను చేపడుతం.

- GHMC ని స్థానిక ప్రభుత్వంలా గుర్తించి అన్ని అధికారాలు బదలాయించి తగినన్ని నిధులు కేటాయిస్తం.
- HMDA పరిధిలో ఉన్న మురికివాడల సమగ్ర అభివృద్ధి కోసం 'స్లమ్ డెవలప్మెంట్ అథారిటీని' ఏర్పాటు చేస్తం.
- మూసీ రివర్ బేసిన్ అథారిటీని ఏర్పాటు చేసి మూసీ నదిని పరిరక్షిస్తం. మూసీ నది సుందరీకరణ కోసం తగు చర్యలు తీసుకుంటం.
- హైదరాబాదు, వరంగల్, నిజామాబాదు, కరీంనగర్ మరియు అన్ని మునిసిపల్ కార్పొరేషన్లలో ప్లాస్మా గ్యాసిఫికేషన్ లాంటి అధునాతన వెస్ట్ మ్యానేజ్మెంట్ ను సిస్టం ను తీసుకొస్తం.
- ఇతర పౌరులతో సమానంగా అన్ని మురికివాడలలో ఉన్న పేదలకు నీరు, విద్యుత్, నీటి పారుదల, విద్య మరియు ఆరోగ్యం వంటి నాణ్యమైన ప్రాథమిక సేవలతో పాటు సబ్సిడీ కలిగిన సర్వీస్ కార్డులు, ఆరోగ్య కార్డులు జారీ చేస్తం.
- వీధి వ్యాపారులు మరియు చిన్న వ్యాపారులకు రక్షణ: పట్టణాలలో మరియు టౌన్లలో ఉన్న హాకర్లు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు వాణిజ్య లైసెన్సులు, బ్యాంక్ లింకేజ్, ఉత్పత్తుల అమ్మడానికి సహాయంతో పాటు ప్రత్యేక అధికార యంత్రాంగం కేటాయిస్తం.
- నాణ్యమైన రోడ్లను నిర్మించి, ఎప్పటికప్పుడు గుంతల పూడ్చివేత కార్యక్రమం చేపడతం.
- హైదరాబాదుతో పాటు రాష్ట్రం మొత్తం దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటం.
- మురికివాడలలో నివసించేవారికి ఇళ్ల పట్టాలు, ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం చేస్తం.
- పట్టణ స్థానిక సంస్థలలో పని చేస్తూ ఒక సంవత్సరం సర్వీసును పూర్తి చేసుకున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రతను కల్పిస్తూ వారికి GHMC తో సమానంగా వేతనాలను ఇస్తం.
- నిర్మాణాలు, నీటి సరఫరా, డ్రైనేజీ, నిల్వ ఉన్న నీటి తొలగింపు, నాణ్యమైన రోడ్ల నిర్మాణం నిర్వహణ మరియు అత్యవసర సేవలకు ప్రాధాన్యత.
- MMTS ఫేజ్ 2 ను ప్రారంభించి శంకర్ పల్లి నుండి భువనగిరి వరకు త్వరితగతిన పూర్తి చేస్తం.
- మెట్రో రైలు ఫేజ్ 2 ను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తం.
- కొత్త ఫుట్ పాత్ లను నిర్మించి, వీధి దీపాలను నగరమంతా ఉండేలా చూస్తం. ఫుట్ పాత్ లపై ఉన్న చిరు వ్యాపారస్తులకు వ్యాపార సముదాయాన్ని నిర్మించి ప్రతి వ్యాపారస్తునికి 1,000 నుండి 1,500 చదరపు అడుగుల స్థలాన్ని వ్యాపార నిమిత్తం కేటాయించి షాపు లైసెన్స్ లు ఇస్తం.
- ప్రతి మురికివాడ (slum) లో కమ్యూనిటీ టాయిలెట్లు ఏర్పాటు చేస్తం.
- సీనియర్ సిటిజన్స్ కు మరియు ఇంతకాలం నిర్లక్ష్యానికి గురికాబడ్డ వారికి అవసరమైన పెన్షన్లు, తగిన సేవలు, వృద్ధాశ్రమాలు మొదలగునవి కల్పిస్తం.
- మతపరమైన ప్రదేశాలు, శ్మశానాలు, సమాజ కేంద్రాలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు మరియు ఇతర సమాజ సేవల కోసం భూముల కేటాయిస్తం.
- కొత్త జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నల్ లను ఏర్పాటు చేస్తం.
- పీక్ ట్రాఫిక్ సమయంలో కూడా తప్పనిసరిగా ట్రాఫిక్ పోలీసు ఆఫీసర్లను విధిగా నియమిస్తం.
- మాల్స్, సినిమా హాల్స్, ఆకాశహర్మ్యాలు అన్ని కూడా ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించేందుకు చర్యలు చేపడతం.
- మురికి వాడల్లో నివసిస్తున్న వారికి బాగా అభివృద్ధి చెందిన సమూహ గృహాలు నిర్మిస్తం.
- వీధి వ్యాపారస్తులకు మరియు చిరు వ్యాపారస్తులకు రక్షణ కల్పిస్తూ వారికి కావలసిన వాణిజ్య లైసెన్సులు, బ్యాంకు ఋణ సదుపాయాలను కల్పిస్తం.
- ఆధునిక సవాళ్లను ఎదుర్కొనడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన CCTV కెమెరాల నిరంతర నిఘాతో రక్షణ కల్పిస్తం.
- టెలిఫోన్, వాటర్, ఎలక్ట్రిసిటీ, పాస్ పోర్టు, కుల ధ్రువీకరణ, డ్రైవింగ్ లైసెన్స్, మ్యారేజ్ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ వంటి మరెన్నో సేవలను ఢిల్లీలో విధంగా ప్రజల ఇంటివద్ద అందుబాటులో ఉండేవిధంగా ప్రయోగాత్మకంగా చర్యలు చేపడుతం.
- హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలుచేస్తం.
- ఔటర్ రింగ్ రోడ్ మరియు ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ లో శాటిలైట్ టౌన్ షిప్ కు ప్రాధాన్యత ఇస్తూ, హైదరాబాద్ నగరానికి వలసలను తగ్గించడానికి పై ప్రాంతాలలో విద్య, వైద్యం వంటి మౌలిక సౌకర్యాలను నెలకొల్పే సంస్థలకు తగిన ప్రోత్సాహకాలు ఇస్తం.




# 28. రోడ్డు, రైలు, రవాణారంగం

- ఆటో ఇన్సూరెన్స్ రుసుమును తగ్గించే ప్రతిపాదనలను పరిశీలిస్తం.
- రవాణా ఉద్యోగుల పదోన్నతుల విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకుంటం.

# రోడ్డు, రైలు, రవాణారంగం

పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చేందుకు వాహనాల అవసరంతో పాటు అత్యుత్తమ రహదారులు, రవాణా వ్యవస్థ మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అధునాతన రవాణా యంత్రాంగం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలంటే అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు చేపట్టాలి. ఉద్యమ కాలంలో సబ్బండ వర్గాల ప్రజల తోపాటు అన్నిరకాల రవాణా రంగంలోని కార్మికులు కూడా అలుపెరుగని పోరాటం చేసిన్రు. కాని గడిచిన నాలుగేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం వారి సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకోలేదు. ప్రజల రవాణాకు ప్రభుత్వరంగ వాహనాలే కాకుండా ప్రైవేట్ గా ఆటోలు, కార్లు, ఇతర వాహానాల వినియోగం కూడా బాగానే పెరిగింది. కాబట్టి వారందరి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ కింది హామీలను నెరవేరుస్తం.

- ఆటో ఇన్సూరెన్స్ రుసుమును తగ్గించే ప్రతిపాదనలను పరిశీలిస్తం.
- రవాణా ఉద్యోగుల పదోన్నతుల విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకుంటం.
- రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలో ఒక రైలు మరియు రోడ్డు డెవలప్మెంట్ బోర్డులను ఏర్పాటు చేస్తం.
- ప్రతి జిల్లాలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకై ఒక కమిటీ ఏర్పాటు చేస్తం.
- ఇరు తెలుగు రాష్ట్రాలలో సింగిల్ పర్మిట్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటం.
- ఆన్ లైన్ లో 24x7 ఆపరేటర్లకు పర్మిట్లు జారీ చేసే ప్రక్రియను సులభతరం చేస్తం.
- రోడ్ రంబుల్ స్ట్రిప్స్ ను వేసి ప్రమాదాలను అరికడతం.
- ట్రాక్టు క్యారేజ్ బస్సులకు HMDAs పరిధిలో ఒక పన్ను విధానాన్ని మరియు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగే కాంట్రాక్టు క్యారేజ్ బస్సులకు ఒక పన్ను విధానాన్ని అమలు చేస్తం.
- కాంట్రాక్టు క్యారేజ్ బస్సులకు సదరన్ స్టేట్ జెంటిల్మెన్ అగ్రిమెంటును పునఃపరిశీలిస్తం.
- కాంట్రాక్టు క్యారేజ్ బస్సులకు ఏపీ, తెలంగాణా రాష్ట్రాల బోర్డర్ టాక్స్ ను మరియు ఇతర టాక్స్ లను పునఃసమీక్షిస్తం.
- చారిత్రాత్మక స్థలాలలో హైటెక్ పార్కింగ్ సదుపాయాన్ని కల్పిస్తం.
- డ్రంకెన్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటం. డ్రంకెన్ డ్రైవింగ్ లో పట్టుబడితే డ్రైవర్ పై కేసుతో పాటు కారు యజమానికి జరిమానా విధించేలా చట్టాలను తీసుకొస్తం.
- మెట్రో లైన్స్ టికెట్ ధరలను సవరిస్తం.
- MMTS లైన్ మార్గాన్ని విస్తరిస్తం.

# 29. రక్షణ, పోలీస్ వ్యవస్థ





**హెల్త్ చెక్అప్**
ప్రతి మూడు నుంచి ఆరు నెలల కో మారు హెల్త్ చెక్అప్ నిర్వహిస్తం.

**ప్రమోషన్లు**
పోలీస్ లకు ప్రమోషన్ల కల్పిస్తం.

**వారాంతపు సెలవులు**
పోలీస్ సిబ్బందికి వారాంతపు సెలవులను తప్పనిసరిగా అమలు చేస్తం.

**శిక్షణ**
ప్రజలకు, పోలీసులకు మధ్య మంచి సంభంధాలను ఏర్పాటు చేసేలా తగిన శిక్షణ ఇప్పిస్తం.

**నయీం కేసులో న్యాయం**
నయీం కేసులో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతం. నష్టపోయిన వారికి న్యాయం చేస్తం.



# రక్షణ, పోలీస్ వ్యవస్థ

సమాజంలో శాంతి భద్రతలు సక్రమంగా కొనసాగినప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుంది. ఇందుకోసం పోలీసు వ్యవస్థ 24 గంటలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. నిరంతర శ్రమ వల్ల పోలీస్ సిబ్బంది తీవ్ర మానసిక వత్తిడితో కృంగిపోతున్నారు. మరో వైపు జనాభా అవసరాలను తగ్గట్టుగా పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీ చేపట్టాల్సి ఉంది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీ సక్రమంగా చేపట్టక పోవడం వల్ల దాదాపు నాలుగో వంతు ఖాళీలు మిగిలిపోయాయి. అలాగే పోలీసు శాఖలో ఉద్యోగుల ఆత్మస్థైర్యం, ఆత్మ గౌరవం దెబ్బతినకుండా, వారు పనివత్తిడికి లోను కాకుండా, కుటుంబాలతో గడిపే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలియజేస్తున్నం.

- పోలీసులకు వారాంత సెలవు ఖచ్చితంగా అమలు చేస్తం.
- ప్రతి 3 నుండి 6 నెలలకొకసారి హెల్త్ చెక్ అప్ నిర్వహిస్తం.
- ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మరింతగా మెరుగుపెరిచే విధంగా కౌన్సెలింగ్ మరియు శిక్షణ ఇస్తం.
- ట్రాఫిక్ పోలీసుల సమస్యలను ప్రతి 6 నెలలకొకసారి సమీక్షించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తం.
- షీ టీమ్స్ ను మరింత పటిష్ట పరిచి గ్రామాలకు, ఇతర పట్టణాలకు కూడా విస్తరిస్తం.
- పెండింగ్ లో ఉన్న పోలీసు ప్రమోషన్ల అమలుకు తగు చర్యలు తీసుకుంటం.
- నయీం కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిజానిజాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ దోషులను శిక్షించే చర్యలు చేపడతం.
- పౌరుల హక్కులను తెలిపే చార్టును ప్రతి పోలీస్ స్టేషన్ లలో పొందుపరుస్తం.
- ప్రతి పోలీస్ స్టేషన్ లో తగినంత సిబ్బంది ఉండేలా చూస్తం.
- నక్సల్స్ సమస్యను సామాజిక సమస్యగా పరిగణిస్తం.

# 30. మద్యపాన విధానం




గుడుంబా,కల్తీ కల్లు, డ్రగ్స్ సరఫరా పై కఠిన చర్యలు తీసుకుంటం.

జనావాసాల్లో, ప్రార్ధనా మందిరాలు, పాఠశాలల వద్ద మద్యం అమ్మకాలను నిషేధిస్తం.



పర్మిట్ రూం లను, బెల్ట్ షాపులను నియంత్రిస్తం.

నీర ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించి, గీత కార్మికుల ఉపాధిని కాపాడుతం.

# మద్యపాన విధానం

రాష్ట్రం ఏర్పడ్డ నాడు ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ. 8,517 కోట్లు ఉంటే, ప్రస్తుతం రూ. 20 వేల కోట్లకు చేరుకోగా రాష్ట్ర పన్నుల ద్వారా వస్తున్న రెవిన్యూలో దాదాపు 30 శాతం ఎక్సైజ్ శాఖనుండి వస్తున్నది. అంటే బంగారు తెలంగాణా అని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం బార్ల బీర్ల తెలంగాణాగా మార్చిన్రు. సంపదను సృష్టించే ఏ ఒక్క రంగాన్ని అభివృద్ధి చేయని కేసీఆర్ మనందరి జీవితాలను గుల్లజేసి, తెలంగాణా బతుకు చిత్రాన్ని ఛిద్రం చేసే మద్యాన్ని ఏరులై పారించిండు. ప్రతి వైన్‌షాప్‌కు అనుబంధంగా పర్మిట్‌రూం తప్పనిసరి చేసి అనధికారికంగా వేలాది బార్లకు, బెల్ట్ షాపులకు దొడ్డిదారిలో అనుమతించిండు. ఇబ్బడి ముబ్బడిగా విదేశీ కల్చర్ ను ప్రతిబింబించే పబ్ లను ప్రవేశపెట్టిండు. తాగుతూ తూగుతూ విచ్చలవిడి నృత్యాలు చేయండి అన్నట్టుగా ప్లే బాయ్ లాంటి సంస్థలతో ఈవెంట్లను నిర్వహిస్తున్రు. మనమంతా తాగి జీవితాలను నాశనం చేసుకుంటుంటే... శవాల మీద పేలాలు ఏరుకునే చందంగా... 17 శాతం ఆదాయాభివృద్ధి సాధించానని, దేశంలో నెంబర్ వన్ రాష్ట్రం అంటూ గొప్పలు చెబుతుండు. గతంలో సుప్రీంకోర్టు నియమించిన జాతీయ భద్రత కమిటి సిఫార్సులను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా యావత్ తెలంగాణాను బార్లు, బీర్ల తెలంగాణాగా మార్చేసిండు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల ప్రకారం వైన్ షాపులను, పబ్బులను నియంత్రించి బెల్ట్ షాపులను నియంత్రిస్తామని యావత్ తెలంగాణా ప్రజలను మద్యం మహామ్మారి నుంచి కాపాడుతుందని హామీ ఇస్తున్నం.

- నిబంధనల ప్రకారం వైన్ షాపులను, పబ్బులను నియంత్రిస్తం.
- పర్మిట్ రూమ్ లను, బెల్ట్ షాపులను నియంత్రిస్తం.
- నీరా ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల ఉపాధిని కాపాడుతం.
- గుడుంబా, కల్తీ కల్లు, సారాయి, డ్రగ్స్ అమ్మకందారుల, సరఫరా దారులపై కఠిన చర్యలు చేపడతం.
- మద్యం షాపులు నివాసాలకు, పాఠశాలలకు మరియు ప్రార్థనా మందిరాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకుంటం.

# 31. క్రీడాభివృద్ధి

- క్రీడాకారులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తం.
- ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ క్రీడా కళాశాలను ఏర్పాటు చేస్తం.



- ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో స్కౌట్, **NCC** మరియు **NSS** శిక్షణను తప్పనిసరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటం.

# క్రీడాభివృద్ధి

మానసిక, శారీరక వికాసానికి తోడ్పడే ఆటల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. క్రీడారంగం అభివృద్ధి చెందాలంటే స్కూల్ స్థాయినుండే మార్పు రావాలి. అందుకోసం ప్రతి పాఠశాలలో వ్యాయామ అధ్యాపకులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. చిన్న చిన్న దేశాలు సైతం క్రీడల్లో దూసుకు పోతూ ప్రపంచంలో మేటిగా నిలుస్తున్న తరుణంలో మన దేశం ఒలింపిక్ క్రీడల్లో 61వ స్థానంలో నిలిచింది. ఇక తెలంగాణా కు అసలు ప్రాతినిధ్యమే లేదు. ఈ పరిస్థితి ని అధిగమించాలంటే క్రీడారంగానికి తగిన నిధులు కేటాయించి సౌకర్యాల కల్పనను చేపట్టాలి. గత టీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేసుకోలేకపోయాం. అందుకోసం రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్దిష్ట ప్రణాళికతో క్రీడారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు అవసరమైన నిధుల కేటాయింపు, వసతుల కల్పన చేపట్టి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలియజేస్తున్నం.

- కేజీ నుండి పీజీ వరకు సమగ్రమైన వ్యక్తిత్వ వికాసం మరియు శారీరక దారుఢ్యం పెంచడం కోసం క్రీడలకు, ఆట పాటలకు ప్రాధాన్యత ఉండేలా పాఠ్యాంశాలను పొందుపరుస్తం. అంతేకాకుండా ప్రతి ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ మరియు కళాశాలలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (PET) మరియు ఫిజికల్ డైరెక్టర్ల (PD) నియామమించేందుకు చర్యలు చేపడతం. మండల మరియు జిల్లా స్థాయిలో క్రీడా శాఖ మరియు స్థానిక యువజన సంఘాల భాగస్వామ్యంతో నిరంతరంగా క్రీడల మరియు ఆటపాటల పోటీలు నిర్వహిస్తం.
- క్రీడాకారులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తం.
- ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ క్రీడా కళాశాలను ఏర్పాటు చేస్తం.
- ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో స్కౌట్, NCC మరియు NSS శిక్షణను తప్పనిసరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటం.
- అన్ని రకాల క్రీడలను పెంపొందించే విధంగా క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తం.
- క్రీడలలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వంనుంచి తగిన పారితోషికాలను అందిస్తం. ఒలింపిక్స్ లో గెలిచిన వారికి రూ. కోటి నగదుతో పాటు ప్రభుత్వ ఉద్యోగాన్ని, సామాజిక భద్రతను కల్పిస్తం.
- ప్రతి జిల్లా కేంద్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకై జిమ్నాస్టిక్స్, జిమ్, స్విమ్మింగ్ పూల్స్ తదితర ఆధునిక వసతులతో కూడిన విశాలమైన స్టేడియంను నిర్మిస్తం.
- తెలంగాణా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ మరియు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తం.
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఒక స్పోర్ట్స్ కిట్ మరియు క్రీడా స్థలం ఏర్పాటు చేస్తం. ప్రతి నియోజకవర్గానికి ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేస్తం.

# 32. ధార్మిక రంగం

ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాలకు ఉచిత విద్యుత్తును అందిస్తం.

దేవాలయాలలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన అర్చకులకు మరియు ఉద్యోగులకు భీమా సౌకర్యం కల్పిస్తం.



ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాల నిర్మాణాల మరమ్మతుల కోసం వ్యవస్థను ఏర్పాటు చేసి తగినన్ని నిధులను మంజూరు చేస్తం.

ప్రార్థనాలయాల సిబ్బందికి జీవిత భీమా మరియు హెల్త్ కార్డులు ఇస్తం.

# ధార్మిక రంగం

హిందు మత విశ్వాసాలను కాపాడుతూ, నిత్యం దేవాలయాల్లో పూజలు నిర్వహించి సమాజ హితం కోరే పూజారుల సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం పునరుద్దణకు నోచుకోని జీర్ణ దేవాలయాల పునరుద్దరణ చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటాం. దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నం. అలాగే దేవాలయాల్లో పూజాదికాలు నివహిస్తున్న పూజారుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది.

- ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాలకు ఉచిత విద్యుత్తును అందిస్తం.
- ఆదాయ పరిమితిని బట్టి అన్ని మతాల ప్రార్థనా మందిరాల నిర్మాణాల మరమ్మతుల కోసం వ్యవస్థను ఏర్పాటు చేసి తగినన్ని నిధులను మంజూరు చేస్తం.
- అన్యాక్రాంతమైన దేవాలయాలు, మసీదులు మరియు చర్చ్ లకు సంబంధించిన భూముల సర్వే చేయించి అట్టి ఆస్తుల పరిరక్షణ కొరకు చట్టం తెస్తం.
- దేవాలయాలలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన అర్చకులకు మరియు ఉద్యోగులకు భీమా సౌకర్యం కల్పిస్తం.
- ప్రార్థనాలయాల సిబ్బందికి జీవిత భీమా మరియు హెల్త్ కార్డులు ఇస్తం.
- ధూప, దీప, నైవేద్యాల క్రింద ఇస్తున్న నిధులను రూ. 9 వేలకు పెంచుతం.
- 58 సంవత్సరాలు దాటిన పేద పూజారులకు, పాస్టర్లకు, ఇమాంలకు పెన్షన్ యిస్తం.
- వేద సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడడానికి మరియు పెంపొందించడానికి ప్రతి సంవత్సరం వేద పాఠశాలలకు తగినన్ని నిధులు కేటాయిస్తం. వేద విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కాలర్‌షిప్ లు ఇస్తం.
- B.P.L లో ఉన్న బ్రాహ్మణ పేదలకు గవర్నమెంట్ పథకాలు వర్తింపజేస్తం.
- దేవాదాయ శాఖలో పనిచేస్తున్న నిరుపేద పూజారుల పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు చేస్తం.
- నిరు పేద బ్రాహ్మణ కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఇస్తం.
- వృద్దాశ్రమంలో ఉంటున్న బిపిఎల్ కుటుంబాలకు చెందిన వృద్దులకు నెలకు రూ. 2 వేల పెన్షన్ ఇస్తం.
- వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తం. అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను వెనక్కి తీసుకునేందుకు చట్టపరమైన కఠిన చర్యలు చేపడతం.
- మదర్సాల ఆధునీకరణ చేపడతం. మదర్సాలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, బస్ పాస్‌లు, దుస్తులు మరియు ఇతర సహాయాలు కల్పిస్తం.
- క్రిస్టియన్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి మైనారిటీ కమిషన్‌కు జుడీషియల్ అధికారాలను ఇస్తం.

# 33. జానపద కళలు - సినిమా - సాంస్కృతిక రంగం




- తెలుగు, ఉర్దూ భాషలను పెంపొందించేందుకై తెలుగు మరియు ఉర్దూ అకాడమీలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేస్తం.

- తెలంగాణా మాండలికాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటం

# జానపద కళలు - సినిమా - సాంస్కృతిక రంగం

తెలంగాణా చలన చిత్ర రంగం హైదరాబాద్ కు తరలి రావడం లో దివంగత ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి గారి పాత్ర మరవలేనిది. అలాగే తెలంగాణా జానపద కళలైన బుర్రకథ, చిందు కథలు, ఇతర జానపద కళలను కాపాడుకునేందుకు కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఉద్యమ సమయంలో ధూంధాంలు నిర్వహించి ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిల్చిన కళాకారులకు తెలంగాణా సాంస్కృతిక సారథిలో చోటు కల్పించకుండా తెరాస ప్రభుత్వం మోసగించింది. తిరిగి వారందరికి అవకాశం కల్పించేందుకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. సినిమా రంగంలో తెలంగాణా ప్రాంత ప్రయోజనాలు తెలంగాణ పల్లె జీవితాలు, సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే సినిమాలతో పాటు ఇతర సామాజిక అంశాలను ప్రభావితం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. అలాగే తెలంగాణా ప్రాంత సినిమా ప్రొడ్యూసర్లు, సినిమా రంగంలో ఆసక్తి కలిగిన వారికి రుణాలు, స్టూడియోల నిర్మాణం కోసం తగిన స్థలాలు కేటాయించేందుకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేస్తున్నం.

- తెలుగు, ఉర్దూ భాషలను పెంపొందించేందుకై తెలుగు మరియు ఉర్దూ అకాడమీలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేస్తం.
- తెలంగాణా మాండలికాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటం.
- రవీంద్రభారతి లాంటి కల్చరల్ కన్వెన్షన్ సెంటర్లను వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ లలో నిర్మిస్తం.
- తెలంగాణాలో ఉగ్గు, తోలుబొమ్మలాట, బుర్రకథ, బాగోతం లాంటి ప్రాచీన జానపద కళలను ప్రోత్సహించేందుకు తగు చర్యలు తీసుకుంటం.
- తెలంగాణా సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న 550 మంది కళాకారులకు పే స్కేల్ ను వర్తింపచేసి ప్రస్తుతం ఇస్తున్న జీతం రూ.24,514. ఈ జీతాన్ని పెంచి రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ ద్వారా మొత్తం జీతాన్ని అందిస్తం.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా మైకు లతో పాటు, వాహన సదుపాయాలను సమకూర్చుతం.
- సాంస్కృతిక సారధికి అత్యంత ఆధునీకరణతో కూడిన రికార్డింగ్ థియేటర్ ను సారధి కార్యాలయంలో నిర్మిస్తం.
- సర్వీస్ బుక్ ను వర్తింపజేస్తం. రిటైర్మెంట్ అయినవారికి పెన్షన్ కల్పిస్తం.
- తెలంగాణా సాంస్కృతిక సారధిలో పని చేస్తున్న కళాకారులు అర్హతలను బట్టి ఆఫీసు నిర్వహణలో భాగస్వాములను చేస్తం.
- రాష్ట్రంలో ప్రతిభ కలిగి మిగిలి ఉన్న కళాకారులకు విడతల వారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తం.
- కళాకారులకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ శిబిరాలను నిర్మిస్తం.
- ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో కళాకారుల కోటా కేటాయిస్తం.
- సినిమా హాళ్లలో తినుబండారాలపై ధరల నియంత్రణ (MRP అమ్మకాలు) చేస్తం.
- కళాకారులను ప్రజాహిత కార్యక్రమాలు సామాజిక మార్పు కోసం ప్రభుత్వ పథకాలకోసం విస్తృతంగా వారి సేవలను వినియోగించుకొని తద్వారా వారికి జీవనోపాధిని కల్పిస్తం.
- సినిమా థియేటర్లలో పన్ను విధానం నిర్మాతలకు తీరని నష్టాన్ని కలిగిస్తుంది కనుక రద్దు చేయాలనీ, లీజు విధానాన్ని కూడా రద్దు చేయాలనే తదితర డిమాండ్లను సానుకూలంగా సమీక్షిస్తం.
- చిన్న సినిమాలకు ప్రత్యేక షోలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటం.
- ప్రభుత్వమే ఫిలిం ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసి కావలసిన సాంకేతిక నిపుణులకు శిక్షణ కల్పిస్తం.
- తెలంగాణా మూవీ చాంబర్స్ ఏర్పాటు చేస్తం.
- తెలంగాణాలో నంది అవార్డుల తరహాలో అవార్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటం.
- కొత్త స్టూడియోల నిర్మాణానికి తగిన ఆర్థిక సహకారంతో పాటు స్థలాలను కేటాయిస్తం.
- తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబించే సినిమాలను ప్రోత్సహిస్తం.

# 34. పర్యాటక రంగం

- తెలంగాణా అటవీ ప్రాంతాలలో ఎకో-టూరిజం ప్రాజెక్టులను ప్రోత్సహిస్తం.
- ఎంటర్టైన్మెంట్ థీమ్ పార్కులను హైదరాబాదు మరియు ఇతర జిల్లాలలో ఏర్పాటు చేస్తం.



తెలంగాణా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరుస్తం. తెలంగాణా చారిత్రాత్మక వారసత్వ సంపదను వెలికి తీసేందుకు పరిశోధనలను చేపడతం. పర్యాటక రంగానికి ప్రాధాన్యత కల్పించేందుకు పురాతన కట్టడాలు, దేవాలయాలు, చారిత్రక నిర్మాణాలను అభివృద్ధి పరుస్తం. ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాల జలపాతం, కరీంనగర్ జిల్లాలోని చారిత్రిక ప్రదేశాలు, వరంగల్ జిల్లాలోని చారిత్రిక ప్రదేశాలు, తదితర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గడిచిన నాలుగేళ్లుగా తెలంగాణా పర్యాటక రంగాన్ని ప్రభుత్వం విస్మరించింది. వాటిని విస్తృతంగా ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటం.

- తెలంగాణా అటవీ ప్రాంతాలలో ఎకో-టూరిజం ప్రాజెక్టులను ప్రోత్సహిస్తం.
- బయో టాయిలెట్లు, డ్రెస్ చేంజింగ్ గదులు, డార్మిటరీలాంటి వసతులను ఏర్పాటు చేస్తం.
- జాతీయ మరియు అంతర్జాతీయ మాధ్యమాల ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా తెలంగాణా టూరిజానికి విస్తృతంగా ప్రచారం కల్పించి సామాన్యునికి పర్యాటక సమాచారాన్ని అందుబాటులోకి తెస్తం.
- ఎంటర్టైన్మెంట్ థీమ్ పార్కులను హైదరాబాదు మరియు ఇతర జిల్లాలలో ఏర్పాటు చేస్తం.
- తెలంగాణా టూరిజం ఈవెంట్ క్యాలెండరు సమాచారాన్ని సంవత్సరం ముందే ప్రకటిస్తం.
- Forest hiking, Rappelling, Rock climbing లాంటి క్రీడలను టూరిజంలో ప్రోత్సహిస్తం.
- తెలంగాణాలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన దేవాలయాలు, మసీదులు, చర్చిలు, జైన దేవాలయాలు, బౌద్ధ క్షేత్రాల ప్రదేశాలలో టూరిజంను ప్రోత్సహించే విధంగా ప్రత్యేక చట్టాలను తీసుకొస్తం.

# 35. పర్యావరణం



● కొత్తగా నిర్మించే ప్రతి వాణిజ్య మరియు గృహ నిర్మాణాలలో ఇంకుడు గుంతలను తప్పనిసరి చేస్తం.

తెలంగాణాలో పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది. రాష్ట్రంలో పచ్చదనంతో కళకళ లాడే విధంగా, చెట్లే మన భవిత కు మెట్లు అంటూ విస్తృతంగా హరిత హారం ప్రోగ్రాంను చేపట్టాల్సిన అవసరం ఉంది. అడవుల నరికివేతను అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలు తీసుకురావల్సిన అవసరం ఉంది. తెలంగాణాలో ఉన్న 26 శాతం అడవులను జాతీయ అటవీ విధానానికి అనుగుణంగా పెంచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.

- వరద, విపత్తు నిర్వహణ మరియు హీట్ వేవ్ యాక్షన్ మ్యానేజ్మెంట్ నిర్వహణ కోసం పటిష్టమైన విధానాన్ని ప్రకటిస్తం.
- జీహెచ్ఎంసి పరిధిలో కొత్త నిర్మాణాలకు Indian Green Building Council (IGBC) ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేస్తం.
- కొత్తగా నిర్మించే ప్రతి వాణిజ్య మరియు గృహ నిర్మాణాలలో ఇంకుడు గుంతలను తప్పనిసరి చేస్తం.
- అన్ని వాణిజ్య మరియు సంస్థాగత సముదాయాలకోసం సౌర పైకప్పు (Solar Rooftop) రాయితీ పథకం కొనసాగుతుంది.
- రద్దీగా ఉండే ప్రాంతాలలో,అన్ని బస్ స్టేషన్ లు మరియు ప్రధాన మెట్రో స్టేషన్ లలో ఎలక్ట్రిక్ బైకులు మరియు ఎలక్ట్రిక్ స్కూటర్ల ను ప్రయాణికుల రవాణా కోసం విస్తృతంగా వినియోగిస్తం.
- షెంజెన్ తరహాలో ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ క్యాబులు, ఎలక్ట్రిక్ ఆటోల విధానాన్ని తీసుకొస్తం.
- రోడ్డు కిరువైపులా మొక్కలను నాటి వాటి సంరక్షణ భాద్యతను తీసుకుంటుంది.
- చెట్ల సంరక్షణ కోసం ఆయా గ్రామాల్లోని ప్రజలను స్వచ్ఛంద వాలంటీర్లు గా గుర్తించి వారికి గౌరవ వేతనం చెల్లించి చెట్లను కాపాడేందుకు కృషి చేస్తం.
- చెట్లను ఇష్టారీతిగా నరికివేయకుండా అనుమతి తప్పనిసరి నిబంధనను అమలు చేస్తం.
- నీటి పరివాహక ప్రాంతాల్లో నదులు, వాగులు, చెరువులు పొలం గట్ల వద్ద విలువైన చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తం.
- పారిశ్రామిక వ్యర్థాలను అధునాతన పద్దతుల్లో శుద్ధి చేసేందుకు తగిన నూతన టెక్నాలజీని ప్రవేశపెడుతం.
- ప్లాస్టిక్ ను నియంత్రించి జూట్, మరియు బట్ట సంచుల వాడకాన్ని తప్పనిసరి చేస్తం. ఇందుకోసం తత్సంబంధిత పరిశ్రమలను అభివృద్ధి చేస్తం.

# సామాజిక న్యాయం మరియు ప్రజాస్వామిక తెలంగాణా నిర్మాణమే మా లక్ష్యం...

తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి శ్రేయోరాజ్య స్థాపనకు అంకిత భావంతో కృషి చేస్తుందని ఈ మానిఫెస్టో ద్వారా హామీ ఇస్తున్నం. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన కాలంలో నష్టపోయిన అన్ని సామాజిక వర్గాలు ప్రధానంగా రైతులు, నిరుద్యోగులు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, వెనుకబడిన తరగతులు, మహిళలకు న్యాయం చేసే అనేక పథకాలను ఈ మానిఫెస్టోలో పొందుపరిచినం.

వేలాది మంది నుండి అనేక సమస్యలను సేకరించి, మేధావులనెందరినో కలిసి మరెన్నో ప్రజా సంఘాలతో చర్చించి, కాంగ్రెస్ పార్టీ జాతీయ మరియు రాష్ట్ర నాయకుల సహకారంతో అన్ని రంగాలకు చెందిన నిష్ణాతులతో సమీక్షించి ఈ మానిఫెస్టోను రూపొందించినం.

రానున్న 5 సంవత్సరాల కాలంలో ఈ పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతీ అంశాన్ని వేదంలా భావించి, సమూల మార్పుకోసం సమగ్రమైన విధి విధానాలతో, తు.చ. తప్పకుండా అమలు పరుస్తామని వాగ్దానం చేస్తున్నం.

గత నాలుగున్నర సంవత్సరాల కేసీఆర్ నియంతృత్వ పాలనలో అతలాకుతలమైన రాష్ట్రాన్ని సంరక్షించుకునే గురుతర బాధ్యత తెలంగాణా ఇచ్చిన పార్టీగా మాపై ఉంది. ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతిరహిత పాలన అందించి సమాజంలో అత్యంత అణిచివేతకు గురై కడు పేదరికంలో మగ్గుతున్న ప్రజలకు, సామాజిక వర్గాలకు సైతం ఫలాలు అందేలా అంతఃకరణ చిత్తశుద్ధితో పనిచేస్తామని వాగ్దానం చేస్తున్నం. అంతేకాక భారతదేశానికే తలమానికంగా తెలంగాణాను అన్ని రంగాలలో ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తామని వాగ్దానం చేస్తున్నం.

**రాహుల్ గాంధీ ఆలోచనలతో**

**సామాజిక న్యాయం సిద్ధించేలా ప్రజాస్వామిక తెలంగాణా నిర్మాణానికై,**

**ఈ పీపుల్స్ మేనిఫెస్టోతో**

**మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తిచేస్తున్నం.**



TELANGANA SAGARA HARAM



తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన

# అమరవీరులకు జోహార్లు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ